తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM తాడేపల్లిగూడెం : fb.com/vaartha
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
4-8-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 186 పేజీలు: 10+4 వెల: 8.00





శనివారం న్యూఢిల్లీలోని అగ్రికల్చర్ సైన్స్ సెంటర్ ఎగ్జిబిషన్‌ను ప్రధాని మోడీ ప్రారంభించిన దృశ్యం

# అధికార్లను వదలం

>> కొందరు బాధితుల ఆయన ఎదుట ఆవేదన వ్యక్తం చేసారు.కొందరు మహిళలు,యువతులు సిఎం చంద్రబాబును కలిసి ఆయా అంశాలపై ఆయనకు ఫిర్యాదు చేసారు.ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కరిస్తామని చంద్రబాబు వారికి తెలిపారు.పార్టీ నాయకులు,కార్యకర్తలతో ఎన్టీఆర్ భవనం హడా విడిగా కన్పించింది.సీఎం చంద్రబాబు ఒక పక్క ఫిర్యాదులు స్వీకరిస్తే,మరో పక్క మంత్రులు ఫిర్యాదులు స్వీకరించారు.

**రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం**

ధాన్యం సేకరణ విధానం, రేషన్ బియ్యం సరఫరా, డోర్ డెలివరీ విధానం పనితీరు, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ వంటి అంశాలో ప్రభుత్వం పూర్తి మార్పులు తీసుకుని వస్తోందని సిఎం చంద్రబాబుతెలిపారు. ఎక్స్ (ట్విటరు) వేదికగా ఈ విషయంపై ఆయన పలు విషయాలు వెల్లడించారు.గత ప్రభుత్వం ధాన్యం సేకరణ విధానాన్ని అస్తవ్యస్తం చేసి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందన్న విషయాన్ని గుర్తించాలన్నారు.ధాన్యం కొనుగోళ్ళు చేసిన గత ప్రభుత్వం చెల్లింపులు జరపలేదన్నారు. రానున్న రోజుల్లో ఆ తరహా ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించామన్నారు. 2019 ముందు వరకు సివిల్ సప్లై శాఖ అప్పులు రూ.41550 కోట్లకు తీసుకువెళ్లి సివిల్ సప్లై శాఖను నాశనం చేసిందని అన్నారు. పౌరసరఫ రాలు, ధాన్యం సేకరణ తదితరంశాలపై సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు, ఇందులో రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరల నియంత్రణపై దృష్టిపెట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం సివిల్ సప్లై శాఖ ద్వారా 2,372 కౌంటర్లు ఏర్పాటు చేసి మార్కెట్ రేటు కంటే చాలా తక్కువ ధరకే కందిపప్పు బియ్యం అమ్మకాలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. రేషన్ షాపుల్లో మరిన్ని సరుకులు తక్కువ ధరకు అమ్మాలని అధికారులకు సిఎం సూచించారు.



శనివారం ఉత్తరప్రదేశ్‌లో ఏడవ అంతర్జాతీయ ఎక్స్‌పోను ప్రారంభించిన కేంద్రమంత్రి గజేంద్ర సింగ్

# యామినీ కృష్ణమూర్తి ఇక లేరు

>> ఢిల్లీలోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యామిని శనివారం అక్కడే తుది శ్వాస విడిచారు. భరత నాట్యం,కూచిపూడి నృత్య రీతుల్లో యామిని కృష్ణమూర్తి విశేష పేరు ప్రఖ్యాతలను రాష్ట్ర, జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో సాధించారు. సంప్రదాయక నృత్యరీతు లతో పాటు ఆమె నాట్యం ప్రక్రియల్లో అనేక కూర్పులు, మార్పులు చేసి తనకంటూ ఒక ప్రత్యే కతను చాటుకున్నారు.ఉమ్మడి చిత్తూరు జిల్లా మదనపల్లెలో యామిని 1940లో జన్మించారు. ప్రఖ్యాత నృత్యకారిణి,గురువు రుక్మిణీదేవి అరుండల్ వద్ద శిష్యరికం చేసారు.1957లో చెన్నపట్టణం(చెన్నయి)లో తొలి నృత్య ప్రదర్శన ఇచ్చారు.1968లో పద్మశ్రీ,1977లో సంగీత అకాడమీ అవార్డు, 2016 పద్మవిభూషణ్ పురస్కారం లభించింది.యామినీ కృష్ణమూర్తి టిటిడి ఆస్థాన నాట్యకళాకారిణిగాను సేవలు అందించారు. ఆమె ఒడిస్సీ నత్యరీతిలోను ప్రావీణ్యం సంపాదించారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు వేర్వేరు ప్రకటనల్లో తీవ్ర విచారం వ్యక్తం చేసారు.ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవ అధ్యక్షుడు, ఎంఎల్‌ఏ మండలి బుద్ధప్రసాద్ యామిని మృతిపట్ల విచారం వ్యక్తం చేసారు.

# తిరుమలేశుని దర్శనం!

>> ఎండకు,వానకు సామాన్యభక్తుల కష్టాలు వర్ణనాతీతం. సర్వదర్శనానికి రద్దీరోజుల్లో, వారాంతంరోజుల్లో ఏకంగా 24గంటల నుండి 30 గంటలు నిరీక్షించాల్సి న పరిస్థితులు వున్నాయి. దీంతో వేలకిలోమీటర్ల దూరం నుండి తిరుమలకు వచ్చిన భక్తులకు క్యూలైన్లలోనే దేవుడు కనిపిస్తుంటాడు. గంటలతరబడి దర్శనానికి వేచి వుండాల్సి న అవసరం ఎందుకనేది ఇప్పుడు గుర్తించారు. ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు కలిగిన భక్తులతోబాటు కాలినడకన తిరుమలకు చేరుకున్న దివ్యదర్శనమ్ భక్తులకు ఎంత సమయం పడుతుందనే కోణంలో ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి రంగంలోకి దిగారు. దేవదేవుని క్షణకాల దర్శనమ్ కోసం సామాన్యభక్తుడికి ఇబ్బంది లేకుండా చూడాలనే తపన ఆ ఇద్దరి అధికారుల్లో స్పష్టంగా తెలుస్తోంది. ప్రతిభక్తుడిలో దేవుని దర్శనానంతరం తిరుగుప్రయాణంలో సంతోషం చూసేలా పనిచేసే దిశగా అడుగులువేస్తున్నారు. వీలైనంత త్వరగా సాధారణ సర్వదర్శనమ్ భక్తులకేగాక టైమ్‌స్లాట్ సర్వదర్శనం భక్తులకు స్వామి దర్శనమ్ కొన్ని గంటల్లోపే చేయించాలని నిర్ణయంతో ఉన్నారు. వారాంతం, ప్రత్యేకపర్వదినాల్లో తిరుమలలో అశేష భక్తుల రద్దీ సమయాల్లో క్యూలైన్లను నియంత్రించ డమే ధ్యేయంగా పెట్టుకున్నారు. ఆలయంలోపల కూడా గంటకు సరాసరి 4,500మంది భక్తులకు ఆనందనిలయుడ్ని మహాలఘులో దర్శించుకునే వెసలుబాటు కల్పిస్తున్నా గంటలతరబడి కంపార్టు మెంట్లలో నిరీక్షణ కష్టాలు తప్పడంలేదు.

**వీలైనంత త్వరగా స్వామి దర్శనం!:**

ఆ వ ద వె ఋ క స్ ్ క ల వా డ ు . . . వ డ్డీ కా న ు ల వేంకటేశ్వరస్వామిని క్షణకాలం దర్శనం కోసం దేశవిదేశాలనుండి రోజువారీగా తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య రెట్టింపవుతోంది. నిత్యం 1.20 లక్షలమందివరకు భక్తులు వస్తున్నారు. రోజు వారీగా 80వేలమంది వరకు మాత్రమే భక్తులకు తిరుమలేశుని దర్శనం చేయించే అవకాశం కలుగుతోంది. మిగిలిన మరో 30-40వేల మంది భక్తులు వైకుంఠమ్ 2క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్ల లోనో, ఆరుబయటే నిరీక్షణ ఉంది. రెట్టింపవు తున్న భక్తులకు సకాలంలో ,తక్కువ సమయంలో గోవిందుని దర్శనం చేయించాలనే సదుద్దేశం రాష్ట్ర ప్రభుత్వం, సిఎం చంద్రబాబు మదిలోఉంది. దీన్ని ప్రస్తుత టిటిడి ఇఒ, అదనపు ఇఒ శ్యామలరావు, వెంకయ్యచౌదరి అమలుచేసే దిశగా అడుగులు వేస్తున్నారు. వైకుంఠమ్ కంపార్టుమెంట్లలోనికి అనుమతించిన భక్తులకు వీలైనంత త్వరగా 5-6గంటల్లోగానీ, 6-7గంటల్లోనే దర్శనమ్ ముగించేలా చూడాలని ప్రణాళికలు వేస్తున్నారు. శుక్రవారం డయల్ యువర్ ఇఒ కార్యక్రమంలో కొందరు భక్తులు త్వరగా దర్శనం చేయించడంపై చూడాలని విజ్ఞప్తి చేయడంతో అధికారుల్లో కదలిక వచ్చింది. కంపార్టుమెంట్లలో భక్తులకు కల్పించిన ఉచిత టెలిఫోన్ సౌకర్యం, నిరంతరాయంగా అన్నప్రసాదాలు, అల్పాహారం, టీ,కాఫీ, పాలు, తాగు నీరు అందించడంపై మరింత దృష్టి సారిం చారు.తిరుమలేశుని దర్శనం కోసం వచ్చే ప్రతి భక్తుడు సంతోషంగా స్వామిని చూశామని మనసులో ఆనందం కలిగేలా కసరత్తు మొదలుపెట్టారు. రానున్న దసరా సెలవులకు, స్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవా లకు కంపార్టుమెంట్లలో సామాన్యభక్తులు నిరీక్షణ సమయం బాగా కుదించాలనేది టిటిడి అధికారుల్లో బలమైన ఆకాంక్ష.

# కోర్టుకు రావాలని జడ్జిని బెదరించిన ఐఎఎస్!

**శ్రీనగర్, ఆగస్టు 3 :** ఒక కేసులో పరిహారం చెల్లించాలని కోర్టు తీర్పును ఐఎఎస్ అధికారి లెక్కచేయలేదు. దీంతో ఆయన జీతాన్ని అటాచ్ చెల్లించలన్న కోర్టు తీర్పును ఐఎఎస్ అధికారి లెక్కచేయలేదు. దీంతో ఆయన జీతాన్ని అటాచ్ చేయాలని న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. అయితే ఆ జడ్జిపై ప్రతీకారం తీర్చుకునేందుకు ఐఎఎస్ అధికారి ప్రయత్నించారు. న్యాయమూర్తి నివాసానికి అధికారులను పంపి ఆయనను బెదిరించడంతో పాటు వేధింపులకు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో క్రిమినల్ ధిక్కారానికి పాల్పడిన ఐఎఎస్ అధికారికి హై కోర్టు సమన్లు జారీ చేసింది. జమ్ముకశ్మీర్‌లో ఈ సంఘటన జరిగింది. 2018 బ్యాచ్ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఎఎస్) అధికారి శ్యాంబీర్ సింగ్, 2022 నుంచి గందర్బాల్ జిల్లా కమిషనర్‌గా పనిచేస్తున్నారు. కాగా, ఒక కేసులో బాధిత పక్షానికి న్యాయస్థానం ద్వారా పరిహారం చెల్లించాలన్న 2022 అక్టోబరు నాటి కోర్టు డిక్రీని ఐఎఎస్ అధికారి శ్యాంబీర్ సింగ్ పాటించలేదు. దీంతో ఆయన జీతాన్ని అటాచ్ చేయాలని గందర్బాల్ జిల్లా కోర్టు జడ్జి ఫజాజ్ అహ్మద్ ఖురేషీ ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఆ న్యాయమూర్తిపై ప్రతీకారం తీర్చుకునేందుకు డిప్యూటీ కమిషర్ ప్రయత్నించారు. జడ్జి ఫయాజ్ భయపెట్టేందుకు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. ప్రభుత్వ అధికారులను న్యాయమూర్తి ఇంటికి పంపి వేధించినట్లు ఆయనపై ఆరోపణలు వచ్చాయి.

మరోవైపు జడ్జి ఫియాజ్ అహ్మద్ ఖరేషీఫిర్యాదును జమ్ముకశ్మీర్ హై కోర్టు తీవ్రంగా పరిగణించింది. గందర్బాల్ జిల్లా కమిషన్ శ్యాంబీర్ సింగ్‌కు సమన్లు జారీ చేసింది. ఆగస్టు 5న కోర్టుముందు హాజరు కావాలని పేర్కొంది. ఆ ఐఎఎస్ అధికారిపై వచ్చిన క్రిమినల్ ధిక్కార ఆరోపణలపై వ్యక్తిగతంగా సమాధానం ఇవ్వాలంటూ జస్టిస్ అతుల్ శ్రీధర్, జస్టిస్ సంజీవ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింద. సమన్లు పట్టించుకోకపోయిన, కోర్టుకు హాజరు కాకపోయిన తీవ్రంగా పరిగనణిస్తామని హెచ్చరించింది. విచారణకు కోర్టుకు సహకరించేందుకు సీనియర్ న్యాయవాది రియాస్ అహ్మద్ జాన్‌ను అమికస్ క్యూరీగా హై కోర్టు నియమించింది.

# కౌలు రైతు చట్టం రద్దు!

>> కూడా న్యాయం జరగాలన్నారు.సాగు చేసే ప్రతిరైతుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. టిడిపి హయాంలో నూతన సంస్కరణలతో రైతుల జీవితాల్లో మార్పు రావాలన్నారు.కౌలు రైతులను సహకార సంఘాల్లో సభ్యులుగా చేర్చి కౌలు రైతుల రుణాలు ఇవ్వాలన్నారు.పెత్తందారులకు కాకుండా పేదరికంలో ఉన్న రైతులకు రుణాలు ఇవ్వాలని స్పష్టం చేసారు.ఇప్పటి నుంచే పరిస్థితులు మారాలన్నారు.బ్యాంకులకు దీటుగా సహకార సంఘాలను తీర్చిదిద్దాలన్నారు.వ్యవస్థలో లోపాలు సరిదిద్వాలన్నారు.డిజిటైలేజషన్‌తో అక్రమాలకు చెక్ చెప్పగలమన్నారు.సహకార సంఘాల్లో అవినీతిపై విచారణ జరిపిస్తామన్నారు.ఆప్కాబ్ సేవలు విస్తృతం చేసేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు.ఆప్కాబ్, డిసిసిబి సహకార సంఘాల్లో జవాబుదారీతనం పారదర్శకంగా సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు.సహకార వ్యవస్థలో ఇ కెవైసీ అమలు చేయడంతో పాటు ఇ-ఆఫీస్ విధానంలో కార్యకలాపాలు జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసారు. పెత్తందారులకు కాకుండా పేదరికంలో ఉన్న రైతులకే రుణాలు ఇచ్చే విషయంలో ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు.సిఎం చంద్రబాబు నేతృత్వంలో సహకార శాఖలో నూతన సంస్కరణలతో రైతుల జీవితాల్లో మార్పుకు కృషి చేస్తానన్నారు.బ్యాంకులకు దీటుగా సహకార సంఘాలను తీర్చి దిద్దాలని స్పష్టం చేసారు.వ్యవసాయరంగాభివృద్ధి సహకార బ్యాంకుల ద్వారా ప్రయోజనకరంగా రుణాలను అందిస్తామన్నారు.యాంత్రీక వినియోగానికి రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.

# సమస్యలపై బాధ్యతగా స్పందించాలి

>> న్నామని, అయితే వాటిని బాధ్యతగా స్వీకరించి పరిష్కరించాలని ఆయన అధికారులను తన ప్రకటనలో స్పష్టం చేసారు. ప్రజారోగ్యం, పారిశుద్యం తదితరంశాల్లో వస్తున్న అభ్యర్ధనలపై వెంటనే స్పందించాలన్నారు. గ్రామాల్లో ప్రస్తుతం తరుణ వ్యాధులు ప్రబలే దిశలో పరిస్దితులున్నాయనే అధికారుల సమాచారాన్ని సీరియస్‌గా తీసుకోవాలన్నారు.ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకూడదన్నారు. మనకు వస్తున్న పిటిషన్‌లో బాలికలు,యువతల అదృశ్యం,వారికి వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలపై ఉంటున్నందున ఆ దిశలో చర్యలు గట్టిగా తీసుకోవాలన్నారు. తమ పరిధిలోని మంత్రిత్వ శాఖలు,ఇతర ప్రభుత్వరంగ శాఖల పరిధిలో వచ్చే ఫిర్యాదుల విషయంలోను మన చర్యలు పరిష్కరించే దిశలో ఉండాలన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 03/08/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 534151
2nd Prize Rs.7000/- 98846
3rd Prize Rs.3500/-
17320 25879 26190 30495 35168
59226 60311 67773 93264 96531
4th Prize Rs.200/-
0170 0215 0478 5368 6058
6924 7343 7840 8419 9681
5th Prize Rs.100/-
0694 1718 2576 3681 4226
6366 7052 7146 7188 9865
6th Prize Rs.50/-
0088 2006 3467 5208 6972 8574
0752 2021 3566 5434 7072 8726
0837 2040 3731 5513 7210 8758
0858 2049 4093 5553 7398 8839
0985 2131 4187 5583 7575 8862
1065 2325 4236 5660 7796 8932
1080 2327 4593 5828 7875 8971
1123 2519 4716 6009 7891 9019
1174 2520 4772 6123 7944 9225
1325 2602 4878 6138 7961 9274
1415 2979 5053 6212 8067 9298
1419 3088 5063 6380 8110 9502
1685 3214 5065 6499 8170 9695
1819 3226 5068 6674 8223 9765
1865 3245 5119 6699 8251 9985
1962 3312 5127 6730 8272
1963 3354 5198 6960 8367

KUIL SERIES Dr No:5
1st Prize Rs.100000/- 600112
2nd Prize Rs.7000/- 42464
3rd Prize Rs.3500/-
08454 13867 19146 32564 42403
70086 76908 84121 85364 87810
4th Prize Rs.200/-
1371 2010 2858 3304 4452
5019 6953 7175 8293 8344
5th Prize Rs.100/-
1232 1852 2225 3228 4947
7300 7893 8673 9205 9658
6th Prize Rs.50/-
0305 1906 3046 4741 6516 8743
0394 1925 3487 4751 7011 8750
0810 1935 3715 5244 7037 9007
0907 1973 3730 5312 7160 9009
0939 2216 3815 5450 7209 9102
0946 2349 3853 5508 7232 9249
1234 2384 3882 5575 7329 9293
1365 2506 3948 5632 7593 9385
1404 2534 3957 5638 7603 9523
1418 2650 4070 5719 7788 9526
1564 2725 4078 5763 7954 9531
1578 2735 4155 6010 8162 9535
1665 2766 4190 6089 8174 9765
1792 2802 4225 6218 8308 9779
1827 2897 4359 6228 8312 9795
1872 2925 4542 6353 8591
1874 2949 4703 6479 8620

ROSA SERIES Dr No:5
1st Prize Rs.100000/- 276144
2nd Prize Rs.7000/- 33838
3rd Prize Rs.3500/-
00565 05489 54060 55582 76834
83104 84688 85251 91196 98029
4th Prize Rs.200/-
0161 0328 1003 1024 1776
4229 4246 4393 8288 8552
5th Prize Rs.100/-
1774 1781 2828 3186 3337
3519 3793 4475 5178 7178
6th Prize Rs.50/-
0036 1857 4098 5457 7621 8623
0347 1921 4105 5646 7633 8729
0445 2051 4156 5704 7735 8799
0462 2073 4340 5860 7742 9121
0517 2143 4385 5871 7814 9233
0655 2339 4422 5932 8056 9257
0970 2474 4499 5942 8121 9331
1028 2500 4553 6159 8226 9465
1046 2538 4659 6220 8328 9497
1119 2543 4893 6268 8334 9604
1281 2700 4936 6324 8399 9805
1322 2867 4984 6376 8403 9867
1327 3424 5123 6385 8407 9907
1406 3630 5327 6845 8417 9949
1518 3788 5391 6866 8439 9964
1553 3989 5407 6911 8463
1653 4019 5451 7341 8486

DEAR SERIES Dr No:5
1st Prize Rs.100000/- 649672
2nd Prize Rs.7000/- 08105
3rd Prize Rs.3500/-
08910 11381 18125 24708 24950
38287 40306 42315 60774 69870
4th Prize Rs.200/-
0442 0689 0941 3066 4644
5041 5408 8046 8288 9949
5th Prize Rs.100/-
0407 2950 3513 4113 7622
7911 8713 8818 9354 9465
6th Prize Rs.50/-
0076 2242 3562 5068 6939 8991
0088 2399 3642 5101 7036 9067
0103 2409 3740 5384 7132 9089
0136 2491 3862 5515 7255 9113
0174 2522 3924 5538 7536 9140
0401 2563 4051 5545 7805 9166
0488 2642 4064 5884 8271 9268
0577 2834 4213 5924 8388 9370
0716 2900 4516 6124 8403 9491
0823 2963 4624 6215 8527 9526
1025 3096 4646 6222 8649 9559
1094 3111 4714 6348 8687 9731
1555 3127 4720 6664 8779 9735
1794 3294 4864 6849 8829 9741
1928 3313 4985 6883 8844 9822
1931 3413 5027 6896 8877
2110 3537 5035 6907 8913

THANGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 424704
2nd Prize Rs.7000/- 50314
3rd Prize Rs.3500/-
03944 46734 58104 64810 68751
72172 72222 76620 82514 98330
4th Prize Rs.200/-
0510 0861 2857 3246 3838
3916 4173 4594 5659 6900
5th Prize Rs.100/-
0237 0422 1119 3400 3405
4209 4917 6968 8800 9309

NALLANERAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 997905
2nd Prize Rs.7000/- 01507
3rd Prize Rs.3500/-
08285 17054 21790 25162 36458
49791 57096 64390 68400 81946
4th Prize Rs.200/-
0210 1590 1711 2442 3372
3587 5933 6174 6744 8537
5th Prize Rs.100/-
1416 1619 2601 2626 3681
4555 6836 7430 8826 9888

THE GOVERNMENT OF BODOLAND
Results of 03/08/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:5
1st Prize Rs.100000/- 336443
2nd Prize Rs.7000/- 36405
3rd Prize Rs.3500/-
35533 36871 40122 42617 47721
49356 61255 74223 90151 93983
4th Prize Rs.200/-
1072 2934 5049 5296 6003
6063 6141 7653 7933 9934
5th Prize Rs.100/-
0737 1678 3013 3668 4680
5816 7751 8051 8260 8463
6th Prize Rs.50/-
0024 1660 3186 4791 6471 8249
0231 1666 3280 5157 6596 8302
0265 1737 3314 5165 6602 8470
0316 1960 3338 5225 6636 8621
0410 2080 3406 5449 6726 8660
0500 2119 3604 5594 6826 8740
0536 2362 3645 5606 7088 9123
0701 2427 3796 5742 7106 9214
0771 2575 3955 5818 7175 9348
0950 2784 4001 5870 7233 9386
0997 2888 4060 5943 7328 9426
1016 2896 4069 5970 7352 9459
1160 2915 4169 5990 7433 9463
1163 3010 4530 6075 7682 9656
1220 3011 4613 6130 7704 9961
1446 3133 4755 6184 7780
1588 3144 4789 6192 7867

VISHNU SERIES Dr No:5
1st Prize Rs.100000/- 437542
2nd Prize Rs.7000/- 11710
3rd Prize Rs.3500/-
03166 05953 18227 28162 39412
52825 55891 80521 82513 92418
4th Prize Rs.200/-
0115 1166 3563 4084 4784
4919 6371 6739 7698 9117
5th Prize Rs.100/-
1323 2948 5311 6189 6704
7465 9257 9620 9969 9985
6th Prize Rs.50/-
0072 1804 3493 5009 6944 8401
0084 1912 3729 5144 7096 8545
0200 1996 3810 5184 7255 8548
0476 2012 4051 5536 7508 8876
0565 2014 4199 5596 7688 8877
0980 2059 4228 5608 7724 8925
1036 2180 4300 5621 7740 9002
1164 2184 4413 5698 7764 9151
1531 2565 4422 5835 7773 9262
1539 2881 4531 5846 7997 9278
1574 3052 4535 5949 8089 9295
1588 3177 4538 5989 8102 9355
1604 3223 4757 6060 8237 9475
1605 3286 4763 6078 8263 9850
1619 3330 4826 6192 8289 9880
1721 3386 4915 6489 8331
1739 3422 5002 6752 8378

SWARNALAXMI SERIES Dr No:5
1st Prize Rs.100000/- 139402
2nd Prize Rs.7000/- 41984
3rd Prize Rs.3500/-
17697 28246 39754 52626 63289
74373 74860 85656 96207 96516
4th Prize Rs.200/-
0150 0701 2526 3898 5048
7041 7431 8353 8479 8795
5th Prize Rs.100/-
0067 3463 3571 3874 4080
5588 5870 6836 7616 9124
6th Prize Rs.50/-
0116 1330 3526 5566 7082 8561
0123 1374 3604 5634 7170 8577
0369 1476 3635 5702 7229 8642
0513 1541 3824 5902 7264 8709
0652 1558 3842 5909 7420 8787
0664 1696 4124 6002 7484 8913
0723 1915 4216 6068 7508 9164
0797 1954 4292 6163 7623 9297
0857 2059 4461 6227 7632 9311
1049 2215 4549 6282 7688 9365
1083 2290 4656 6318 7939 9381
1124 2348 4663 6517 7987 9507
1139 2551 5057 6574 8190 9649
1140 2627 5104 6604 8221 9721
1290 2791 5137 6973 8229 9840
1324 3104 5342 7018 8323
1325 3165 5389 7044 8516

LION SERIES Dr No:5
1st Prize Rs.100000/- 262726
2nd Prize Rs.7000/- 95765
3rd Prize Rs.3500/-
16101 16901 27298 27902 38764
49688 51463 51876 73448 84185
4th Prize Rs.200/-
2539 2607 3323 4873 7965
8560 8824 8874 9169 9711
5th Prize Rs.100/-
0699 2121 4059 4870 4935
5431 5494 5782 8907 9099
6th Prize Rs.50/-
0062 1166 3699 5134 7423 8703
0203 1172 3752 5212 7581 8755
0319 1175 3907 5496 7587 8760
0337 1205 3966 5685 7707 9063
0347 1248 4223 5910 7719 9065
0397 1402 4334 6046 7893 9086
0408 1854 4529 6442 7899 9152
0442 2009 4593 6469 7968 9196
0505 2907 4732 6481 8038 9372
0510 3034 4761 6545 8359 9451
0531 3036 4788 6904 8420 9475
0539 3134 4796 6962 8423 9606
0638 3249 4801 7006 8430 9844
0666 3501 4861 7223 8510 9885
0757 3537 4906 7282 8542 9977
0851 3620 4929 7339 8568
0918 3678 4949 7341 8584

6th Prize Rs.50/-
0015 1773 2905 5172 6722 8732
0039 1844 2992 5184 6789 8813
0282 2241 3331 5264 6882 8894
0315 2243 3562 5376 6897 8951
0331 2353 3631 5396 7092 9040
0393 2361 4138 5486 7135 9113
0417 2405 4148 5524 7230 9159
0437 2443 4410 5699 7556 9221
0438 2608 4414 5785 7638 9464
0511 2655 4490 5803 7974 9488
0654 2705 4544 6022 7987 9584
0865 2710 4652 6152 8014 9622
1205 2756 4669 6237 8029 9669
1394 2785 4808 6275 8063 9840
1397 2827 4877 6487 8557 9893
1490 2853 4998 6573 8703
1534 2860 5169 6624 8730

6th Prize Rs.50/-
0109 2308 3671 5496 7240 8389
0263 2326 3750 5626 7243 8435
0295 2368 3833 5628 7276 8496
0531 2504 3876 5721 7409 8587
0571 2611 3885 5759 7599 8652
0615 2762 3932 5879 7680 8812
0790 2778 3952 5966 7790 8874
0918 2803 4057 6028 7881 8955
0991 2959 4070 6030 7936 8975
1027 3015 4407 6299 7981 9175
1037 3196 4462 6476 8000 9296
1110 3216 4502 6519 8024 9427
1264 3259 4656 6828 8127 9518
1266 3287 4695 6854 8217 9818
1903 3295 5224 6929 8239 9942
1924 3503 5241 6979 8296
1925 3539 5342 7014 8319

# పింఛన్లు మరో ఐదేళ్లు పొడిగింపు

>>చడం జరిగిందని, ప్రస్తుతం వారిలో 249 మంది మాత్రమే ఉన్నారని, ఇప్పుడు మిగిలిన వారిని కూడా తీసుకునేందుకు అనుమతించడం జరిగిందన్నారు. సిఆర్‌డిఎలో గతంలో 47 మంది కన్సల్టెంట్లు ఉండే వారిని, వారిలో 15 కన్సెల్టెన్సీల పనులు పూర్తి కావడంతో మిగిలిన 32 మంది కన్సల్టెంట్లను ఇప్పుడు తీసుకోవడానికి అథార్టీ నిర్ణయించిందన్నారు. గతంలో తమ ప్రభుత్వం 8,352.69 చదరపు కిలో మీటర్ల పరిధిలో సిఆర్‌డిఎ ఉండేలా నిర్ణయించడం జరిగిందనిన, ఆ పరిధిని గత ప్రభుత్వం 6993.24 చదరపు కిలో మీటర్లకు కుదించిందన్నారు. అయితే పాత విధానం మేరకు ఆ పరిధి ఉండాలని అథార్టీలో నిర్ణయించడం జరిగిందన్నారు. సిఆర్‌డిఎ నుండి ఎక్కువ భాగం తీసేసి పల్నాడు, బాపట్ల అథారిటీలు చేయడం జరిగిందని, అయితే ఆ అథారిటీలు ఉంటాయని, వాటిలోని సిఆర్‌డిఎ భాగాన్ని వెనక్కి తీసుకోవడం జరుగుతుందన్నారు. గతంలో కోర్ క్యాపిటల్ సిటీ 217 చదరపు కిలోమీటర్ల ఉండేలా మాస్టర్ ప్లాన్‌ను రూపొందిం చడం జరిగిందన్నారు.

అయితే ఇందులో 54 చదరపు కిలోమీటర్లు గల నాలుగు గ్రామాలను మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్‌లో కలపడం జరిగిందన్నారు. ఈ 54 చదరపు కిలోమీటర్లను తిరిగి కోర్ క్యాపిటల్ సిటీలో కలుపుతూ మొత్తం 217 చదరపు కిలోమీటర్ల పరిధిగా కోర్ క్యాపిటల్ సిటీని నిర్ణయించడమైందన్నారు.

## నిపుణులు పర్యటన

>> చింది. ఎన్జీవో నివాస భవన సముదాయాల్లో ఇనుప చువ్వలు భారీ తుప్పు పట్టాయి.వీటి విషయంలో ఏం చేయాలన్నది. ఇప్పుడే చెప్పలే మని నిపుణులు తెలిపారు.చువ్వలను పూర్తిగా తొలిగించిన తరువాత లేదా శుభ్రం చేసిన తరు వాతే పనులు ప్రారంభించాల్సి వస్తుందని అభిప్రా యపడ్డారు. పూర్తి స్థాయి పరీక్షలు చేసిన తరువాతే సామర్ధ్యం తేలుతుందని చెప్పారు.ఇందుకు చాలా సమయం పడుతుం దన్నారు. విభాగాధిపతులు బంగ్లాలో ఇనుప చువ్వలు, తుప్పుపట్టి.స్తంభాలు పలు చోట్ల పగుళ్లు ఏర్పడ్డాయని తెలిపారు.కట్టడాల పటిష్టతను అంచనా వేసేందుకు మట్టి పరీక్షలతో పాటు నాన్- డిస్ట్రక్టివ్,కోర్ కటింగ్ పరీక్షలు నిర్వహించాలని సీఆర్డీఏ అధికారులకు నిపుణులు సూచించారు.

# రైల్వే స్టేషన్‌గా రాజమండ్రి

>> చిన వెంటనే స్పందించి, అధికారుల బృందాన్ని పంపిస్తానని, మీ ఆలోచనలు తెలియజేయాలన్నారు. అక్కడ మీరంతా ఎలా కావాలనుకుంటారో చెబితే వాటిని ఆమోదిస్తానని చెప్పారని ఆమె వివరించారు. డిఆర్‌ఎం నరేంద్ర పాటిల్ మాట్లాడుతూ ఎంపి, ఎమ్మెల్యేల సూచ నలు తీసుకున్నామని, అన్నింటినీ క్రోడీకరించి రాజమండ్రి స్టేషన్‌ని అభివృద్ధి చేయనున్నట్లు తెలి పారు. రైల్వే స్టేషన్ తూర్పు వైపు కూడా అభివృద్ధి చేస్తామన్నారు. రాజమండ్రి రోడు కం రైలు వంతెన పై భారీ వాహనాలు నిషేదించమని జిల్లా అధికారులకు స్పష్టంగా చెప్పామన్నారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ తూర్పు రైల్వే స్టేషన్ రోడ్డును విస్తరణ చేయాలని నిర్ణయించామని తెలిపారు. రైల్వే మున్సిపల్ కార్పొరేషన్ సమన్వయంతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. హేవలాక్ వంతెన పర్యాటక రంగంగా అభివృద్ధి చేస్తామని వివరించారు. నల్లమిల్లి రామకృష్ణారెడి మాట్లాడుతూ అనేక రకాల ముడిసరుకుల దిగుమతి దృష్టిలో ఉంచుకుని బిక్కవోలు రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయాలని కోరగా, డిఆర్‌ఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. కేశవరం దగ్గర ఆర్‌ఓబి ఏర్పాటు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఇందుకు ల్యాండ్ ఎక్విజిషన్ చేయడానికి కృషి సాగిసా_మని చెప్పారు.

# అమెరికాలో 'పావు వంతు' భారత్!

>> డెవలప్‌మెంట్ రిపోర్టు 2024 : ది మిడిల్ ఇన్‌కమ్ ట్రాప్ పేర్కొంది. 2023 చివరినాటికి 108దేశాలను మధ్య ఆదాయ దేశాలుగా వర్గీకరించారు. వీటి వార్షిక తలసరి జిడిపి 1,136 డాలర్ల నుంచి 13,845 డాలర్ల శ్రేణిలో ఉంది. ఈ దేశాల్లో 600 కోట్ల జనాభా ఉండగా.. ఇది ప్రపంచ జనాభాలో 75 శాతానికి సమానం. ఈ జనాభాలో ప్రతి ముగ్గురిలో ఒకరు తీవ్రమైన పేదరికంలో జీవిస్తు న్నారు. వేగంగా వృద్ధాప్య జనాభా పెరుగుతుం డటం, అప్పుల పెరుగుదల, భౌగోళిక, రాజకీయ, వాణిజ్య ఘర్షణలు, పర్యావర ణాన్ని కలుషితం చేయకుండా ఆర్థిక పురోగతిని వేగవంతం చేయ డంలో ఇబ్బందులు వంటివి ఇందులో ఉన్నాయని పేర్కొంది. చాలా మధ్య ఆదాయ దేశాలు గత శతాబ్ద ప్లేబుక్‌నే వాడు తున్నాయని, ముఖ్యంగా పెట్టుబడులను విస్తరిం చడానికి రూపొందించిన విధానాలపై ఆధారపడు తున్నా యని నివేదిక పేర్కొంది. ఇది ఫస్ట్‌గేర్‌లో కారును నడుపుతూ వేగంగా వెళ్లేందుకు ప్రయత్నిం చడం వంటిదని తెలిపింది. పాత ప్లేబుక్‌కే కట్టుబడి ఉంటే చాలా అభివృద్ధి చెందుతున్నదేశాలు శతాబ్దం మధ్య కాలా నికి సహేతుకమైన సంపన్న సమాజాలను సృష్టించే పోటీని కోల్పోతాయని ప్రపంచ బ్యాంకు గ్రూప్ చీఫ్ ఎకనామిస్ట్, డెవలప్‌మెంట్ ఎకనామిక్స్ సీనియర్ వైస్‌ప్రెసి డెంట్ ఇందెర్మిత్ గిల్ పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 04-08-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
అమావాస్య సా.4.43
పుష్యమి మ.1.25
వర్జ్యం రా.3.15-4.58
దు.సా.5.01-5.53
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** సంతానం విదేశాలలో విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు. వస్త్రా కొనుగోలు.

**వృషభం :** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**మిథునం:** ఎంతటి వారినైన మాటలతో ఆకట్టుకుంటారు. ఆకస్మిక ప్రయాణాలు కలిసి వస్తాయి.

**కర్కాటకం :** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి కొంత వరకు కలిసి వచ్చే కాలం.

**సింహం :** నూతన మిత్రుల పరియమై కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు. ధనం లాభం.

**కన్య :** బంధువుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**తుల:** జీవిత భాగస్వామి నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. ఆహ్వానాలు అందుతాయి.

**వృశ్చికం:** వృత్తి వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. రుణాలు తీరి ఊపిరి పీల్చుకుంటారు.

**ధనుస్సు:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. అందరిలోనూ గుర్తింపు రాగలదు.

**మకరం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. ప్రయాణాలలో నూతన పరిచయాలు.

**కుంభం :** దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుతుంది. కాంట్రాక్టులు దక్కుతాయి.

**మీనం :** పట్టుదలతో ముందుకు సాగుతారు. ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

4-8-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 186 పేజీలు: 10+4 వెల: 8.00



కోర్టుకు రావాలని జడ్జిని బెదరించిన ఐఎఎస్! 2లో

కమలా హారిస్‌తో డిబేట్‌కు ట్రంప్ ఓకే 5లో


# అవినీతి అధికార్లను వదలం

## ఫిర్యాదులలో ఎక్కువ రెవెన్యూ వ్యవస్థలే

### ప్రజలనుంచి వినతులు స్వీకరించిన సిఎం చంద్రబాబు

### టిడిపి కేంద్ర కార్యాలయంలో సిఎం బిజీబిజీ

### ఇక నియోజకవర్గాలు, జిల్లాలోని టిడిపి కార్యాలయాల్లో వినతుల స్వీకరణ: చంద్రబాబు



శనివారం మంగళగిరిలో ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అక్రమమార్గాల్లో పేదల భూములను పెత్తందారులకు కట్టబెట్టేందుకు ప్రయత్నించిన ఏ ఒక్క అధికారిని వదిలిపెట్టేది లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు.ప్రతి అవినీతి అధికారి చిట్టా ప్రభుత్వం దగ్గర ఉందని స్పష్టం చేసారు.అక్రమాలకు పాల్పడిన అధికారులను వదిలేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు.సీఎం చంద్రబాబు వారం రెండు రోజులు అంటే శని,ఆదివారాలు విధిగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బసచేస్తారు. ప్రజల నుంచి ఆయన నేరుగా అక్కడ నుంచే వినతులు స్వీకరిస్తారు. ఈ శనివారం ఆయన పలు వినతి పత్రాలను పరిశీలించారు.ఆయా అంశాలపై అప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించారు.

ఈ సందర్భంగా మీడియాతో చంద్రబాబు మాట్లాడుతూ రెవెన్యూ సంబంధిత సమస్యలపైనే ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయన్నారు. భూకబ్జాదారులకు కొంత మంది అధికారులు పనిగట్టుకుని సహకరించారన్నారు.రెవెన్యూ సమస్యలకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసారు. గత ప్రభుత్వం అయిదేళ్ల కాలంలో ప్రతి మండలంలోను ఓ భూకుంభకోణం బయటపడుతుందన్నారు.కబ్జాదారులకు అనుకూల రీతిలో అధికారులు రికార్డులను కుడా తారుమారు చేసారన్నారు.

భూముల రీసర్వే అస్తవ్యస్తంగా జరగడం వల్లే ప్రజలకు ఇబ్బదులు వస్తున్నాయన్నారు.ప్రతి జిల్లాలో రెవెన్యూ సంబంధిత ఫిర్యాదుల స్వీకరణకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. రెవెన్యూ శాఖను పూర్తిగా ప్రక్షాళన చేస్తామన్నారు.భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వినతులు ఇచ్చేందుకు అమరావతి రాకుండా నియోజకవర్గాలు, జిల్లాలో ఫిర్యాదులు తీసుకునేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. ప్రజలు నుంచి వచ్చిన వినతులను దృష్టిలో ఉంచుకుని ఆయా శాఖల వారిగా సమీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. తాను ఇతర ప్రాంతాలకు పర్యటనలకు వెళ్తే తప్పించి, రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లోనే ప్రతి రోజు ఉదయంనుంచి సాయంత్రం వరకు అందుబాటులో ఉంటున్నానన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌కు శనివారం ఉదయమే ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చారు.ఆయన్ను కలిసి పలువురు వినతి పత్రాలు సమర్పించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. వారితో చంద్రబాబు చాలా బిజీ.బిజీగా గడిపారు.వారి నుంచి చంద్రబాబు స్వయంగా వినతి పత్రాలు స్వీకరించారు.

తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నామంటూ పలువురు ఆయనకు వినతి పత్రాలు సమర్పించారు.వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలన తీవ్ర వేధింపులకు గురయ్యామని >>2



శనివారం ఆప్కాబ్ సమావేశంలో మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు

# కౌలు రైతు చట్టం రద్దు!

## కొత్త చట్టం తెస్తాం: మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** కౌలు రైతు చట్టాన్ని రద్దు చేయనున్నట్లు వ్యవసాయ, సహకార శాఖల మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. గత ప్రభుత్వం తెచ్చిన చట్టం కౌలు రైతులకు ఏమాత్రం ప్రయోజనకరంగా లేదన్నారు. కౌలు రైతులకు మంచి ప్రయోజనాన్ని కలిగించే నూతన చట్టం అమలులోకి తీసుకుని వస్తామన్నారు. విజయవాడ శనివారం ఆప్కాబ్ సమావేశం అచ్చెన్న అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ వాట్సప్ బ్యాంకింగ్ సేవలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్టచివరి కౌలు రైతుకు >>2



# ప్రముఖ నృత్యకారిణి పద్మవిభూషణ్ యామినీ కృష్ణమూర్తి ఇక లేరు

## అస్వస్థతతో ఢిల్లీలో కన్నుమూత

### భరతనాట్యంలో అంతర్జాతీయ ఖ్యాతి పొందిన నర్తకీమణి

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రఖ్యాత నృత్యకళాకారిణి, ప్రయోక్త, పద్మ విభూషణ్ యామినీ కృష్ణమూర్తి(84) కన్నుమూసారు.కొంత కాలం నుంచి అనారోగ్యంతో ఆమె ఇబ్బంది పడుతున్నారు. >>2

# బానిస విద్యావిధానానికి స్వస్తి

## విద్యావంతులంతా ప్రభుత్వ ఉద్యోగాలు కోరితే కష్టమే

### జాతీయ విద్యావిధానంపై జరిగిన సదస్సులో ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యావంతులంతా ప్రభుత్వ ఉద్యోగులే కావాలంటే సాధ్యం కాదని రాష్ట్ర ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.ప్రైవేటు సంస్థల్లో రాణించాలంటే నైపుణ్య శిక్షణ చాలా అవసరమన్నారు. విజయవాడలో నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీ-2020 అమలుపై అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్షిక్ మహాసంఘ్,స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ ఆధ్వర్యంలో రెండు రోజుల సదస్సు జరుగుతుంది. శనివారం సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎపి మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ నూతన విద్యావిధానంపై ఈ సదస్సులో కీలకంగా చర్చించడం సంతోషదాయకమన్నారు.రాష్ట్రంలో 50 రోజుల పాలనలో ఇంకా తాను ఇంకానేర్చుకునే పనిలో ఉన్నానన్నారు. ఎన్నో సాధక బాధకాలు తెలుసుకుంటూ వాటిపై అవగాహన పెంచుకుంటున్నానన్నారు.గత అయిదేళ్లలో మన విద్యావిధానం భ్రష్టు పట్టిందని విమర్శించారు.భారతీయ విద్యా విధానం దారి మళ్లించి, బ్రిటీష్ విద్యను అమలు చేసారు.ఇదే బానిస ఆలోచనలతో ఇంకా ఉంటే.యువశక్తిని ఉపయోగించుకునే అవకాశం ఉండదన్నారు. భారతీయ విలువలను జోడించి,కొత్త విద్యావిధానం అమలు చేయాల్సిఉంది.

1986లో కొత్త విద్యావిధానం రాజీవ్‌గాంధీ నేతృత్వంలో వచ్చినా పూర్తిగా అమలు చేయలేదు. 2009లో నాలెడ్జ్ కమీషన్ తీసుకుని వచ్చి, అందులో కొత్త విధానం అమలు చేసారు.ఈ దేశానికి ఇంగ్లీషు అవసరమని విద్యార్థులపై బలవంతంగా రుద్దారు.ఇటీవల మళ్ళీ కొత్తగా అమలుల్లోకి వచ్చిన విద్యావిధానం వల్ల యువత భవిష్యత్తుకు ఉపయోగపడుతుందన్నారు.అందరు ప్రభుత్వ ఉద్యోగాలు కావలనుకోవడం అసాధ్యమైన విషయం అన్నారు.ప్రైవేటు సంస్థలలో రాణించాలంటే, నైపుణ్య శిక్షణ చాలా అవసరమన్నారు.మరో వైపు బట్టీపట్టే చదువులవల్ల జీవితంలో ఒడిదుడుకులు ఎలా ఎదుర్కొంటారన్నారు.ఏ భాష అయినా మాధ్యమం మాత్రమేనన్నారు.మాతృభాషను మరచిపోతే ఎలా? అని ప్రశ్నించారు. చైనా, జపాన్‌లు పారిశ్రామికంగా ఎలా ఎదుగుతున్నారో చూడాలన్నారు. ప్రాథమిక విద్య మొత్తం మాతృభాషలో ఉంటేనే వారిలో సృజనాత్మకత బయటకు వస్తుందన్నారు.అన్ని దేశాల్లో ఇది అమలువుతున్నా, మన దేశంలో మాత్రం పరభాషపై మోజు పెరిగిందన్నారు. 8వ తరగతి నుంచి ఇతర దేశల భాషలు నేర్చుకునే అవకాశం కూడా నూతన విద్యావిధానంలో ఉందన్నారు.దిగువ మధ్యతరగతి కుటుంబంనుంచి వచ్చినందువల్ల నేను ఇంజినీరింగ్ పూర్తి చేయలేకపోయాను. ప్రస్తుతం ఉన్న విద్యావ్యవస్థ ద్వారా విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుందన్నారు.టెక్నాలజీ, ఇండస్ట్రీయల్, అగ్రికల్చరల్ రెవెల్యూషన్‌హా వచ్చిన సమయంలో దేశం కూలీలను తయారు చేసిందన్నారు.

గతంలో ఉన్న విద్యావ్యవస్థల ద్వారా ఇతర దేశాలకు వెళ్లి చదువుకునే పరిస్థితి ఉండేదన్నారు.కొన్ని సంవత్సరాల పాటు ఉపాధి కోసమే కాదు, విద్య కోసం వలసలు పోయారు.ఇప్పుడు విద్యావిధానం విద్యార్థులకు ఒక వరం లాంటిదన్నారు.గత పాలకులు సరైన విద్యావిధానం, ఆర్థిక విధానం తీసుకుని రావడంలో విఫలయయ్యారు.నేడు మన దేశం అగ్రదేశాలకు దీటైన ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందన్నారు.



శనివారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి నారాయణ

# అమరావతి రైతుల కౌలు, పింఛన్లు మరో ఐదేళ్లు పొడిగింపు

## - మంత్రి నారాయణ

**విజయవాడ, ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ఎకరానికి ఇస్తున్న వార్షిక కౌలును, రైతు కూలీలకు ఇచ్చే పింఛన్లను మరో ఐదేళ్లపాటు పొడిగించేలా సిఆర్‌డిఎ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ సిఎం నారా చంద్రబాబు అధ్యక్షతన సిఆర్‌డిఎ సమావేశం నేడు సచివాలయంలో జరిగిందని, ఈ సమావేవంలో రాజధాని అమరావతి నిర్మాణానికి సంబంధించి పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. గతంలో సిఆర్‌డిఎలో పనిచేసేందుకు 778మంది ఉద్యోగులను నియమిం >>2



అమరావతిలో ఐఐటి మద్రాస్ నిపుణుల బృందం పడవలో పర్యటిస్తున్న దృశ్యం

# అమరావతిలో ఐఐటి నిపుణుల పర్యటన

## నీటిలో ఉన్న కట్టడాలను పడవలలో వెళ్లి పరిశీలించిన బృందం

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో ఐఐటి మద్రాస్ నిపుణులు బృందం శనివారం పర్యటించింది. నిర్మాణం తుది దశలో కట్టడాలు నిలిచిపోయిన అనేక భవనాలను ఐఐటి నిపుణుల బృందం పరిశీలించింది. సచివాలయం, హెచ్‌వోడి భవనాలు, హైకోర్టు నిర్మాణాల పటిష్టతపై ఈ బృందం అధ్యయనం చేస్తోంది. ఐకానిక్ టవర్లు వద్ద రాఫ్ట్ ఫౌండేషన్ నిపుణులు పరిశీలించారు. ఎస్డీఆర్‌ఫ్ సిబ్బందితో కలిసి నీటిలో మునిగిన నిర్మాణాలను ఐఐటి నిపుణుల బృందం పడవల్లో వెళ్లి పరిశీలన చేపట్టారు.ఈ నిర్మాణాలను పూర్తి స్థాయిలో పరిశీలించిన తరువాత నిపుణుల బృందం నివేదికను సీఆర్డీఏకు అప్పగించనుంది. ఈ బృందంలో నిర్మాణం, ఆకృతి,సాయిల్ తదితర అంశాల్లో నిపుణులున్నారు.వారు నీళ్లలో మునిగి ఉన్న కీలక భవనాల పరిశీలించారు. నీటిలో తడిసితుప్పుపట్టి దాదాపు పనికి రాకుండా పోయిన రాడ్‌లను గమనించారు.

చాలా వరకు భవనాల పునాదుల స్థితి అధ్వాన్నంగా ఉండటాన్ని గమనించారు.వీటన్నింటిపైన వెంటనే నివేదిక ఇవ్వలేమని తెల్చిచెప్పారు.ఇనుము పనికి వస్తుందో లేదో తెలియని స్థితిలో ఉందన్నారు.హైదారాబాద్ ఐఐటి నిపుణుల బృందం నిన్న అమరావతిలో పర్యటిం >>2

# తక్కువ సమయంలో తిరుమలేశుని దర్శనం!

## భక్తుల సుదీర్ఘనిరీక్షణ తగ్గింపుపై అధ్యయనం !



శనివారం కంపార్టుమెంట్లను తనిఖీచేస్తున్న ఇఒ జె. శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి

**పి.పద్మనాభమ్/తిరుమల**

అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు...కోట్లాదిమంది భక్తుల ఆరాధ్యదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని సామాన్యభక్తులు తక్కువ సమయంలో దర్శించుకునే రోజులు దగ్గరలోనే రానున్నాయి. అశేషసంఖ్యలో భక్తులు కొండకు చేరుకున్నా కిలో మీటర్లు దూరం వ్యాపించిన వెలుపల క్యూలైన్లలోనే గాక వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోనూ గంటల తరబడి వేచివుండాల్సిన అవసరాన్ని కుదించేపనిలో అనుభవం ఉన్న అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. ఇందుకు కార్యాచరణ అమలుచేసే దిశగా శుక్రవారం మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు టిటిడిలో సమర్థవంతమైన అధికారులు ఇఒ. జె. శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి అధికారులతో కలసి వైకుంఠమ్ 1, వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లను, క్యూలైన్లను స్వయంగా తనిఖీ చేశారు.

కంపార్టుమెంట్లలో వేచివున్న భక్తులను పలకరించి ఉచిత సర్వదర్శనమ్ టైమ్‌స్లాట్ టోకెన్లు పొందిన సమయం, కంపార్టుమెంట్లలోకి ప్రవేశించిన సమయం, ఎన్ని గంటలు నిరీక్షిస్తున్నారనే అంశాలపై వివరాలు తెలుసుకుని నిశిత అధ్యయనం చేస్తున్నారు. వారాంతం,రద్దీ రోజుల్లో గాక సాధారణ రోజుల్లోనూ తక్కువ కంపార్టు మెంట్లలో భక్తులు ఉంటున్నా నిరీక్షణ తప్పక పోవడం, 60వేలమందిభక్తులుదాటితే ఇక క్యూలైన్లు చాంతాండంతదూరంవ్యాపిస్తాయి. ఇక్కడ >>2



శనివారం రాజమండ్రిలో రైల్వే అధికారులతో చర్చిస్తున్న ఎంపి పురందేశ్వరి

# ప్రపంచ స్థాయి రైల్వే స్టేషన్‌గా రాజమండ్రి

## తూర్పువైపు పూర్తి స్థాయిలో అభివృద్ధి

### 2027కు పనులు పూర్తి: ఎంపి పురందేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగష్టు 3, (ప్రభాతవార్త) :** రాజమండ్రి రైల్వేస్టేషన్‌ని వరల్డ్ క్లాస్ స్టేషన్‌గా తీర్చిదిద్దనున్నట్లు ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి చెప్పారు. రైల్వే డీఆర్‌ఎం నరేంద్ర పాటిల్, ఇతర రైల్వే అధికారులతో రాజమండ్రిలో శనివారం సమావేశమై దాదాపు రెండు గంటల పాటుచర్చించారు. ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొని సూచనలు, విజ్ఞప్తులు చేశారు. అనంతరం ఎంపి పురందేశ్వరి మీడియాతో మాట్లాడారు. రాజమండ్రి స్టేషన్ అభివృద్ధికి సంబంధించి తాము ఏం ఆకాంక్షిస్తున్నామో అన్ని అంశాలను డిఆర్ ఎంతో చర్చించామన్నారు. అధికారులు వేసిన ప్లాన్లతో పాటు తమ వైపు నుంచి కూడా సూచనలు తీసుకున్నారన్నారు. ప్రస్తుతం రోజువారీ 32వేల నుంచి 33 వేల మంది ప్రయాణికులు వస్తున్నారని అంచనా ఉందన్నారు. రాబోయే 40, 50 సంవత్సరాల్లో రోజువారీ 95 వేల మంది నుంచి లక్ష మంది ప్రయాణికులు వస్తారన్న అధికారుల అంచనాకు అనుగుణంగా ఈ స్టేషన్ అద్భుతంగా తీర్చిదిద్దాలన్న సంకల్పం ఉందని ఎంపి పురందేశ్వరి చెప్పారు. స్టేషన్ ఆధునీకీకరణ మాత్రమే కాకుండా ఇక్కడకొచ్చే ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు ఎంపి పురందేశ్వరి చెప్పారు. పైన ఒక ప్లాజా, అందులో వెయిటింగ్ రూమ్స్, అలాగే మొత్తం అన్ని ప్లాట్ ఫార్మ్స్‌కి కనెక్టివిటీ ఉండేలా రెండు పుట్ ఓవర్ బ్రిడ్జిలు వస్తాయని ఆమె సూచించారు. పెరుగుతున్న రాజమండ్రి సిటీ చూస్తే మొత్తం తూర్పు రైల్వేస్టేషన్ వైపు ఉందని, అక్కడ వంద అడుగుల రోడ్డుతో పాటు అనుసంధానంగా, రెండు రోడ్లు కూడా ఉన్నాయని అన్నారు. అందుచేత భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకుని తూర్పు వైపు అభివృద్ధి చేయడం గురించి చర్చించినట్లు ఆమె చెప్పారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ని ఢీల్లీలో కలిసి సమస్యలు గురించి చర్చిం >>2



# సమస్యలపై బాధ్యతగా స్పందించాలి

## -డి.సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు ఎంతో నమ్మకంతో తాము గత అయిదేళ్ల కాలంలో అనుభవించిన ఇబ్బందులను పరిష్కరించాలని అందిస్తున్న వినతులపై బాధ్యత స్పందించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులకు ఆదేశించారు.పవన్ కల్యాణ్ విజయవాడ క్యాంపు కార్యాలయంలోను, మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో,సచివాలయంలోనితన ఛాంబర్‌లో ఇంచుమించు పెద్దసంఖ్యలో ప్రజల నుంచి నేరుగా సమస్యలపై అర్జీలను స్వయంగా స్వీకరిస్తున్నారు. అప్పటికప్పుడు ఆయన ఆయా అంశాలపై అక్కడిక్కడే నిర్ణయం తీసుకుని,అధికారులకు ఆ దిశలో ఆదేశాలు జారీ చేస్తున్నారు.దీంతో అనేక మంది అర్జీదారులు సమస్యలు పరిష్కారం అనుహ్య జరుగుతుండటంతో ఆయనను కలిసి తమగోడు విన్నిస్తున్నారు.అయితే ఆయా సందర్భాల్లో అధికారులను ఆయన తీవ్రంగా హెచ్చరిస్తున్నారు.ఈ అంశానికి సంబంధించి ఆయనొక కీలక ప్రకటన చేసారు. అర్జీదారుల నుంచి వినతి పత్రాలు తీసుకుంటున్నాం, సంబంధిత సమస్యలు పరిష్కరిస్తామనేవాగ్దానం చేస్తు >>2



# అమెరికాలో 'పావు వంతు' భారత్!

## • ప్రపంచ బ్యాంక్ అంచనా • ప్రతి ముగ్గురులో ఒకరు తీవ్ర పేదరికం

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** వచ్చే కొన్ని దశాబ్దాల కాలంలో భారత్ సహా 100కు పైగా దేశాలు అధిక ఆదాయం కలిగిన దేశాలుగా మారడానికి తీవ్రమైన అవరోధాలను ఎదుర్కొనే అవకాశం ఉందని ప్రపంచ బ్యాంకు నివేదిక పేర్కొంది. అలాగే అగ్రరాజ్యం అమెరికా తలసరి ఆదాయంలో భారత్ కేవలం పావు వంతును చేరుకోవడానికి దాదాపు 75 యేళ్ల పడుతుందని అంచనా వేసింది. అదే చైనాకు అయితే పదేళ్లకుపైగా పట్టే అవకాశం ఉందని, ఇండోనేషియాకు దాదాపు 70 యేళ్ల పడుతుందని 'వరల్డ్ >>2

# ప్రభుత్వ విద్యా సంస్థల్లో తగ్గుతున్న విద్యార్థులు

రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో గత ఏడాది ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయ్యే సరికి 77వేల మంది చేరారు. అదే ప్రైవేటు, కార్పొరేట్‌జూని యర్ కాలేజీల్లో 4.10లక్షల మంది చేరారు. ఈఏడాది కూడా అలాగే ఇప్పటివరకు ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 78వేల మందిచేరగా ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో 4లక్షల మందిచేరారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఇంటర్ విద్యను పూర్తి ఉచితంగా ఇస్తున్నప్పటికీ విద్యార్థులు లక్ష మంది కూడా చేరడంలేదు. ఉచితంగా పాఠ్య పుస్తకాలను అందించడమే కాకుండా, ఫీజులు కూడాలేకుండా పూర్తిఉచిత విద్యను అందిస్తున్నారు. అదే ప్రైవేటుకాలేజీల్లో కనీస ఫీజు రూ.30వేల నుంచి రూ. 1.50లక్షల వరకు ఉండగా కార్పొరేట్ కాలేజీల్లో రూ.2లక్షల నుంచి రూ.6లక్షలవరకు వసూలు చేస్తున్నారు. ఇంత పెద్దమొత్తంలో ఫీజులను వసూలు చేస్తున్నప్పటికీ విద్యార్థులు ప్రైవేటుకాలేజీల్లోనే చేరడానికి ఆసక్తిచూపుతున్నారు తప్ప పూర్తిగా ఉచితవిద్యను అందిస్తు న్న ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చేరడానికి పెద్దగా ఆసక్తి చూపడంలేదు. రాష్ట్రంలో 425ప్రభుత్వ జూనియర్ కాలేజీలున్నాయి. వాటిలో సుమారు 20 నుంచి 25 కాలేజీలు ఈ మధ్యకాలంలోనే మంజూరు చేశారు. ఆయా కాలేజీలకి రెగ్యులర్‌సిబ్బంది ఒక్కరు కూడాలేరు. 25 ప్రభుత్వ జూనియర్ కాలేజీలకి సీనియర్ జూనియర్ లెక్చరర్‌ను ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్‌గా నియమించారు. ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ తప్ప ఆయా కాలేజీల్లో జూనియర్ లెక్చరర్లు గానీ, ఇతర బోధనేతర సిబ్బందిగానీలేరు. అలాగే రాష్ట్రంలోని 80శాతానికి పైగా జూనియర్ కాలేజీల్లో బోధనేతర సిబ్బందిలేరు. ప్రిన్సిపాలే బెల్ కొట్టుకునే పరిస్థితు లున్నాయి. ఇటువంటి పరిస్థితులు రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఉంటే విద్యార్థులు ఎలా చేరుతారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**నాగమణీంద్ర పల్లాపు**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తోంది. రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య గత మూడేళ్లుగా తగ్గుతున్నట్టు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. పాఠశాల స్థాయిలోనే కాదు ఇంటర్మీడియట్ స్థాయిలోనూ అదే జరుగుతోంది. గత మూడేళ్లల్లో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తోంది. రాష్ట్రప్రభుత్వం విద్యార్థుల కోసం వేల కోట్లను ఖర్చు చేస్తున్నప్పటికీ ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేరకుండా ప్రైవేటు విద్యాసంస్థల్లో చేరుతున్నారు. రాష్ట్రంలోని 30వేల ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్న విద్యార్థుల కంటే కేవలం 10వేలు ఉన్న ప్రైవేటు పాఠశాలల్లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. అలాగే రాష్ట్రంలోని 425 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మొత్తంగా లక్ష మంది కూడా చేరకపోగా 1500 వరకు ఉన్న ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో సుమారు 4లక్షల మంది విద్యార్థులు చేరుతున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు తగ్గిపోవడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఆందోళన వ్యక్తం చేశారు. కోట్లు ఖర్చు చేస్తున్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎందుకు చేరడం లేదని, ఉచిత విద్యను కాదని, వేలు, లక్షలు ఫీజుచెల్లిస్తూ ప్రైవేటు విద్యా సంస్థలకే ఎందుకు పంపిస్తున్నారనేదానిపై ప్రభుత్వం ఆలోచిస్తోంది. రాష్ట్రంలో ఈఏడాది ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పాఠశాల విద్యకి గత ఏడాది కంటే నిధుల రీత్యా అదనంగా కేటాయింపులు చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో పాఠశాల విద్యకి రూ. 14,488.25 కోట్లను కేటాయించింది. ఈ ఏడాది 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.15591.29 కోట్లను కేటాయించింది. గత ఏడాది కంటే ఈ ఏడాది అదనంగా రూ. 1103 కోట్లను కేటాయించారు. గత ఏడాది పాఠశాల విద్యకి రూ. 14488.25 కేటాయించగా, రూ.14333.88 కోట్లను ఖర్చు చేశారు. అయితే ఈ ఏడాది రూ.15591 కోట్లను కేటాయించారు. పాఠశాల విద్యకి కేటాయించిన నిధుల్లో 80 శాతానికిపైగా వేతనాలకేఖర్చు కానుంది. వేతనాలకి రూ. 13,885 కోట్లుఖర్చు కానుండగా వేతనాలు, నిర్వహణ ఖర్చులు పోనూ నికరంగా విద్యార్థుల కోసం ఉపయోగించేది కేవలం రూ. 925.73 కోట్లుమాత్రమే. రాష్ట్రంలో గతమూడేళ్లుగా ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతోంది. ప్రైవేటు స్కూల్స్‌లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. 2021-22 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో 30,78,189 మంది



చేరగా ప్రైవేటు స్కూల్స్‌లో 28,67,895 మంది చేరారు. అదే 2022-23 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ స్కూల్స్‌లో 28,80,809 మంది చేరగా.. ప్రైవేటు పాఠశాలల్లో 30,17,877 మంది చేరారు. ఇక గత ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ బడుల్లో 26,36,630 మంది చేరగా.. ప్రైవేటు స్కూల్స్‌లో 34,05,430 మంది చేరారు. గత ఏడాది రాష్ట్రంలో 60,42,060 మంది విద్యార్థులు చేరారు. రాష్ట్రంలో 30,154 ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలు ఉన్నాయి. ప్రైవేటు స్కూల్స్‌లో 12,954 ఉన్నాయి. రాష్ట్రంలోని ప్రైవేటు స్కూల్స్‌లో బోధన చేసే అధ్యాపకులు పూర్తిస్థాయిలో శిక్షణ పొందిన వారు కాదు, ఎక్కువ చదువులు చదివిన వారు కాకపోయినప్పటికీ విద్యార్థులు లక్షలాది మంది ప్రైవేటు స్కూల్స్‌లోనే చేరుతున్నారు. ప్రైవేటు స్కూల్స్‌లో ఫీజులు సైతం వేలల్లో ఉంటున్నాయి. ప్రైవేటు స్కూల్స్‌లో ఫీజులు రూ. 15వేల నుంచి రూ. 50వేల వరకు ఉంటుండగా కార్పొరేట్, ఇంటర్నేషనల్ స్కూల్స్‌లో అయితే రూ.2లక్షల నుంచి రూ. 8లక్షల వరకు ఉంటున్నాయి. అయినప్పటికీ వాటిల్లోనే విద్యార్థులను చేర్చడానికి విద్యార్థుల తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారు. కానీ బాగా ట్రెయినింగ్ పొంది, ఎక్కువ చదువులు చదివిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉండి ఉచిత విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రం విద్యార్థులు చేరడంలేదు. రాష్ట్రంలోఉన్న30,154 ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో 1.20లక్షలమంది ఉపాధ్యాయులున్నారు. ఇంత పెద్ద మొత్తంలో అధ్యాపకులు ఉన్నప్పటికీప్రభుత్వస్కూల్స్‌లో విద్యార్థులుచేరే సంఖ్య తక్కువగా ఉంటుంది. ఇలా ఎందుకు జరుగుతుందనే దానిపై ప్రభుత్వం సైతం ఆందోళనగా ఉంది. ప్రభుత్వపాఠశాలల్లో బోధించే ఉపాధ్యాయులకి లక్షల్లో వేతనాలున్నాయి. ప్రభుత్వ ఉపాధ్యాయులకి బోధన పనులతో పాటు ఇతర బోధనేతర పనులు ఎక్కువగా ఉంటున్నాయి. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకి అవసరమైన కనీససౌకర్యాలను కల్పించడంలేదు. ప్రభుత్వ స్కూల్స్‌కి వచ్చే బాలికలు వెళ్లడానికి మురుగుదొడ్లు సైతం లేకుండా ఉన్నాయి. అలాగే ప్రభుత్వ స్కూల్స్‌లో ఉపాధ్యాయుల ఖాళీలు భారీగానే ఉంటున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 15వేలకిపైగా ఉపాధ్యాయుల ఖాళీలున్నాయి. అలాగే పర్యవేక్షణ చేయాల్సిన అధికారుల సంఖ్య మరీ తక్కువగా ఉంది. రాష్ట్రంలో 485ఎంఈవో పోస్టులకిగానూ ప్రస్తుతం రెగ్యులర్ ఎంఈవోలు కేవలం 17మంది మాత్రమే ఉన్నారు. ఉపాధ్యాయులకి బోధనతోపాటు బోధనేతర పనులు కూడా ఎక్కువగా ఉంటున్నాయి. వాటిని తగ్గించాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 425ప్రభుత్వ జూనియర్ కాలేజీలున్నాయి. వాటిలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఇప్పటివరకు సుమారు 78వేలమంది విద్యార్థులు చేరినట్టు అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలు సుమారు 1500వరకు ఉన్నాయి. వాటిలో ఇప్పటికే 4 లక్షలకిపైగా విద్యార్థులు చేరారు. రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో గత ఏడాది ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయ్యే సరికి 77వేల మంది చేరారు. అదే ప్రైవేటు, కార్పొరేట్‌జూనియర్ కాలేజీల్లో 4.10లక్షల మంది చేరారు. ఈఏడాది కూడా అలాగే ఇప్పటివరకు ప్రభుత్వ జూనియర్‌కాలేజీల్లో 78వేల మందిచేరగా ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో 4 లక్షల మందిచేరారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఇంటర్ విద్యను పూర్తిఉచితంగా ఇస్తున్నప్పటికీ విద్యార్థులు లక్షమంది కూడా చేరడం లేదు. ఉచితంగా పాఠ్యపుస్తకాలను అందించడమే కాకుండా, ఫీజులు కూడాలేకుండా పూర్తిఉచిత విద్యను అందిస్తున్నారు. అదే ప్రైవేటుకాలేజీల్లో కనీస ఫీజు రూ.30వేల నుంచి రూ. 1.50లక్షల వరకు ఉండగా కార్పొరేట్ కాలేజీల్లో రూ.2లక్షల నుంచి రూ.6లక్షల వరకు వసూలు చేస్తున్నారు. ఇంత పెద్దమొత్తంలో ఫీజులను వసూలు చేస్తున్నప్పటికీ విద్యార్థులు ప్రైవేటుకాలేజీల్లోనే చేరడానికి ఆసక్తి చూపుతున్నారు తప్ప పూర్తిగా ఉచితవిద్యను అందిస్తున్న ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చేరడానికి పెద్దగా ఆసక్తి చూపడంలేదు. రాష్ట్రంలో 425ప్రభుత్వ జూనియర్ కాలేజీలున్నాయి. వాటిలో సుమారు 20 నుంచి 25 కాలేజీలు ఈ మధ్య కాలంలోనే మంజూరు చేశారు. ఆయా కాలేజీలకి రెగ్యులర్‌సిబ్బంది ఒక్కరు కూడా లేరు. 25 ప్రభుత్వ జూనియర్ కాలేజీలకి సీనియర్ జూనియర్‌లెక్చరర్‌ను ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్‌గా నియమించారు. ఇన్‌ఛార్జ్‌ప్రిన్సిపాల్ తప్ప ఆయాకాలేజీల్లో జూనియర్ లెక్చరర్లు గానీ, ఇతర బోధనేతర సిబ్బందిగానీలేరు. అలాగే రాష్ట్రంలోని 80శాతానికి పైగా జూనియర్ కాలేజీల్లో బోధనేతర సిబ్బందిలేరు. ప్రిన్సిపాలే బెల్ కొట్టుకునే పరిస్థితులున్నాయి. ఇటువంటి పరిస్థితులు రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఉంటే విద్యార్థులు ఎలా చేరుతారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. •

# తప్పెవరిది?

రాష్ట్రం

కేరళ

**ఎ.వి.వి ప్రసాద్**

తప్పెవరిది? తప్పటడుగులెవరివి? ఊహించని దురదృష్టకర సంఘటనలేవైనా జరిగినప్పుడు ఎవరైనా వేసే ప్రశ్నలివి. గ్రామాలకు గ్రామాలే కొట్టుకుపోయాయి. కొన్ని వందల మంది అదృశ్యమైపోయారు. సుడులు తిరుగుతున్న వరదలో శవాలు జారిపోతుంటే లెక్కపెట్టలేకపోయారు. ఏం జరుగుతోందని ప్రశ్నిస్తుండగానే అంతా జరిగిపోయింది. ఎవరూ ఊహించని ఉత్పాతం. అందుకే ఆ రెండు ప్రశ్నలు ఇప్పుడు మరింత గట్టిగా వినిపిస్తున్నాయి. కేరళలోని వయనాడ్ జిల్లా మెప్పడి, మండక్కై, చూరాల్‌మల, అట్టామల, మాల్‌పూజా.. ఇంకా కొన్ని డజన్ల గ్రామాల్లో గత సోమవారం నుంచి కుండపోత కురుస్తోంది. మంగళవారం (30, జులై) ఆ కుండపోతవల్ల వచ్చిన వరదలకుతోడు పెద్దఎత్తున కొండ చరియలు కూడా విరిగిపడ్డాయి. అంతే ఒక్కసారిగా విలయమేదో వచ్చేసిందనుకొన్నారు. ఏది వరదో, ఏది బురదో తెలియని పరిస్థితి. ప్రకృతి ప్రకోపించిందేమో! దేవభూమిలో రాక్షసులు తిరుగుతున్నారేమో! అనుకొన్నారు. నిశ్చలంగా ఉండే పశ్చిమ కనుమలు ప్రళయ విలయాన్ని కళ్లకు కట్టాయి. కొట్టుకొచ్చిన బండరాళ్ల ధాటికి పక్కా ఇళ్లు సైతం కుప్పకూలాయి. కొన్ని వందల ఇళ్లు శిథిలమైపోయాయి. ఏ కుటుంబంలో ఎంత మంది ఎటు కొట్టుకుపోయారో తెలియని భయానక పరిస్థితి. 24 గంటలు దాటిపోయినా తగ్గని తీవ్రత. సహాయ కార్యక్రమాలు ఆరంభమైనా, ఎవరికి చేయి అందించాలో తెలియని నిస్సహాయస్థితి. వేలాది కొండచరియల కింద గ్రామాల ఆనవాళ్లు కూడా కనుమరుగైపోయాయి. నిమిషాల వ్యవధిలో ఊళ్లన్నీ శవాల దిబ్బలుగా మారిపోయాయి. మూడు రోజుల తర్వాత శుక్రవారానికి పరిస్థితి కొంతవరకు ఉపశమించినా ఆ నష్టం ఆ కష్టం అంతులేనిది. అందుకే ఆ రెండు ప్రశ్నలకు తప్పక సమాధానాలు లభించవలసి ఉంది. ఈ నష్టాన్ని కేవలం ప్రకృతి ప్రకోపంగా తేల్చి కనులు తుడుచుకోవడం బాధ్యత నుంచి తప్పించుకోవడమే. వర్షాకాలంలో వానలు ఉధృతంగా రావడం, కొండచరియలు విరిగిపడడంలో అసహజం ఏముంది? అనవచ్చు. కానీ అది ఓ పాతిక, ముప్పై యేళ్ల క్రితం అనవలసిన మాట. గతంలో ఎన్నోసార్లు ఇటువంటి ఘటనలు విన్నాం. కేరళలోనే కాదు, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, మరికొన్ని ఉత్తరాది, ఈశాన్య రాష్ట్రాలలో వరదలు, కొండచరియల పతనం కొత్త కాకపోవచ్చు. కానీ ఆపాత పరిస్థితిలో చాలామార్పు తెచ్చారు శాస్త్రజ్ఞులు. వానరాకడ, ప్రాణం పోకడ తెలియదని ఒకప్పుడు అనుకొన్న మాట నిజమే అయినా ఇప్పుడు ఆ రెండూ కూడా ముందుగానే తెలుసుకొంటున్నారు. భారత వాతావరణశాఖ వద్ద అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉంది. ఏ సమయానికి ఎన్ని మిల్లీమీటర్ల, ఎన్ని సెంటీమీటర్ల వర్షపాతం నమోదవుతుందో, ఎక్కడ ఎటువంటి ఉత్పాతం ఉత్పన్నమవుతుందో ఐఎండి (వాతావరణశాఖ) ఇప్పుడు కచ్చితంగా చెప్పగలదు కూడా. నష్టశాతాన్ని తగ్గించేందుకు ఎన్ని చర్యలు తీసుకోవాలో అన్నీ తీసుకోగలవు. మరి వయనాడ్‌లో ఎందుకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోలేదు?20 సెం.మీలోపు వర్షానికి ఆరెంజ్ అలర్ట్, దానికి మించిదే రెడ్ అలర్ట్ ప్రకటిస్తారు. వయనాడ్ జిల్లాలో అసాధారణ వర్షాలు కురుస్తాయనీ, రెడ్ అలర్ట్‌ను కూడా మించి ఉంటుందనీ వాతావరణశాఖ ముందే చెప్పినట్లు చెబుతోంది. ముందే రాష్ట్ర, జిల్లా యంత్రాంగాలను అప్రమత్తం చేశామనీ, ఐఎండి హెచ్చరిక రాగానే తొమ్మిది ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలను కూడా 29నే కేరళకు తరలించామనీ కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజ్యసభలో చెప్పగా, అటువంటిది జరగలేదనీ, తమకు ఎలాంటి హెచ్చరికలు అందలేదనీ, 29న మాత్రం ఆరెంజ్ అలర్ట్ అందిందనీ కేరళ సిఎం పినరైవిజయన్ అంటున్నారు. కుండపోత కురియవచ్చని, ప్రమాదకర పరిస్థితి ఏర్పడవచ్చనీ 18, 25న రెండుసార్లు కేరళ ప్రభుత్వానికి హెచ్చరికలు పంపామనీ, కొండచరియలు విరిగిపడవచ్చని 26న హెచ్చరించామనీ అమిత్‌షా లిఖితపూర్వక సమాధానం ఇవ్వగా దానిని విజయన్ కాదని ఎలా అనగలరు? ఇంతటి భారీ నష్టాం నుంచి బాధ్యతారహితంగా తప్పించుకొనడానికి యత్నించడంఎంత వరకు సబబు? ఒక పక్క సర్వం నాశనమవుతుండగా కేంద్రం, రాష్ట్రం తప్పు ఒకరిపై ఒకరు నెట్టుకొంటున్నారంటే బాధ్యతారాహిత్యం ఎంత ప్రమాదకరస్థాయికి చేరుతున్నదో అర్థమవుతుంది. నిజానికి అదే సమయానికి ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్‌లో కూడా పరిస్థితి కల్లోలంగానే ఉంది. ఐఎండి నుంచి అందిన హెచ్చరికల మేరకు అక్కడ కొన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంతో ఆస్తి, ప్రాణనష్టం చాలా తక్కువ స్థాయిలోనే సంభవించింది. ఆ రాష్ట్రాలకు అందిన ఐఎండి హెచ్చరికలు కేరళకు అందలేదంటే అది నమ్మశక్యమా? గత ఐదేళ్లలో ఎక్కువ సంఖ్యలో కొండచరియలు విరిగిపడిన ఘటనలు నమోదైంది కేరళలోనే. కానీ 'పర్యావరణ పరిరక్షణ' అనే అంశాన్ని మనం పత్రికా ప్రకటనలకే పరిమితం చేస్తుండడం వల్లే కేరళలో ఇంత భారీ నష్టం సంభవించిందని అనిపిస్తుంది. పశ్చిమ కనుమల్లో 61శాతం ప్రాంతాన్ని పర్యావరణపరంగా అతిసున్నిత ప్రాంతంగా పరిగణించి రక్షించాలని మాధవ్‌గాడ్గిల్ కమిటీ చెప్పినవిషయం ఎవరు పట్టించుకొంటున్నారు! వయనాడ్ ఉదంతంలో స్పష్టంగా కనిపించేది ముందుజాగ్రత్త చర్యలు లోపించడమే. పర్యావరణ పరిరక్షణను గాలికి వదిలేసి ఉపద్రవం సంభవించినప్పుడు గగ్గోలు పెడితే ప్రయోజనం ఏముంటుంది. అందువల్ల మొదటి రెండు ప్రశ్నలకు ఒకే జవాబు పాలకపక్షవైఫల్యమే. ముఖ్యమంత్రి పినరై విజయన్‌కు గాని, కేంద్రానికి గాని వరదలను ఎలా ఎదుర్కోవాలో తెలియనిది కాదు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఎలా ప్రతిస్పందించాలో ప్రభుత్వాలు నడిపే వారికి తెలిసిన విషయమే. అందుకు మార్గదర్శకాలు అనేకం ఉన్నాయి. అన్నీ తెలిసి అంతటి నష్టాన్ని ప్రజలకు అందించారంటే ఏమనాలి? అవకాశం ఉన్నా నష్టశాతాన్ని తగ్గించలేకపోయారు. వరదల్ని ఎవరూ ఆపలేరు. కానీ వాటివల్ల కలిగే నష్టశాతాన్ని తగ్గించవచ్చు. అదే జరగకపోతే ఆ పాపం పాలక పక్షాలది గాక ఎవరిదవుతుంది! ఇంట్లో అన్నీఉన్నా పస్తులుండేవారిని ఏమనగలం? •



విరిగిన కొండచరియలు

# పెళ్లిళ్ల కోసం డిగ్రీకోర్సు!

దేశం

చైనా

**గన్ని మోహన్**

ఆసియాలోనే రెండో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా కొనసాగుతున్న చైనాలో ఇప్పుడు వివాహ వ్యవస్థ కుంటుపడుతోంది. యుక్తవయసు వచ్చిన యువతీయువకులు వివాహం చేసుకోడానికి విముఖంగా ఉంటున్నారు. తమ కాళ్లపై తాము నిలబడేంతవరకూ పెళ్లిళ్లు చేసుకోడానికి చైనాయువత ససేమిరా అంటున్నారు. దీనికితోడు కరోనా మహమ్మారి సమయంనుంచి కూడా చైనాలో పారిశ్రామిక ఉత్పత్తిరంగం, సేవలరంగాలు కుంటుపడ్డాయి. ఉపాధి అంతంత మాత్రంగానే నెలకొంటున్నది. దీనికితోడు చైనాలో వయసు మీరుతున్న వయోజనుల జనాభా పెరిగిపోతోంది. ఇప్పుడు వీరి సంరక్షణకు సైతం కొత్త విధానాలను చైనా పాలకులు అనుసరించాల్సి వస్తోంది. అన్నింటికంటే ఉత్పత్తిరంగానికి అవసరమైన యువ జనాభా కొరత కూడా అధికంగానే ఉంది. ఇందుకోసమే ఒకప్పుడు జనాభాను అరికట్టేందుకు అన్ని కఠిన ఆంక్షలు అమలుచేసిన చైనా ఇప్పుడు జనాభా పెరుగుదలను ప్రోత్సహించాల్సిన పరిస్థితి వస్తోంది. ఉత్పత్తి, సేవలరంగానికి అవసరమైన యువజనాభాను మరింతగాప్రోత్సహిస్తూ వారికి వరాలు కూడా కురిపిస్తోంది. క్షీణించిపోతున్న వివాహ వ్యవస్థను మళ్లీట్రాక్‌లో పెట్టాలని భావిస్తున్న చైనా ఇందుకోసం ఏకంగా ఒక యూనివర్సిటీనే ప్రారంభించింది. చైనా సివిల్ వ్యవహారాల యూనివర్సిటీ కొత్తగా అండర్‌గ్రాడ్యుయేట్ డిగ్రీ కోర్సును ప్రారంభించింది. సెప్టెంబరు నుంచి ఈ కోర్సు ప్రారంభిస్తోంది. యువత పెళ్లికి నిరాసక్తత చూపించడం, సింగిల్‌గానే ఉండేందుకు ఎక్కువ ఇష్టపడుతుండటం వంటి వాటివల్లనే ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలను ప్రకటించడం తోపాటు వివాహ వ్యవస్థపై సంపూర్ణ అవగాహన కల్పించేందుకు ఈ కొత్త డిగ్రీకోర్సును ప్రవేశపెట్టింది. 2023లో చైనా జనాభాపరంగా వరుసగా రెండో ఏడాది కూడా కొత్త జననాల సంఖ్య పడిపోయింది. వివాహాల రేటుతో జననాల సంఖ్యకు సంబంధం ఉండటంతో ఇప్పుడు జిన్‌పింగ్ ప్రభుత్వం యువతీయువకులు పెళ్లిళ్లు చేసుకునే విధంగా వారిని ప్రోత్సహిస్తోంది. వివాహసేవలు యాజమాన్య నిర్వహణ అనే పేరుతో ఈ డిగ్రీకోర్సు కొనసాగుతుంది. వివాహాలు, అనుబంధ పరిశ్రమలపై ఫోకస్ పెడుతుంది. చైనాలో వివాహాలు, కుటుంబ సంస్కృతిని విద్యార్థులకు ప్రజలకు తెలియజేయడంతోపాటు ఆ దేశ వివాహ ఆచారాలు, సంస్కరణలను అభివృద్ధిచేసే లక్ష్యంతోనే సివిల్ అఫైర్స్ వర్సిటీ ఈ కోర్సును అమలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మొదటి బ్యాచ్‌గా 70మంది అండర్ గ్రాడ్యుయేట్‌లను దేశంలోని 12 ప్రావిన్స్‌ల నుంచి ఎంపిక చేస్తుంది. వీరికి కుటుంబ వ్యవస్థలో కౌన్సెలింగ్, హైఎండ్ పెళ్లిళ్ల ప్రణాళికలు, ఇక మ్యాచ్ మేకింగ్ వ్యవహారాలపై బోధనాంశాలుగా చేసి వీరికి బోధిస్తుంది. చైనా జనాభా పరంగా అతి పెద్ద దేశంగా ఉంది 140.97 కోట్ల జనాభా ఉన్నదేశంలో ప్రతి వెయ్యి మందికి 6.39 మాత్రమే జననాలున్నాయి. అలాగే ప్రతి వెయ్యి మందికి 7.87మంది చనిపోతున్నట్లు తెలుస్తోంది. అలాగే పెళ్లిళ్లు కూడా2023లో కేవలం 12.4 శాతం మాత్రమే ఉన్నాయి. అయితే దశాబ్దకాలంతో పోలిస్తే కొంత మెరుగుపడినట్లే. కొవిడ్ 19 మహమ్మారి కారణంగా చైనా యువత వివాహాలకు పూర్తి వ్యతిరేకతతో ఉండేవారు. ఉపాధి అవకాశాలు రానురాను తగ్గుతుండటంతో యువతలో మెజార్టీశాతం సింగిల్‌గా ఉండేందుకే ప్రాధాన్యతనిచ్చారు. అలాగే వినియోగరంగ విశ్వాసం కూడా సన్నగిల్లింది. ప్రపంచంలోని రెండో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఉన్న చైనాలో ఆర్థికవృద్ధి కూడా మందగించడమే ఇందుకు ప్రధాన కారణం. కొవిడ్ మహమ్మారి తర్వాత ఆర్థికవృద్ధి గతంలో 5.2శాతం వరకూ నమోదయింది. ఈ ఏడాది 4.5శాతం మాత్రమే ఉంటుందని ఆదేశ ఆర్థికరంగ నిపుణులు చెపుతున్నారు. చైనా యువత జీవితంలో స్థిరపడాలనుకునే అంశం పరంగా అత్యంత అప్రమత్తంగా ఉంటారు. దేశ పరిస్థితులు, ఆర్థికవ్యవస్థ తీరు తెన్నులు, ఉపాధి అవకాశాలు వంటి వాటిని బేరీజు వేసుకున్న తర్వాతనే వివాహానికి సంసిద్ధులవుతుంటారు. అప్పటి వరకూ ఉపాధి కోసం ప్రపంచంలోని ఏదేశానికి అయినా సరే వెళ్లేందుకు ఇష్టపడతారు. జనాభావృద్ధి కోసం అనేక ప్రోత్సాహకాలు ప్రకటించింది చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రభుత్వం. తల్లితండ్రులు తమ వివాహ సర్టిఫికేట్‌ను కూడా ప్రసవించిన బేబి జన్మ ధృవీ కరణకు అందచేయాల్సి ఉంటుంది. ఎల్జీబిటిక్యూ, ఒంటరి మహిళలు ఇందుకు అనర్హులు. అంతరించిపోతున్న చైనా ప్రాచీన సాంప్రదాయాలను మళ్లీ పునరుజ్జీవనం చేసియువతను వివాహాల వైపు మళ్లించేందుకు ఈ వర్సిటీ కోర్సులు ఎంతో ఉపకరిస్తాయని ఆ దేశ వయోజనులు చెపుతున్నారు. దీనికితోడు చైనాలోవృద్ధ తరం జనాభాకూడా పెరుగుతోంది. ఇందుకోసం పింఛను వ్యవస్థనుకూడా మరింత బలోపేతం చేయాలి. ఇప్పుడు చైనా ప్రజల జీవితకాలం పెరిగింది. అమెరికా కంటే ఎక్కువగా 78ఏళ్ల వరకూ ఉంది. 1949నాటి కమ్యూనిస్టు విప్లవం నాటికి 36 ఏళ్లు మాత్రమే ఉండే జీవనకాలం ఇప్పుడు 78ఏళ్లకు పెరిగింది. దీనితో చైనా రిటైర్‌మెంట్ వయసు కూడా 60గా ఉంది. మహిళలకు 55, వర్కింగ్ క్లాస్ మహిళలకయితే 50 ఏళ్లుగా మాత్రమే నిర్ణయించారు. ప్రస్తుతం 30 కోట్లకు పైగా పెన్షనర్లు ఉన్నట్లు అంచనా వేస్తున్న చైనాలో వీరి సంరక్షణకు అవసరమైన బడ్జెట్ కేటాయింపులు కూడా సమస్యగానే కనిపిస్తోంది. ఆర్థిక వృద్ధి మందగిస్తుండటమే ఇందుకు కారణం. వీటన్నింటినీ పరిగణనలోనికి తీసుకునే చైనాలో ఇప్పుడు బీజింగ్ వర్సిటీ వివాహాలకు సంబంధించి డిగ్రీ కోర్సులు ప్రవేశపెట్టినట్లు తెలుస్తోంది. ఈ కోర్సుపై వీబో వంటి సోషల్ మీడియాసంస్థలు ఇప్పుడు చైనాలో ప్రభుత్వ పరంగా వివాహాలకు కూడా ఏజెన్సీ వచ్చిందంటూ సెటైర్లు వేస్తున్నాయి. అయినా కూడా చైనా పాలకులు ఈ వర్సిటీకోర్సును అమితంగా ప్రోత్సహిస్తుండటం గమనార్హం. •




మ్యారేజి

# పర్యావరణ పరిరక్షణ జనాభా నియంత్రణతోనే సాధ్యం

**డా. చిట్యాల రవీందర్**

జనాభా నియంత్రణకు ఇప్పటివరకు భారత్ ఆచరించిన పథకాలు సఫలీకృతం అయ్యాయా అన్న విషయం విచారిస్తే, భారతదేశంలో జనాభా నియంత్రణ అనేది ఒక కీలక సామాజిక సమస్య. 20వ శతాబ్దం మధ్యలో జనాభా పెరుగుదల పెరుగుతూ ఉండటం, ఆర్థిక, సామాజిక సమస్యలకు దారితీసింది. ఈ పరిస్థితుల్లో, ప్రభుత్వం వివిధ జనాభా నియంత్రణ పథకాలను ప్రారంభించింది. భారతదేశం ఆచరించిన ప్రధాన పథకాలను, వాటి విజయాలను, సవాళ్లను పరిశీలిస్తే ప్రధానమైనది కుటుంబ నియంత్రణ పథకం 1952లో భారతదేశం ప్రపంచంలోనే మొట్టమొదటిగా ఈ కుటుంబ నియంత్రణ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద గర్భనిరోధకాలు, గర్భస్రావ సేవలు, అవగాహన కార్యక్రమాలను అందించింది. మాతృ, శిశు ఆరోగ్యసేవలు 1960ల నుండి 1970ల వరకు ఉన్నాయి. మాతృశిశు ఆరోగ్య సేవలను మెరుగుపరచడం ద్వారా జనాభా పెరుగుదలను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం కింద ప్రసూతి సేవలు, పిల్లల పోషణ సేవలు అందించబడ్డాయి. గర్భనిరోధక సాధనాల పంపిణీ 1970లో ఉచితంగా అందించడం ద్వారా ప్రభుత్వం జనాభా నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకుంది. ఇది పల్లె ప్రాంతాల్లో ప్రజలకు కూడా అందుబాటులో ఉండేలా చేసింది. ప్రజల అవగాహన, విద్య 1980 ద్వారా ప్రభుత్వం అవగాహనా కార్యక్రమాలను నిర్వహించింది. కుటుంబ నియంత్రణ ప్రాముఖ్యతను వివరిస్తూ రేడియో, టెలివిజన్, ప్రచార కార్యక్రమాల ద్వారా సమాచారాన్ని వ్యాప్తి చేసింది. చిన్న కుటుంబాలను ప్రోత్సాహించడానికి ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందించింది. ఇది పేద ప్రజలకు ప్రయోజనకరంగా నిలిచింది. జనాభా నియంత్రణకు ఇప్పటివరకు భారత్ ఆచరించిన పథకాలు సఫలీకృతం అయ్యాయా అన్న విషయం పరిశీలిస్తే భారతదేశం 1947లో స్వాతంత్ర్యం పొందినప్పటి నుంచి జనాభా నియంత్రణకు సంబంధించిన అనేక పథకాలు అమలు చేసింది. 1950 దశకంలో ప్రారంభమైన ఈ ప్రయాణం ఇప్పటికీ కొనసాగుతోంది. ఈ పథకాలు ఎంతవరకు సఫలీకృతమయ్యాయో విశ్లేషించుకోవడం ద్వారా, వాటి ప్రభావాన్ని, విజయాలను, లోపాలను తెలుసుకోవచ్చు. భారతదేశంలో జనాభానియంత్రణ పథకాలలో భాగంగా, మొదటి పంచవర్ష ప్రణాళిక కాలం తీసుకుంటే 1952లో జనాభా నియంత్రణ కార్యక్రమం ప్రారంభమైంది. భారతదేశంలో ఇది మొదటి కార్యాచరణ, దీనికింద జనాభా పెరుగుదలను నియంత్రించేందుకు గర్భనిరోధకాలు, వైద్యసదుపాయాలు, అవగాహన కార్యక్రమాలను ప్రారంభించారు. 1970లో భారత ప్రభుత్వం ఒక పథకాన్ని ప్రవేశపెట్టింది. మహిళల కోసం గర్భనిరోధక సాధనాలు అందించబడ్డాయి. ఎమర్జెన్సీ కాలంలో (1975–1977) కుటుంబ నియంత్రణ కోసం బలవంతంగా నిర్బంధం చేసిన విధానాలు అమలులోకి తెచ్చారు. 1997లో రీ ప్రొడక్టివ్ అండ్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రామ్ ప్రారంభించబడింది. ఈ పథకం కింద ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు ద్వారా గర్భనిరోధక సేవలను విస్తృతంగా అందించారు. 2005లో ప్రారంభించిన జననీ సురక్ష యోజన పథకం, గర్భిణీ మహిళలకు సురక్షిత ప్రసవం సేవలను అందించడంలో ముఖ్యపాత్ర పోషించింది. జనాభా పెరుగుదల 1951లో 1.36శాతం ఉండగా, 2021 నాటికి ఒక శాతానికి తగ్గించడం భారత జనాభా పెరుగుదల రేటులో కీలక విజయంగా భావించవచ్చు. జనాభా నియంత్రణ పథకాల ద్వారా ప్రజల్లో గర్భనిరోధకాలపై అవగాహన పెరిగింది. పల్లెల్లో సైతం గర్భనిరోధకాలను ఉపయోగించడంలో వృద్ధి చోటు చేసుకుంది. మహిళల ఆరోగ్య పరిస్థితులు మెరుగుపడ్డాయి. ప్రసవ సమయంలో రక్షణ అందించడం, మాతృమరణాలను తగ్గించడం వంటి విజయాలు సాధించారు. అనేక ప్రాంతాలలో, గర్భనిరోధకాలపై ఇంకా సరైన అవగాహన లేదు. విద్యాలోపం, సాంప్రదాయ కట్టుబాట్ల కారణంగా జనాభా నియంత్రణ పథకాలు పూర్తిస్థాయిలో అమలుకావడం లేదు. దేశంలోని అనేక గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్యసంరక్షణ కేంద్రాలు సరైన సదుపాయాలు కలిగినట్లు లేవు. దీనివలన జనాభా నియంత్రణ



పథకాలు పూర్తిస్థాయిలో అమలుకావడం లేదు. 1970లో నిర్బంధం చేసిన విధానాలు ప్రతికూల ఫలితాలు ఇచ్చాయి. బలవంతపు జనాభా నియంత్రణ కార్యక్రమాలు ప్రజలలో వ్యతిరేకత కలిగించాయి. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా, జనాభా నియంత్రణ పథకాలను మరింత సమర్థవంతంగా చేయవచ్చు. మొబైల్ అప్లికేషన్లు, టెలి మెడిసిన్ సేవలు, డిజిటల్ ఆరోగ్య సేవలు ద్వారా ప్రజలకు అవగాహన, సేవలను అందించవచ్చు. మహిళలకు మంచి విద్య అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. విద్యద్వారా వారు మంచి నిర్ణయాలను తీసుకోవచ్చు. చిన్న కుటుంబాలను ప్రోత్సహించవచ్చు. ప్రభుత్వం ఎన్‌జిఒస్ కలిసి పనిచేసి జనాభా నియంత్రణ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలి. గ్రామీణప్రాంతాలలో మౌలిక వసతులను మెరుగుపరచడం, ప్రజలకు అవగాహన కల్పించడం ముఖ్యం. భారతదేశం జనాభా నియంత్రణ పథకాలు అమలు చేయడంలో కొన్ని విజయాలను సాధించింది. అయితే ఇంకా అనేక సవాళ్లు ఎదుర్కొంటోంది. భవిష్యత్తులో పథకాల అమలుకు సంబంధించి మరింత సమర్థవంతమైన విధానాలు, సాంకేతికతలను ఉపయోగించడం ద్వారా భారతదేశం జనాభా నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించగలుగుతుంది. జనాభా పెరుగుదల వల్ల పరిణామాలు పరిశీలిస్తే భారతదేశం వంటి పెద్దజనాభా కలిగిన దేశాలు అనేక సమస్యలు ఎదుర్కొంటాయి. జనాభా పెరుగుదల అనేది ఒక క్షేత్రస్థాయి సమస్యగా కాకుండా ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రభావాలను కలిగిస్తుంది. జనాభా పెరుగుదల వల్ల కలిగే వివిధ పరిణామాలను పరిశీలిస్తే, ఉపాధి సమస్యలు అధికమవుతాయి. జనాభా పెరుగుదల వల్ల ఉద్యోగాల కోసం పోటీపెరుగుతుంది. నిరుద్యోగ సమస్య పెరుగుతుండడంతో, యువతకు సరైన ఉపాధి అవకాశాలు లేకపోవడం ఆర్థిక మాంద్యానికి దారితీస్తుంది. జనాభా పెరిగినకొద్దీ, ప్రాథమిక వనరులపై దృష్టిపెరుగుతుంది. వనరులు సరిగా అందుబాటులో లేకపోవడంవల్ల ధరలుపెరుగుతాయి. సమాజంలో అసమానతలు పెరుగుతాయి. సామాజిక పరిణామాలను ఆలోచిస్తే, విద్యావ్యవస్థపై ఒత్తిడి పెరుగుతుంది. జనాభా పెరుగుదల వల్ల పాఠశాలలో, కాలేజీలలో సీట్ల కొరత ఏర్పడుతుంది. నాణ్యమైన విద్య అందుబాటులో లేకపోవడం వల్ల సమాజంలో పేదరికం మరింతగా పెరుగుతుంది. ఆరోగ్య సంరక్షణవ్యవస్థ మీదకూడా భారీ ఒత్తిడి పడుతుంది. హాస్పిటల్స్, డాక్టర్లు, మందుల కొరత కారణంగా ప్రజలు సరైన ఆరోగ్య సేవలు పొందలేకపోతున్నారు. జనాభా పెరిగిన కొద్దీ నివాస స్థలాల కొరత ఏర్పడుతుంది. మానవుల సంఖ్య పెరిగినకొద్దీ వాహనాల సంఖ్య పరిశ్రమల సంఖ్య పెరుగుతుంది. దీనివలన వాయు, జల, భూకాలుష్యం పెరుగుతుంది. ఇది ప్రజారోగ్యంపై దుష్ప్రభావాలు చూపుతుంది. అధిక జనాభా వల్ల వనరుల వినియోగం పెరుగుతుంది. అడవుల నరికివేత, భూమి వినియోగం పెరగడం వలన పర్యావరణానికి ముప్పు కలుగుతుంది. జనాభా పెరుగుదల వల్ల ప్రభుత్వంపై ఆర్థిక, సామాజిక సేవలను అందించడానికి ఒత్తిడి పెరుగుతుంది. విద్య, ఆరోగ్య, ఇతర మౌలిక వసతులు అందించడం ప్రభుత్వంకోసం చాలా పెద్ద సవాలు అవుతుంది. జనాభా పెరుగుదలతో ఉపాధిలేకపోవడం, ఇతర మౌలికవసతుల కొరత వలన నేరాల సంఖ్య పెరుగుతుంది. దీని వలన సమాజంలో భద్రతా సమస్యలు పెరుగుతాయి. ప్రభుత్వం జనాభా నియంత్రణ కార్యక్రమాలను ప్రోత్సహించాలి. గర్భనిరోధకాలు అందుబాటులో ఉంచడం, అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా జనాభా పెరుగుదలను నియంత్రించవచ్చు. ప్రజలకు జనాభా పెరుగుదలవల్ల కలిగే ప్రతికూల ప్రభావాలను వివరిస్తూ, అవగాహన కల్పించాలి. విద్య ద్వారా మహిళా సాధికారతను పెంచడం, చిన్న కుటుంబాల ప్రాముఖ్యతను వివరించడం అవసరం. పర్యావరణ పరిరక్షణకుసంబంధించి కఠినమైన నిబంధనలుఅమలు చేయాలి. వనరుల వినియోగం తగ్గించడం, పునరుత్పత్తి వనరులను వినియోగించడం వంటి చర్యలు తీసుకోవాలి. జనాభా పెరుగుదల వల్ల ఏర్పడే సమస్యలు తీవ్రమైనవి. ఈ సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం, సమాజం కలిసిపనిచేయాలి. అవగాహన కార్యక్రమాలు, విద్యాప్రోత్సాహం, పర్యావరణ పరిరక్షణ వంటి చర్యల ద్వారా భారతదేశం ఆర్థిక, సామాజిక, పర్యావరణపరంగా మంచి అభివృద్ధిని సాధించగలుగుతుంది. •

# ప్రాణాలకు తెగించి.. ఓ కుటుంబాన్ని రక్షించి..





## బురదలో కూరుకుపోయినవారిని వెలికి తీసిన సహాయక బృందాలు

### వయనాడ్‌లో ఇంకా హృదయ విదారక దృశ్యాలే..

**వయనాడ్, ఆగస్టు 3:** కేరళలోని వయనాడ్‌లో కొండచరిలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకు పెరుగుతోంది. కొండ చరియలు విరిగిపడడంతో గ్రామాల ఆనవాళ్లు లేకుండా పోయాయి. వందల ఇళ్లు నేలమట్టమయ్యాయి. వందలమంది బురదమట్టిలో కూరుకుపోయారు. విపత్తు నిర్వహణ బృందాలు, సైనికులు నేటికీ సహాయ చర్యలు కొనసాగిస్తున్నారు. కాగా కల్పేట ఫారెస్ట్ ఆఫీసర్ కె.హాషిస్ నేతృత్వంలోని రెస్క్యూ బృందం తమ ప్రాణాలకు తెగించి ఓ గిరిజన కుటుంబాన్ని రక్షించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అధికారులు తెలిపిన వివరాల మేరకు ఇంకా అక్కడక్కడ కొండ చరియలు విరిగిపడుతున్నా సహాయక బృందం సహాయక చర్యలు కొనసాగిస్తోంది. ఈ సమయంలో అటవీ ప్రాంతంలో ఉన్న లోయకు ఎదురుగా ఉన్న కొండపై ఓ గిరిజన కుటుంబం చిక్కుకుని ఉండడాన్ని బృందం గమనించింది. వారిని ఎలాగైనా కాపాడాలనే ఉద్దేశంతో నాలుగున్నర గంటల పాటు శ్రమించి తాళ్ల సహాయంతో కొండపైకి చేరుకున్నారు. అక్కడ పనియా తెగకు చెందిన ఓ గిరిజన కుటుంబం గుహలో చిక్కుకుని ఉండగా వారిని రక్షించారు. కాగా వారు కొద్ది రోజులుగా ఆహారం తీసుకోకపోవడంతో నలుగురు చిన్నారులు, వారి తల్లిదండ్రులు నీరసించి పోయిఉన్నారని రెస్క్యూ అధికారి తెలిపారు. దీంతో తమవద్ద ఉన్న ఆహారాన్ని వారికి తినిపించామన్నారు. తమతో రావాల్సిందిగా వారినికోరగా ఆ కుటుంబం నిరాకరిం చిందని, సురక్షిత ప్రాంతానికి తరలిస్తామని ఎంతో బతిమాలగా వారి తండ్రి ఒప్పుకున్నారని తెలిపారు.

పిల్లలు ఇద్దరినీ తమ శరీరాలకు కట్టుకుని తాళ్ల సహాయంతో గిరిజన కుటంబాన్ని కొండపై నుంచి సురక్షితంగా కిందకు తీసుకువచ్చామని ఆయన వెల్లడించారు. అనంతరం వారిని అత్తమాల యాంటీ పోచింగ్ కార్యాలయానికి తరలించినట్లుగా పేర్కొన్నారు. వర్షాలు తీవ్రరూపం దాల్చడంతో అటవీశాఖ వాయనాడ్‌లోని అటవీ ప్రాంతాల్లో ఉన్న గిరిజన తెగలకు చెందిన చాలా మందిని సురక్షితప్రాంతాలకు తరలించింది. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు.

రెస్క్యూ బృందం తమ ప్రాణాలకు తెగించి ఓ కుటుంబాన్ని కాపాడిన వీడియో సోషల్ మీడియలో వైరల్‌గా మారడంతో కేరళ సిఎం పినరయి విజయన్ స్పందించారు. వయనాడ్‌లో నెలకొన్నభీభత్సంలో అటవీఅధికారులు, రెస్క్యూ బృందాలు తీవ్రంగా శ్రమి స్తున్నాయని రెస్క్యూ బృందం 8 గంటలు శ్రమించి, ప్రాణాలకు తెగించి ఓ మారుమూల గిరిజన కుటుంబంలోని ఆరుగురి ప్రాణాలను కాపాడింది.





## ఊరంతా కొట్టుకుపోయి ఒక్క ఇల్లే మిగిలింది!

**సిమ్లా, ఆగస్టు 3 :** రాత్రి నిద్ర ఉన్నవారు లేచి చూసేసరికి ఇంటి చుట్టంతా నీరుచూసి వణికిపోయారు. తమ ఇల్లుమాత్రమే మిగిలి ఉండటంతో భయంతో గుడి దగ్గరకు పారిపోయారు. హిమాచల్ ప్రదేశ్‌లో కుంభవృష్టి కారణంగా మెరుపు వరదలు పోటేత్తడంతో.. శిమ్లా జిల్లా రాంపూర్ ప్రాంతంలో సమేజ్ ఖాడ్ తీవ్ర విషాదంలో మునిగిపోయింది. గ్రామంలో తమ ఇల్లు తప్ప అంతా ధ్వంసమైందని ఆ దుర్ఘటన నుంచి బయటపడిన అనితా దేవి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ జాతీయ మీడియాతో మాట్లాడుతూ తన భయానక అనుభాన్ని పంచుకున్నారు. 'విలయం సంభవించినప్పుడు మేమంతా నిద్రలో ఉన్నాం. ఒక్కసారిగా పెద్ద శబ్దంతో మా ఇల్లు దద్దరిల్లింది. ఏం జరిగిందో చూసేందుకు మేం బయటకు వచ్చాం తర్వాత చూస్తే అంతా నీరే. ఊరంతా కొట్టుకుపోయింది. అది చూసి మేం వణికిపోయాం. భయంతో మేమంతా భగవతి కాళీమాతా ఆలయం వద్దకు పారిపోయి తల దాచుకున్నాం. ఈ వినాశనంలో మా ఇల్లు ఒక్కటే మిగిలింది. నా కళ్లముందే అంతా కొట్టుకుపోయంది. ఇప్పుడు ఇక్కడ ఎలా, ఎవరితో ఉండాలో తెలియదు. అని తీవ్ర ఉద్వేగానికి గురయ్యారు. అదే గ్రామానికి చెందిన బక్షిరామ్ ఈ విలయం తీరని నష్టాన్ని మిగిల్చింది. ఆమె 14 మంది కుటుంబ సభ్యులను కోల్పోయింది. నెనప్పుడు రాం పూర్‌లో ఉండటంతో ప్రాణాలతో ఉన్నాను. వెంటనే నేను ఇంటికి వచ్చి చూస్తే ఏమీ మిగల్లేదు' అని చెప్పారు. తనవాళ్లు ఎవరైనా సజీవంగా ఉంటారేమోనని, ఆమె వెతుకుతున్న తీరుతో అక్కడున్నవారి కళ్లు చెమర్చుతున్నాయి. గల్లంతైన వారి కోసం ముమ్మర గాలింపు చర్యలు చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు. వారి జాడను కనిపెట్టేందుకు డ్రోన్లను సైతం మోహరించినట్లు చెప్పారు. ఇప్పటి వరకు 8 మృతదేహాలను స్వాధీనం చేసుకోగా 50 మందికి పైగా గ్రామస్థుల ఆచూకీ తెలియాల్సి ఉంది.

## ఢిల్లీలో యుపిఎస్సీ అభ్యర్థిని ఆత్మహత్య

### చాలా విసిగిపోయానంటూ నోట్

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** ఢిల్లీలోని ఓల్డ్ రాజేందర్ నగర్‌లో గల ఓ కోచింగ్ సెంటర్‌లోకి వరద నీరు ప్రవేశించి ముగ్గురు విద్యార్థులు మరణించిన విషయం తెలిసిందే. రావూస్ ఐఎఎస్ స్టడీ సర్కిల్‌లో శనివారం రాత్రి జరిగిన ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ ఘటన మరవకముందే అదే ప్రాంతంలో సివిల్ సర్వీసెస్ అభ్యర్థిని తాజాగా ఆత్మహత్య చేసుకుంది. మహారాష్ట్రకు చెందిన అంజలి అనే విద్యార్థిని గత కొన్ని రోజులుగా ఢిల్లీలోని ఓల్డ్ రాజేందర్‌నగర్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటూ.. సివిల్ సర్వీసెస్ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతోంది. ఈ క్రమంలో తీవ్ర ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంది. ఈ మేరకు బలవన్మంణానికి ముందు ఓ నోట్ కూడా రాసి పెట్టింది. 'మమ్మీ, పాపా.. నన్ను క్షమించండి. నిజంగా నేను చాలా విసిగిపోయాను. ఇక్కడ కేవలం సమస్యలు మాత్రమే ఉన్నాయి. డిప్రెషన్ నుంచి బయటపడేందుకు సాధ్యమైనంత వరకూ ప్రయత్నించాను. కానీ, నావల్ల కాలేదు' అని సూసైడ్ నోట్ రాసి పెట్టి బలవ న్మరణానికి పాల్పడింది.

ఈ ఘటనపై అంజలి స్నేహితురాలు శ్వేత మాట్లాడుతూ.. 'అంజలి యుపిఎస్సీ ఎగ్జామ్‌ను మూడుసార్లు ప్రయత్నించారు. కానీ పరీక్షల్లో ఫలితం రాలేదు. దీంతో తీవ్రమైన ఒత్తిడికి లోనైంది. దానికి తోడు కొన్ని నెలలుగా పిజిల్లో అద్దె కూడా పెరుగుతుండటంతో ఆర్థిక పరిస్థితులు తనని చుట్టుముట్టాయి' అని తెలిపింది. మరోవైపు ఈ ఘటనపై ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ విషాద సంఘటనకు దారితీసిన పరిస్థితులపై విచారణ చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## ఆహారభద్రతకు భారత్ విశేష కృషి

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** ప్రపంచ ఆహారభద్రతకు భారత్ విశేష కృషిచేస్తోందని మన దేశంలో ఆహార నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. శనివారం ఢిల్లీలోని అంతర్జాతీయ వ్యవసాయ ఆర్థికవేత్తల 32వ సదస్సును ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సమగ్ర వ్యవసాయ విధానంపై దృష్టిపెట్టాలని పిలుపునిచ్చారు. 75 దేశాలప్రతినిధులు, కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ సంస్కరణల ద్వారా వ్యవసాయ రంగాన్ని బలోపేతంచేస్తున్నట్లు ప్రధాని అన్నారు. ఆర్థిక విధానానికి వ్యవసాయమే కేంద్రం అని చిరుధాన్యాలు, పాలు, పప్పులు సుగంధ ద్రవ్యాల ఉత్పత్తిలో భారత్ అగ్రస్థానంలో ఉందన్నారు. 2024-25 కేంద్ర బడ్జెట్‌లోసుస్థిర వ్యవసాయంపై పెద్ద ఎత్తున దృష్టిసారించామని ప్రధాని తెలిపారు. గత పదేళ్లలో ప్రభుత్వం కొత్త



వాతావరణాన్ని తట్టుకోగల వెయ్యి 900 రకాల పంటలను అందించిందని చెప్పారు. భారత దేశం వ్యవసాయ రంగంలో డిజిటల్ టెక్నాలజీని ఉపయోగిస్తోందని ప్రధాని కిసాన్ సమ్మాన్ నిధికింద ఒక్క క్లిక్‌తో పదికోట్లమంది రైతుల బ్యాంకు ఖాతాలకు నిధులు బదిలీచేస్తున్నట్లు ప్రధాని పేర్కొన్నారు. ఆహార ధాన్యాలు, పండ్లు, కూరగాయలు, పత్తి, చక్కెర తేయాకు పంటల్లో రెండో అతిపెద్ద ఉత్పత్తిదారుగా నిలిచిందన్నారు. రసాయన రహిత సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. పెట్రోల్ 20శాతం ఇథనాల్‌ను కలిపి వినియోగించాలనే లక్ష్యసాధన దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. భారత్ గత పదేళ్లలో వాతావరణపరిస్థితులు తట్టుకునే 1900 కొత్త వంగడాలను వ్యవసాయ శాస్త్రవేత్తలు రూపొందించారని ఆయన కొనియాడారు.

ఏడో తేదీవరకూ జరిగే ఈ సదస్సులో సుస్థిర వ్యవసాయం, ఆహార వ్యవస్థలదిశగా పరిమాణం అనే థీమ్‌తో ఈ ఏడాది సదస్సు నిర్వహిస్తున్నారు. భారత్‌లో ఈసదస్సు 65 ఏళ్ల తర్వాత నిర్వహించడం గమనార్హం. వ్యవసాయ రంగానికి సంబంధించి శాస్త్రవేత్తలు ఆవిష్కరించిన వాటిని ప్రదర్శించనున్నారు. విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలమధ్య భాగస్వామ్యాన్ని బలపరచడమే దీనిముఖ్యోద్దేశ్యమని అన్నారు.

## మణిపూర్ తెగల హింసను సత్వరమే పరిష్కరించండి

### కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో మిజోరమ్ సిఎం భేటీ



**ఐజ్వాల్, ఆగస్టు 3:** మణిపూర్‌లో ఎగిసి పడుతున్న తెగల వివాదానికి వెంటనే పరిష్కారం చూపించాలని మిజోరమ్ ముఖ్యమంత్రి లాల్దుహోమా కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు విజ్ఞప్తిచేసారు. కుకిజో తెగకు చెందిన గిరిజననాయకులతో జరిగిన చర్చల్లో పాల్గొన్న మీజోరమ్ సిఎం పొరుగు రాష్ట్రంలో నెలకొన్న ఈ వివాదం ఇతర రాష్ట్రాలకు సైతం వ్యాపించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇందుకు సంబంధించి హోంశాఖ అధికారులు, స్వదేశీ తెగలకు సంబంధించిన గిరిజన నాయకుల ఫోరమ్‌తో చర్చలు ఏర్పాటుచేయాలని, మణిపూర్‌లోని అన్ని గిరిజన తెగలకు ప్రాతినిథ్యం వహిస్తున్న సంఘాలను పిలవాలని ఆయన కోరారు. తనను సమావేశానికి రావాలని మణిపూర్ సిఎం బీరేన్‌సింగ్ కోరారని అలాగే ఇంఫాల్‌ను కూడా సందర్శించాలనికోరారని ఆయన చెప్పారు. త్వరలోనే ఆయన కోసం తాను మణిపూర్‌లో పర్యటిస్తానని చెప్పారు. నీతి ఆయోగ్‌సమావేశం సందర్భంగా గతవారంలోనే ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ వివిధ అంశాలకు సంబంధించి చర్చలు జరిపారని, ఈశాన్య ప్రాంతంలోని రాష్ట్రాల సీఎంలు లాల్దుహోమా, నాగాలాండ్ సిఎం నైఫ్యూరియోలతో కూడా చర్చలుజరిపారని మణిపూర్ సిఎంఒ ప్రకటన విడుదలచేసింది. మిజోరమ్‌లో తలదాచుకుంటున్న మణిపూర్ వాసులకోసంకేంద్రహోంశాఖ పదికోట్లుమంజూరు చేయడంపై మణిపూర్‌సిఎం ధన్యవాదాలు తెలిపారు. 35,120 మంది శరణార్థులు మైన్మార్ నుంచి వచ్చినవారు మిజోరమ్‌లో ఆశ్రయం పొందుతున్నారు. మరో రెండువేలమంది బంగ్లాదేశీ గిరిజనులు కూడా మిజోరమ్‌లోనే ఉంటున్నారు.ప్రస్తుతం అంతర్గతంగాజరిగిన ఘర్షణల్లో నిరాశ్రయులైన 4215 మంది మణిపూర్‌లో షెల్టర్‌లలో ఉన్నారు.

## కమలాహారిస్‌తో డిబేట్‌కు ఓకే..

### డేట్ ఫిక్స్ చేసిన ట్రంప్!



**వాషింగ్టన్, ఆగస్టు 3 :** కమలాహారిస్‌తో ముఖాముఖి చర్చకు తాను సిద్ధమేని మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంగీకరించారు. వచ్చే నెలలో వీరిద్దరి మధ్య డిబేట్ జరగనుంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అధికార డెమొక్రటిక్ పార్టీ తరఫున కమలా హారిస్ అభ్యర్థిత్వం ఖరారైంది. ఈ నేపథ్యంలో ఆమెతో ముఖాముఖి చర్చ జరిపేందుకు రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సిద్ధమయ్యారు. ఈ మేరకు ఫాక్స్‌న్యూస్ ఆఫర్‌ను ఆయన అంగీకరించారు. ఈ విషయాన్ని ట్రంప్ తన ట్రూత్ సోషల్ వీడియా ఖాతాలో తాజాగా వెల్లడించారు. వచ్చే నెలలో వీరి మధ్య డిబేట్ జరగనుంది. 'సెప్టెంబర్ 4న ఫాక్స్ నిర్వహించే ఈవెంట్‌లో కమలా హారిస్‌తో డిబేట్ జరిపేందుకు అంగీకరించా. వాస్తవానికి ఇదే తేదీన ఎబిసి ఛానల్‌లో జో బైడెన్‌తో నేను ముఖాముఖి చర్చలో పాల్గొనాల్సింది అధ్యక్ష రేసు నుంచి ఆయన వైదొలగడంతో ఆ డిబేట్ రద్దయ్యింది.

ఫ్యాక్స్‌న్యూస్ డిబేట్ పెన్సిల్వేనియాలో జరుగుతుంది. బైడెన్‌తో జరిగిన చర్చలోని రూల్స్ అన్నీ దీనికి వర్తిస్తాయి. కానీ ఈసారి పూర్తిస్థాయిలో ప్రేక్షకులు కూడా ఉంటారు' అని ట్రంప్ వెల్లడించారు. అయితే.. ఈ డిబేట్, దాని కండీషన్స్‌కు హారిస్ అంగీకరించారా, లేదా అన్నది మాత్రం ఇంకా తెలియరాలేదు. ట్రంప్‌తో చర్చ గురించి ఆమె ప్రతినిధులు ఇంకా స్పందించలేదు. అయితే, ఆయనతో ముఖాముఖి చర్చకు తాను సిద్ధమేనని గతంలో కమలాహారిస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అప్పటి ఆమె అభ్యర్థిత్వం ఖరారు కాకపోవడంతో ట్రంప్ దానిపై స్పందించలేదు.

తాజాగా హారిస్ పోటీ ఖాయమవడంతో డిబెట్‌కు అంగీకరిస్తున్నట్లు మాజా అధ్యక్షుడు పేర్కొన్నారు. కమలాహారిస్, ట్రంప్ మధ్య ముఖాముఖీ చర్చ జరిగితే.. అదే ఈ ఎన్నికల్లో అధ్యక్ష అభ్యర్థుల మధ్య జరగనున్న రెండో డిబేట్ కానుంది. జూన్‌లో బైడెన్, ట్రంప్ మధ్య తొలి డిబేట్ జరిగిన సంగతి తెలిసిందే.ఆ చర్చకు ప్రేక్షకులను అనుమతించలేదు. ఆ డిబేట్ తర్వాతే బైడెన్ అభ్యర్థిత్వంపై సొంత పార్టీ నేతల నుంచి వ్యతిరేకత మరింత తీవ్రమైంది. దీంతో అధ్యక్ష రేసు నుంచి ఆయన వైదొలగి కమలా హారిస్ పేరును ప్రతిపాదించారు.

## పారిస్ ఒలింపిక్స్‌కు వెళ్లేందుకు పంజాబ్ సిఎంకు అనుమతి నిరాకరణ

**చండీగఢ్, ఆగస్టు 3:** పారిస్ ఒలింపిక్స్‌లో సత్తా చాటుతున్న భారత హాకీ జట్టుకు దగ్గరుండి మద్దతు తెలపాలని పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ భావించారు. ఇందుకోసం పారిస్ పర్యటనకు అనుమతి కోరగా కేంద్రం అందుకు నిరాకరించింది. భద్రతా కారణాల రీత్యా పొలిటికల్ క్లియరెన్స్ ఇవ్వలేమని చెప్పినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. దౌత్య పాస్‌పోర్టు కలిగిన భగవంత్ మాన్ నేటి నుంచి ఆగస్టు 9వ తేదీ వరకు పారిస్ పర్యటన చేపట్టేందుకు షెడ్యూల్ ఖరారు చేసుకున్నారు. ఈ క్రమంలోనే సిఎం కార్యాలయం కేంద్ర విదేశాంగ శాఖను అనుమతులు కోరింది. సీనియర్ రాజకీయ నాయకుల విదేశీ పర్యటనలకు విదేశాంగ శాఖ నుంచి పొలిటికల్ క్లియరెన్స్ తప్పనిసరి. అయితే సిఎం మాన్‌కు జడ్‌ప్లస్ భద్రత ఉండటంతో ఇంత తక్కువ సమయంలో ఆయనకు పారిస్‌లో ఆ స్థాయి భద్రత కల్పించడం సాధ్యం కాదని అధికారులు వెల్లడించినట్లు సమాచారం. ఆయన పర్యటనకు అనుమతి నిరాకరించినట్లు సదరు వర్గాలు



పేర్కొన్నాయి. ఒలింపిక్స్‌లో జోరుమీదున్న భారత హాకీ జట్టు మరోసారి అదరగొట్టింది. 52 ఏళ్ల తర్వాత ఒలింపిక్‌లో ఆస్ట్రేలియాపై విజయం సాధించి క్వార్టర్‌ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఈ సందర్భంగా సిఎం భగవంత్ మాన్ ఎక్స్ వేదికగా అభినందనలు తెలియజేశారు. ఆగస్టు 4న మన జట్టు క్వార్టర్స్ మ్యాచ్ జరగనుంది. ఇదిలా ఉండగా క్రీడాకారులకు పంజాబ్ ప్రభుత్వం నుంచి సరైన ప్రోత్సాహం దక్కడం లేదంటూ షూటర్ అర్జున్ బబుతా నిన్న సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.




## సరిహద్దుడ్రగ్స్ సిండికేట్‌పై ఫోకస్

### ఐదుగురు పోలీసులు, ఒక టీచర్ డిస్మిస్

**శ్రీనగర్,ఆగస్టు 3:**డ్రగ్స్, ఉగ్రవాద కార్యకలాపాల్లో ప్రమేయం ఉందన్న అభియోగాలపై జమ్ముకాశ్మీర్‌లో ఐదుగురు పోలీసులు, ఒక ఉపాధ్యాయుడిని విధులనుంచి డిస్మిస్‌చేసారు. ఉగ్రవాదులకు నిధుల సాయం చేస్తున్నట్లు వస్తున్న నిఘా సంస్థల సమాచారంపై జమ్ముకాశ్మీర్ యంత్రాంగం ఫోకస్‌పెంచింది. వేర్పాటు వాదుల వాతావరణాన్ని ఈప్రాంతంనుంచి తరిమేసే లక్ష్యంతోనే విస్తృత స్థాయిలో తనిఖీలుచేస్తోంది. డిస్మిస్ అయిన పోలీసుల్లో అధికశాతం సరిహద్దుప్రాంతాలకు చెందినవారేనని వీరంతా కూడా డ్రగ్స్ స్మగ్లింగ్ కార్యకలాపాల్లో సహకరించారన్న అభియోగాలున్నాయి. అలాగే అంతర్జాతీయ సరిహద్దుప్రాంతంలోని నార్కోటిక్స్ సిండికేట్లతో సంబంధాలున్నాయని చెపుతున్నారు. ఫరూక్ అహ్మద్‌షేక్, ఖలీద్ హుస్సేన్‌షా, రెహమత్‌షా, ఇర్ఫాన్ అహ్మద్ చాకో, సైపుల్దీన్‌లు కాగా స్కూలు టీచర్ నజీమ్ ఉద్దీన్ ను కూడా ఈకేసుల్లోప్రమేయం ఉందని తేల్చారు. దీనితో అధికారులు వెంటనే వీరిని విధులనుంచి శాశ్వతంగా డిస్మిస్‌చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీచేసారు.ఇటీవలి కాలంలో అనేక మంది పోలీసులు, ఆర్మీ, పారామిలటిటరీ సిబ్బందిని ఈ డ్రగ్స్ స్మగ్లింగ్‌కు సంబంధించి జమ్ముకాశ్మీర్‌లో అరెస్టులుచేసారు. అంతర్జాతీయ సరిహద్దుల్లో ఉన్న డ్రగ్స్ సిండికేట్ ఇపుడు భద్రతా సిబ్బందిని సవాల్‌చేస్తోంది. వీరి సాయంతోనే ఉగ్రవాదం, ఉగ్రవాదులకు నిధుల సాయం వంటివి జరుగుతున్నట్లు నిఘా సంస్థలు నివేదికలిచ్చాయి. ఎన్ఐఎ ఒక బిఎస్ఎఫ్ అధికారిని అరెస్టు చేసింది. కుప్వారా జిల్లాలోని హంద్వారా ప్రాంతంలో పనిచేస్తున్న ఈ అధికారి సరిహద్దుడ్రగ్ సిండికేట్‌ను నిర్వహించారన్నది అభియోగం.

## జమ్ముకాశ్మీర్ ఎన్నికల నిర్వహణకు సిఇసి కసరత్తు



**శ్రీనగర్, ఆగస్టు 3:**జమ్ముకాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు జరుగుతున్న ఏర్పాట్లను సమీక్షించేందుకుగాను వచ్చేవారం కేంద్ర ఎన్నికల సంఘం అక్కడ పర్యటిస్తోంది. సుప్రీంకోర్టు నిర్దేశించిన సెప్టెంబరు 30వ తేదీ గడువులోపు ఎన్నికలు నిర్వహించే లక్ష్యంతో కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తులు ముమ్మరం చేసింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ జమ్ముకాశ్మీర్‌లోనిఅధికార యంత్రాంగంతో సమావేశం నిర్వహిస్తారు. అలాగే అన్నీ రాజకీయ పార్టీల ప్రతినిధులతో శ్రీనగర్, జమ్ము కేంద్రాలుగా సమావేశం అవుతారు. ఈనెల 8నుంచి పదవ తేదీవరకూ అక్కడే ఉండి మొత్తం ఏర్పాట్లను సమీక్షిస్తారని ఎన్నికల సంఘం ప్రకటించింది. అసెంబ్లీ ఎన్నికలను బహుశా ఆగస్టు 15 తర్వాత ప్రకటించవచ్చని, సెప్టెంబరు 30వ తేదీ గడువు లోపు నిర్వహించాల్సి ఉన్నందున స్వాతంత్ర్య దినోత్సవం తర్వాత తేదీలుకూడా ప్రకటించవచ్చని రాజకీయ పార్టీలు ఆదిశగా సమాయత్తం అవుతున్నాయి.

370వ అధికరణంపై తీర్పు చెపుతూ సుప్రీం కోర్టు ఐదుగురుసభ్యుల ధర్మాసనం ఖచ్చితంగా ఎన్నికలు నిర్వహించాలని, సెప్టెంబరు 30వ తేదీలోపు ఎన్నికల ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించింది. అలాగే సాధ్యమైనంత సత్వరమే జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదా కల్పించాలని కేంద్రాన్ని ఆదేశించింది. మూడేళ్లకుపైబడి పని చేస్తున్న ఉద్యోగులు, అధికారులు అందరినీ బదలీలుచేయాలని సిఇసినుంచి ఆదేశాలు అందాయి. అదేవిధమైన మార్గదర్శకాలు హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్‌రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు కూడా జారీచేసింది. గడచిన ఆరేళ్లుగా జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికలు లేని ప్రభుత్వం నడుస్తోంది. 2014 డిసెంబరులో మాత్రమే అసెంబ్లీ ఎన్నికలు చివరిసారిగా జరిగాయి. వచ్చేవారానికి జమ్ముకాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పడి ఐదేళ్లు పూర్తిచేసుకుంటుంది. 2019 ఆగస్టు ఐదో తేదీ కేంద్రపాలిత ప్రాంతంగా ఆవిర్భవించింది. రెండు కేంద్రపాలితప్రాంతాలుగా విభజించిన కేంద్రం అసెంబ్లీతో కూడిన యుటిగా జమ్ముకాశ్మీర్, లడక్‌నుప్రత్యేక కేంద్రపాలిత ప్రాంతంగాను ప్రకటించింది.

ఇటీవలే జమ్ముకాశ్మీర్ పునర్ వ్యవస్థీకరణ చట్టానికి కూడా సవరణలు తెచ్చింది. లెఫ్టినెంట్ గవర్నర్‌కు విస్తృత అధికారాలను కల్పించింది. ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంత నమూనాతోనే ఇక్కడ కూడా అవే అధి కారాలు లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఉంటాయని కేంద్రం వెల్లడించింది. ఎన్నికైన ప్రభుత్వానికి కేవలం పరిమిత అధికారాలు మాత్రమే ఉంటాయి. విస్తృత అదికారాలన్నీ లెఫ్టినెంట్ గవర్నర్‌కే ఉంటాయి. ఈతీరు అప్రజాస్వామికమని రాజకీయ పార్టీలు తీవ్ర నిరసన వ్యక్తంచేసినా అధికారాల సవరణ జరిగింది. ఎల్జీకి విస్తృత అధికారాలు ఇవ్వడం ఎన్నికైన ప్రభుత్వాన్ని రబ్బరుస్టాంప్‌గా మార్చడానికేనని ఆరోపించాయి. గత జూన్‌లో శ్రీనగర్ పర్యటనలో ప్రధానిమోడీ కూడా జమ్ముకాశ్మీర్‌కు సత్వరమే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించిన అంశం తెలిసిందే.

## వయనాడ్ బాధితులకు 100 ఇళ్లు కట్టిస్తా : కర్ణాటక సిఎం

**బెంగళూరు, ఆగస్టు 3 :** కర్ణాటక ప్రభుత్వం కూడా కేరళ రాష్ట్రానికి ఆపన్నహస్తం అందించింది. కొండచరియలు విరిగి పడిన ఘటనలో బాధితులకు 100 ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రకటించింది. కేరళరాష్ట్రం వయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడిన ఘటన యావత్తు దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేస్తోంది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 358 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటికే పలువురు సినీ తారలు, రాజకీయ నేతలు కేరళ సీంఎం డిజాస్టర్ రిలీఫ్ పండ్‌కు విరాళాలు అందించిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో తాజాగా కర్ణాటక ప్రభుత్వం కూడా కేరళ రాష్ట్రానికి ఆపన్న హస్తం అందించింది. కొండచరియలు విరిగిపడిన ఘటనలో బాధితులకు 100 ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రకటించింది. ఈ మేరకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఎక్స్‌వేదికగా వెల్లడించారు. మరోవైపు సీఎండీ ఆర్ఎఫ్‌కు ఇప్పటి వరకు సినీతారలు విరాళాలు అందించిన విషయం తెలిసిందే. నయనతార-విఘ్నేష్ దంపతులు రూ.20లక్షలు, విక్రమ్.రూ.20 లక్షలు, హీరో సూర్యఫ్యామిలి జ్యోతిక, హీరో కార్తితో కలిసి సంయుక్తంగా సీఎం రిలీఫ్ ఫండ్‌కు 50 లక్షలు అందించారు. అదే విధంగా మలయాళ నటుడు మమ్ముట్టి, ఆయన తనయుడు దుల్కాన్ సల్మాన్ కలిసి 35 లక్షలు, మోహన్‌లాల్ 25 లక్షలు, షహేజ్ ఫాజిల్ రూ.25 లక్షలు, రష్మిక రూ.10 లక్షలు విరాళంగా అందించారు.

## సోమాలియాలో ఆత్మాహుతి దాడి.. 32 మంది మృతి!

**మొగదీషు, ఆగస్టు 3 :** బీచ్ హోటల్‌పై ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడికి పాల్పడిన ఘటన సోమాలియాలో చోటు చేసుకుంది. ఈ ఘటనలో పదుల సంఖ్యలో పౌరులు ప్రాణాలు కోల్పోయారు. సోమాలియా ఉగ్రవాదులు మళ్లీ రెచ్చిపోయారు. వారాంతంలో ఉల్లాసంగా గడిపేందుకు వచ్చిన పౌరులను లక్ష్యంగా చేసుకుని కాల్పులు, బాంబు పేలుళ్లకు తెగబడ్డారు. రాజధాని మెగదీషులోని ఓ బీచ్ హోటల్‌లో ఉగ్రవాదులు సృష్టించిన బీభత్సంలో 32 మంది మృతి చెందారు. మరో 63 మంది గాయపడ్డారు. మొగదీషులోని లిడో బీచ్ హోటల్‌లోకి ఉగ్రవాదులు చొరబడ్డారు. తొలుత కాల్పులు జరిపి భయభ్రాంతులకు గురిచేశారు. అనంతరం ఉగ్రవాదుల్లో ఒకడు తనను తాను పేల్చుకుని ఆత్మాహుతి దాడికి పాల్పడ్డాడు. దీంతో అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. పేలుడు తీవ్రతకు బీచ్‌లో మృతదేహాలు చెల్లాచెదరుగా పడి ఉన్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. మృతుల్లో సైనికుడు కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు. సమాచారమందుకున్న భద్రతా సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని ముగ్గురు ఉగ్రవాదులను మట్టుపెట్టారు. మరో దుండగుడిని పట్టుకున్నారు.

క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉందని,మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. ఈ దాడికి పాల్పడింది తామేనని ఆల్‌ఖైదాతో సంబంధాలున్న ఆల్ షబాబ్ ఉగ్ర సంస్థ ప్రకటించుకుంది. సోమాలియాలో ఇటీవల కాలంలో జరిగిన ఉగ్రదాడుల్లో ఇదే అతి పెద్దదని పోలీసులు వెల్లడించారు.

## కోల్‌కతాను ముంచెత్తిన వర్షం

### ఎయిర్‌పోర్ట్ రన్‌వేపైకి చేరిన వర్షపు నీరు

**కొల్‌కత్తా, ఆగస్టు 3 :** పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కత్తాను భారీ వర్షం ముంచెంత్తింది. ఈ భారీ వర్షానికి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానం సైతం నీటమునిగింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈ ప్రాంతంలో ఇళ్లలోకు నీరు చేరి, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎయిర్ పోర్టు రన్‌వేపైకి భారీ వర్షపు నీరు చేరింది. రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణశాఖ అంచనావేసింది. కాగా, దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. కుండపోత వర్షాలకు వరదలు సంభవిస్తున్నాయి. ఇప్పటికే భారీ వర్షాలకు కేరళరాష్ట్రం అతులాకుతులం అయింది. వయనాడ్‌లో కొండచరియుల విరిగిపడి 360 మందిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఇక హిల్‌స్టేట్స్ హిమాలచ్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోనూ మెరుపు వరదలు సంభవించాయి. దీంతో పలుచోట్ల గ్రామాలకు గ్రామాలే కొట్టుకుపోయాయి. ప్రస్తుతం మూడు రాష్ట్రాల్లోనూ సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి.

# మామ పై అల్లుళ్ళ సవాల్

- భార్యలను కాపురానికి పంపాలని దీక్షలు
- సమస్య అంతా మామ తోనే
- కనీసం పిల్లలను కూడా చూడనివ్వడం లేదు
- డామిట్ ఏలూరులో కథ అడ్డం తిరిగింది




ప్రభాతవార్త ఏలూరు : భర్త కాపురానికి తీసుకువెళ్లడం లేదని తన్ని తరిమేస్తున్నారని కనీసం పిల్లలకు మొఖం కూడా చూపించకుండా ఉసురు పోసుకుంటున్నారని మహిళల నుంచి పోలీసులకు ఫిర్యాదులు అందుతాయి. ఎఫ్2 ఎఫ్3 సినిమాల కథల వలె ఈ అల్లుళ్లు కూడా మామ బాధితులే. ఏలూరు కలెక్టరేట్ వద్ద ఇద్దరు అల్లుళ్ళు సిబిరం వేసి దీక్ష చేపట్టారు. వారి డిమాండ్ భార్యలను కాపురానికి పంపాలని. విలన్ ఎవరంటే మామ. దీనిపై వారు ఉన్నత అధికారులను కూడా కలిశారు. కలెక్టర్ ఎస్పీలను కలిస్తే ఫిర్యాదు తీసుకుని దర్యాప్తు చేస్తామన్నారు. కాపురాలు కూలిపోకుండా న్యాయమూర్తులు లోక్ అదాలత్ నందు ఇరువర్గాలతో మాట్లాడి కేసులు రాజీ చేసే ప్రయత్నం చేసి భార్యాభర్తలను కలుపుతుంటే ఈ మామ మాత్రం ఇద్దరి కుమార్తెలను పెళ్లి చేసి కూడా కాపురానికి పంపడం లేదు. ఇదంతా తమ మామ శాడిజం తప్ప మా వైపు తప్పు లేదని అల్లుళ్ళు చెబుతున్నారు. గుజరాత్కు చెందిన పవన్ విజయవాడకు చెందిన శేష సాయి వారి మామ బీకే శ్రీనివాస రామానుజన్ అయ్యంగారిపై ఆరోపణలు చేశారు. కనీసం పిల్లలను చూడనివ్వడం లేదని కూతురు పుట్టిన రోజును కూడా తమకు తెలియనివ్వలేదని ఫంక్షన్ కు రానీయ లేదని ఆరోపించారు. పైగా చిన్నారి మనసులో తమ పట్ల వ్యతిరేక భావాలను నూరి పోస్తున్నారని ఆరోపించారు. ఇద్దరూ చేపట్టిన దీక్ష ఏలూరులో సంచలనం రేకెత్తించింది.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# టిడ్కో ఇళ్లను త్వరగా పూర్తి చేయండి

- అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలి
- దమ్మయపత్తి కోడు బెజవాడ కోడు లను కంప్లీట్ చేయండి
- అధికారులతో మంత్రి నిమ్మల రామానాయుడు.



ప్రభాతవార్త పాలకొల్లు : శనివారం పాలకొల్లు పురపాలక సంఘ కార్యాలయ కమీషనరు చాంబర్లో పట్టణంలో అభివృద్ధి పనులకు సంబంధించి రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కమీషనరు బి. విజయ సారథి, ఇతర మున్సిపల్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగామంత్రి రామానాయుడు విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో అసంతృప్తి దశలో ఉన్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి అయ్యేందుకు అవసరమైన ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా మున్సిపల్ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ప్రధానంగా టిడ్కో గృహాలకు సంబంధించి బ్యాంకు రుణాలు తీసుకోలేని లబ్ధిదారులను ఇక బ్యాంకులకు పంపవద్దని అధికారులకు చెప్పామన్నారు. అసంపూర్తి దశలో ఉన్న ఇళ్లను పూర్తి చేసేందుకు, ఆ ప్రాంతంలో మౌలిక అవసరాలు కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్టు మంత్రి తెలిపారు. పట్టణంలో దాదాపు 20 వార్డులకు పైగా చిన్నపాటి వర్షానికి ముంపు గురవుతున్నాయని, అందుకు సంబంధించి దమయపర్తి, బెజవాడ కోడు ప్రక్షాళన పనులను పురపాలక సంఘం చేపట్టిందని శాశ్వత పరిష్కారంగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి రామానాయుడు తెలిపారు. బొండాడ వెంకటరాజు గుప్తా, ఎన్టీఆర్ కళాక్షేత్రం, హిందూ స్మశాన వాటిక, అబ్దుల్ కలాం ఉద్యాన వనం, చంద్రబాబు నాయుడు ఉద్యానవనం వంటి పనులు త్వరితంగా పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. 27 వార్డులో క్రిస్టియన్ స్మశాన వాటికను సుందరవదనంగా తీర్చిదిద్దేందుకు ప్రతిపాదనలు, 18 వ వార్డులో బాబు జగజ్జీవన్ రావ్ సామాజిక భవనం నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ వంటి వాటి పైన దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. పట్టణ వాసులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేలా ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ సమావేశంలో పురపాలక సంఘ డిఇ కె.రాజ్ కుమార్, టిపివో కె.వీరబ్రహ్మం, ఆర్వో ఏ.శ్రీనివాస రాజు,ఏఇలు యం.సాంబ శివుడు, జి.సతీష్, సచివాలయం సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, నాయకులు పెచ్చేట్టి బాబు, కర్నేని గౌరు నాయుడు, ఉన్నమట్ల కబర్ధి, బోణం చినబాబు, జక్కంపూడి కుమార్, ధనాని సూర్య ప్రకాష్, మహమ్మద్ జాని, పొట్నూరి శ్రీనివాస్, బిరుదుకోట శేఖర్, బి ఇ తిరుమల్ రాజు,టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## జంగారెడ్డిగూడెం పట్టణ నాయకులకు రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పదవులివ్వాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మంగళగిరిలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జంగారెడ్డిగూడెం పట్టణ టీడీపీ నాయకులు పలువురు శనివారం కలిసి పట్టణ నాయకులకు ఎవరికైనా రాష్ట్ర స్థాయిలో నామినేటెడ్ పదవులు ఇవ్వాల్సిందిగా ఏలూరు జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి పెనుమర్తి రామ్‌కుమార్ వినతి పత్రం అందజేశారు. సీఎం చంద్రబాబు నాయుడుకు టీడీపీ నాయకులు రామ్‌కుమార్ జంగారెడ్డిగూడెం మున్సిపాల్టీలో సారా తాగి 21మంది మృతి చెందిన సమయంలో బాధితులను చంద్రబాబు పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందజేసినందుకు కృతజ్ఞతగా జంగారెడ్డిగూడెం ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు కలిసి కష్టపడి టీడీపీ అభ్యర్థులకు 12,036 ఓట్ల మెజార్టీ ఎమ్మెల్యే, ఎం.పీలకు మంచి మెజార్టీ అందించారని వివరించారు. జంగారెడ్డిగూడెం మున్సిపాల్టీ పరిధిలోని టీడీపీ నాయకులకు మంచి పదవులు ఇవ్వాల్సిందిగా కోరారు. పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి తూటికుంట రాము, నంబూరి రామచంద్రరాజు, డాక్టర్ రాజాన సత్యనారాయణ, చిట్రోజు తాతాజీ, కంపా రాజేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్ సమస్యలపై కృషి నర్సాపురం ఎమ్మెల్యే నాయకర్



ప్రభాతవార్త నరసాపురం : పట్టణంలోని సీనియర్ సిటిజన్ అసోసియేషన్ వారు అల్లూరి సాంస్కృతిక కేంద్రంలో శనివారం కార్యక్రమం నిర్వహించి నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ యొక్క సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెస్తానని స్థానిక సమస్యలను తాను పరిష్కరిస్తానని చెప్పారు. డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ రావు బాబు శ్రీ ఎం రంగారావు నెక్కంటి సుబ్బారావు బాబ్జి రంగనీడి సుబ్బారావు సిలార్ మాస్టారు అయ్యగారి ప్రసాదరావు భాస్కర్ రావు తదితరులు ఎమ్మెల్యేను సత్కరించారు. సీనియర్ సిటిజన్ అసోసియేషన్ కృషిని సాధించిన ప్రగతిని ఈ సందర్భంగా వివరించారు.



## చిన్న వెంకన్న దర్శించుకున్న కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి



ద్వారకా తిరుమల ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయానికి కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు దంపతులు శనివారం ఉదయం ఆలయానికి విచ్చేశారు.ఆయనకు ఆలయ అధికారులు పండితులు తూర్పు వైపు గోపురం వద్ద స్వాగతం పలుకుగా ప్రదక్షిణలు అనంతరం బంగారు వాటిన ప్రవేశించి స్వామివారిని అలివేలుమంగా పద్మావతి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం ఆలయ ముఖమండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి శేష వస్త్రాన్ని ప్రసాదాలను సమర్పించారు.ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కూరాకుల బుజ్జి, ఇమ్మడి రత్నాజీ,గువ్వల మావుళ్ళ రావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారికి ప్రత్యేక పూజలు

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జంగారెడ్డిగూడెం ఉత్తరం వైపు ఏడుకొండల్లో ఆరో కొండపై పారిజాత వృక్షాల్లో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రీతికరమైన రోజు శనివారం కావడంతో ఉదయం ఐదు గంటలకు సుప్రభాత సేవ ఆరాధన తోమాల సేవ బాల భోగ నివేదన తీర్థ ప్రసాద గోష్టి అనంతరం భక్తులకు దర్శనమిచ్చారు



**పట్టణంలో శనివారం రాత్రి నూతనంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్. నిర్వాహకులు ఆయనను ఘనంగా స్వాగతించారు. ప్రభాతవార్త నరసాపురం**

# మాదకద్రవ్యాల పై విస్తృత ప్రచారం

## విద్యాలయాలతో అనుసంధానమై ర్యాలీలు - న్యాయమూర్తి విజయదుర్గ వెల్లడి


ప్రభాతవార్త నరసాపురం : ఆంధ్ర రాష్ట్ర న్యాయ సేవాధికారా సంస్థ వారి ఆదేశాల మేరకు ఆగష్టు మాసంలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలైన వితంతువులకు ప్రభుత్వ పించన్ పథకం, మాదక ద్రవ్యాల నిరోధక చట్టం మరియు మానసిక వికలాంగుల పథకం ల గురించి ప్రజలకు ఏవిధంగా అవగాహన సదస్సులను నిర్వహించాలనే విషయంపై న్యాయ సేవా సంస్థ నామినేటెడ్ సభ్యులు, పానెల్ లాయర్లు మరియు పారా లీగల్ వాలంటీర్ల తో నర్సాపురం మండల న్యాయ సెవాదికార సంస్థ అధ్యక్షురాలు మరియు 10 వ అధనపు జిల్లా న్యాయమూర్తి పి. విజయ దుర్గ కోర్ట్ హాల్ నందు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె నర్సాపురం , యలమంచిలి మరియు మొగల్తూరు మండలాల్లో విస్తృత న్యాయ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు, మరియు నర్సాపురంలో ఆయా కళాశాల ల యాజమాన్యం, విద్యార్థులతో కలిసి మాదక ద్రవ్యాల నిరోధక చట్టం పై బహిరంగంగా ర్యాలీ నిర్వహించాలని , అందుకు లీగల్ సర్వీసెస్ సభ్యులందరూ సహకరించాలని సూచించారు. ప్రభుత్వ అధికారులు కూడా ఈ కార్యక్రమాలలో పాల్గొనాలని న్యాయమూర్తి పి. విజయ దుర్గ తెలిపారు.



# తీర గ్రామం పీఎం లంకకు మంచి రోజులు

- గ్రామం సముద్రంలో కలిసిపోకుండా చర్యలు
- ఇప్పటికే చాలా భూభాగం సముద్రంలోకి
- కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ కృషితో కోతకు నిధులు
- ముందుకు వచ్చిన డెలాయిట్

భీమవరం ప్రభాతవార్త : పశ్చిమగోదావరి జిల్లాలోని నర్సాపురం మండలం పెదమైనవానిలంక గ్రామం వద్ద కోత నిరోధక కట్ట నిర్మాణానికి టెండర్స్ ను త్వరలో ఖరారు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ మరియు స్టీరింగ్ కమిటీ చైర్మన్ చదలవాడ నాగరాణి తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ మరియు స్టీరింగ్ కమిటీ చైర్మన్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి స్టీరింగ్ కమిటీ మెంబర్లతో జూమ్ కాన్ఫరెన్స్ ను నిర్వహించి, ప్రాజెక్ట్ టెండర్ పై బిడ్డర్లకు తలెత్తిన సందేహాలపై చర్చించడం జరిగింది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ దత్తత గ్రామమైన పెదమైనవానిలంక సముద్రం కోతకు గురిఅయి గ్రామంలోనికి సముద్రం నీరు చొచ్చుకు వస్తుందని గ్రామస్తులు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రికి విన్నవించుకోవడంతో, ఆమె ఈ విషయమై ఆలోచన చేసి డెలాయిట్ టచ్ తోహ్మాట్సు ఇండియా ఎల్ఎల్పి కి రక్షణ చర్యలకు అప్పగించడం జరిగింది. వారు యాంటీ ఎరోజన్ కట్ట గోడ నిర్మాణానికి ప్రతిపాదించగా, పెదమైనవానిలంక గ్రామస్తుల అభ్యర్ధన మేరకు నర్సాపురం మండల సర్వేయర్ సర్వే నిర్వహించి అలైన్‌మెంట్‌ను గుర్తించినట్లు తెలిపారు. ఒక కిలో మీటర్ ప్రాంతానికి తీరప్రాంత రక్షణ చర్యలను అందించడం కోసం డెలాయిట్ ఇండియా ఆధ్వర్యంలో కోత నిరోధక కట్ట నిర్మాణానికి ప్రతిపాదించి జూన్ నెలలో టెండర్లను పిలవడం జరిగిందన్నారు. డెలాయిట్ ఇండియా తన సి.ఎస్.ఆర్ నిధి నుండి ఈ ప్రాజెక్టును చేపట్టనున్నది. ప్రాజెక్ట్ ప్రారంభించిన ఒక సంవత్సరం పూర్తయిన తర్వాత దాని నిర్వహణ మరియు పర్యావరణ పర్యవేక్షణతో సహా ప్రాజెక్ట్ యాజమాన్యాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జలవనరుల శాఖ స్వాధీనం చేసుకోవాలనే షరతుతో ప్రాజెక్ట్ ను డెలాయిట్ ఇండియా చేపట్టడం జరుగుచున్నది. స్టీరింగ్ కమిటీలో పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, మెంబర్లుగా జల వనరుల శాఖ ఏలూరు సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్, ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, నరసాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి, డెలాయిట్ ఇండియా ప్రతినిధి, చెన్నై ఐఐటి నుండి ఒక ప్రతినిధి, కన్వీనర్ గా భీమవరం డ్రైనేజీ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉన్నారు. ఈరోజు నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్ లో టెండర్స్ దాఖలు చేసిన బిడ్డర్స్ కు తలెత్తిన సందేహాలపై చర్చించడం జరిగింది. పెదమైనవానిలంక గ్రామం వద్ద ఒక కిలో మీటర్ ప్రాంతానికి తీరప్రాంత రక్షణ చర్యలను కోత నిరోధక కట్ట నిర్మాణానికి వచ్చిన ఆన్లైన్ టెండర్లను ఆగస్టు 19న తెరిచి, ఖరారు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్ లో జల వనరుల శాఖ ఎస్.ఈ సిహెచ్ దేవప్రకాష్, నరసాపురం ఆర్డీవో బి.అచ్యుత్ అంబరీష్, జల వనరుల శాఖ ఈఈ పి.సుబ్రహ్మణ్యేశ్వరరావు, డిఈఈ జి. వినోద్ చంద్, ఏపి పిసిబి, డెలాయిట్ ఇండియా, మద్రాస్ ఐఐటి ల ప్రతినిధులు పాల్గొన్నారు.




## ప్రభాతవార్తకు విలేకరులు కావలెను

తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో విలేకరులుగా పని చేయుటకు ఈదిగువ సెంటర్లలో అనుభవం ఆసక్తి ఉన్నవారు ప్రభాతవార్త విలేకరిగా పనిచేయుటకు కావలెను. ఏలూరు తాడేపల్లిగూడెం ఆచంట పెనుగొండ పెదవేగి భీమడోలు గణపవరం ఆకివీడు పోలవరం చింతలపూడి లింగపాలెం మొగల్తూరు బుట్టాయిగూడెం దెందులూరు పెంటపాడు మండలాలుకు పట్టణాలకు. ఖాళీగా ఉన్న సెంటర్లలో పనిచేయుటకు కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

కాంటాక్ట్ నెంబర్: 9440374577

## మహిళలు తమ హక్కులను తెలుసుకోవాలి
### – న్యాయమూర్తి డి సత్యవతి

తణుకు రూరల్ (ప్రభాతవార్త) ఆగస్టు 3, :తమ హక్కుల పట్ల మహిళలు అవగాహన కలిగి ఉండాలని నాలుగో అదనపు జిల్లా జడ్జి డి. సత్యవతి అన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయ మీటింగ్ హాల్లో ఆమె మాట్లాడారు. ప్రభుత్వం, చట్టాలు మహిళలు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోవడానికి సమాజంలో సమాన హక్కులు స్వేచ్ఛ కలిగి ఉండడానికి పలు చట్టాలను రూపొందించారని వాటిని తెలుసుకొని తమ భవిష్యత్తును ప్రకాశవంతంగా తీర్చిదిద్దుకోవాలని ఉద్బోధించారు. సివిల్ జడ్జి కె. సత్య కృష్ణ లత మాట్లాడుతూ స్త్రీ ఆరోగ్యవంతురాలుగా ఉంటేనే తన కుటుంబాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుకోగలదు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా అధికారులు ప్రసంగిస్తూ తల్లితండ్రులు పిల్లల ప్రవర్తనలను తల్లితండ్రులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని, బాల్యవివాహాల చట్టం, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం గురించి తెలుసుకుని ఆడ పిల్లల్ని అబార్షన్ ద్వారా నిర్మూలించకూడదని వివరించారు. ప్రస్తుత సమాజం లో మహిళలు అన్ని రంగాల్లో ముందువున్నారని, గ్రామాలలో మహిళా మండలి సభ్యులు పిల్లలకు, మహిళలకు సహాయ సహకారాలు అంద చేయాలని, ఏదయినా సమస్య వున్నట్లయితే మండల న్యాయ సేవల కమిటీ దృష్టికి తేవాలని తెలిపారు. ఆదర్శ మహిళ మండలి ప్రాజెక్ట్ అధికారి ఎం ఫార మాట్లాడుతూ మహిళా సంఘం ద్వారా గ్రామాలలో మహిళా లకు, పిల్లలకు సంబంధించి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి వారి కి సంబంధించిన సమస్యలు పరిష్కారం చేస్తున్నామని తెలిపారు. ఇందులో న్యాయ మూర్తులు, సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ కె కృష్ణ సత్య లత, మొదటి అదనపు సివిల్ జడ్జి పీవీ నాగ రంజిత్ కుమార్, రెండవ అదనపు జడ్జి ఏవీ నాగ రాజు, స్పెషల్ జడ్జి పీఎస్పి చిరంజీవి రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సూరంపూడి కామేష్, వైస్ ప్రెసిడెంట్ కొండా శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు కౌరు వెంకటేశ్వర్లు, కామన ముని స్వామి, ప్యానెల్ న్యాయవాదులు అజయ్ కుమార్, సత్య నారాయణ రాజు, చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ అధికారి ప్రమోదీని కుమారి, టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ మరియు ఆదర్శ మహిళా సంఘం తణుకు అధ్యక్షురాలు శాంతి మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# దాతలకు పుట్టినిల్లు పాలకొల్లు
## – కష్టకాలంలో అదుకున్నప్పుడే మానవత్వం... నిమ్మల



ప్రభాతవార్త పాలకొల్లు :శనివారం ఛాంబరు కాలేజీలో రాపాక సత్రం వారు అందజేసిన 120 యూనిఫారాలను మంత్రి నిమ్మల రామానాయుడు విద్యార్థిని, విద్యార్థులకు అందజేశారు. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతూ చదువుకుంటున్న పేద విద్యార్థిని, విద్యార్థులకు దాతల సాయంతో యూనిఫారాలు అందించే కార్యక్రమంలో పాల్గొనుట ఒక అదృష్టంగా భావిస్తున్నానన్నారు. చదువు విలువ తెలిసిన వాడిని, నేను అధ్యాపకుడిగా పని చేశానని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని సత్రాలు, దాతలు మన పాలకొల్లు పట్టణంలో ఉండుట మన ప్రాంతవాసులు అదృష్టవంతులని మంత్రి అన్నారు. ఆనాడు పెద్దలు మంచి ఉద్దేశంతో పెట్టారని, వారి తనయులు ఈరోజు వరకు అదే స్ఫూర్తితో మంచి సేవలు అందించుట అభినందనీయం అన్నారు. గతంలో సత్రాలు ద్వారా అల్పాహారం, భోజనం, వసతి సౌకర్యాలు పొంది పేద, మధ్యతరగతి, విద్యార్థులు ఉపయోగించుకుని సమాజంలో గౌరవంగా బ్రతుకుతున్నారని మంత్రి తెలిపారు. రానున్న కాలంలో మహిళలకు ఉచిత సౌకర్యం కల్పిస్తున్నామని, విద్యార్థినులు ఇంటి వద్ద ఉంటే కాలేజీ వరకు ఉచితంగా ప్రయాణం చేసి బాగా చదువుకోవాలని మంత్రి సూచించారు. ఎన్డీఏ ప్రభుత్వం మహిళా పక్షపాతి ప్రభుత్వం అని, విద్య,ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని మంత్రి తెలిపారు. గంజాయి, మత్తు పదార్థాలుపై ఉక్కు పాదం మోపామని, యువతకు రానున్న ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించి, యువతకు బంగారు భవిష్యత్తును ఇవ్వనున్నామని మంత్రి తెలిపారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో డ్వాక్రా సంఘాలు పెట్టింది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని, మహిళలు చిన్న చిన్న వ్యాపారాలు పెట్టుకుని ఆర్థికంగా ఎదిగి అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారన్నారు. ఒకప్పుడు ఇంజనీరింగు చదవాలంటే ఇతర రాష్ట్రాలకు వెళ్ళి లక్షల్లో డబ్బులు పోసే వాళ్ళమని, మన రాష్ట్రంలో 300 ఇంజనీరింగు కాలేజీలు తెచ్చిన ఘనత కూడా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ఇప్పుడు ఏ గ్రామంలో చూసినా 20 నుండి 30 వరకు సాఫ్ట్వేర్ ఇంజనీర్లు ఉంటున్నారన,లక్షల్లో జీతాలు తీసుకుంటున్నారని చంద్రబాబు దూరదృష్టికి ఇదే నిదర్శనం అని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో రాపాక వీర్రాజు, రాపాక శ్రీనివాసరావు, కళాశాల చైర్మన్ కె.వి.యం. నరసింహారావు, కళాశాల సలహాదారులు డాక్టరు ఏ.బి.యస్. మూర్తి, కళాశాలల ప్రిన్సిపల్స్ డాక్టరు డి.వెంకటేశ్వర రావు, తోట వోల్గా, నాయకులు పెచ్చెట్టి బాబు, జక్కంపూడి కుమార్, కొల్లికొండ ప్రసాదు, చినమిల్లి గణపతి రావు, వినుకొండ రంగారావు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని,విద్యార్థులు, కళాశాల నాన్ టీచింగు సిబ్బంది, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య పనుల్లోనూ అక్రమాలు
### -తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి



తణుకు రూరల్ (ప్రభాతవార్త) ఆగస్టు 3: కాదేది అనర్హం అన్యాయంగా దోచేయడానికి అన్నట్టుగా మాజీ మంత్రి కారుమూరి వ్యవహరించాలని తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ ఆరోపించారు. శనివారం పట్టణంలోని డ్రైనేజీ పనులను పర్యవేక్షించడానికి ఎమ్మెల్యే డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పాలకుల నిరంకుశత్వ పాలనతో పట్టణంలో డ్రైనేజి వ్యవస్థ పూర్తిగా మరుగున పడిందన్నారు. పట్టణంలోని రాష్ట్రపతి రోడ్ లో జరుగుతున్న డ్రైనేజి సిల్ట్ పనులను పరిశీలించి అక్కడే విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గత వైసిపి పాలనలో తణుకు మున్సిపాలిటి లో కౌన్సిల్ లేని సమయంలో ఎమ్మెల్యే గా, మంత్రిగా అన్ని రంగాల్లోనూ ప్రతి దానికి బటన్ నొక్కి పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారనీ ఎద్దేవా చేశారు. ప్రజారోగ్యం పై కనీస అవగాహన లేకుండా పారిశుధ్యం ను పూర్తిగా మరుగున పెట్టిన పరిస్థితి నెలకొందని. నేడు డ్రైనేజిలను పరిశీలిస్తుంటే కనీసం మురుగు నీరు ప్రవహించడానికి లేకుండా పూడుకుపోయాయని మండిపడ్డారు. సంవత్సరానికి కనీసం 5 నుండి 10 లక్షల రూపాయలు కూడా ఖర్చు పెట్టకుండా తన వ్యక్తిగత అభివృద్దే ధ్యేయంగా పరిపాలన చేసారని, సుమారు 5 అడుగులు మేర సిల్ట్ పేరుకున్న పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. ముఖ్యమంత్రి ఆదేశాలు మేరకు తణుకు పట్టణాన్ని తిరిగి మళ్ళీ గాడిన పెట్టడానికి పారిశుధ్యం లో ప్రధమ స్థానం లో నిలిపేందుకు గాను తన ఆధ్వర్యంలో రెండు టీమ్ లను ఏర్పాటు చేసి యుద్ధ ప్రాతిపదికన డ్రైనేజి లు అన్నింటిని రీ సిల్టేషన్ ద్వారా ఆగష్టు నెలాఖరులోపు ఈ పనులను పూర్తిచేస్తామన్నారు. దీనిలో ప్రజలు కూడా భాగస్వామ్యులు కావాలని కోరారు. రాబోవు రోజుల్లో తణుకు పట్టణం క్లీన్ & గ్రీన్ పట్టణంగా నిలిపేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, తణుకు పట్టణ తెలుగుదేశం, బిజెపి ,జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భవితకు భూతం రాగింగ్




ఏలూరు ప్రభాతవార్త : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్, చింతలపూడి మండలం న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సిహెచ్ మధుబాబు ధర్మాజీగూడెంలోని సాయి జూనియర్ మరియు డిగ్రీ కాలేజీ నందు విద్యార్థులకు ర్యాగింగ్ మరియు మాదకద్రవ్యాల నివారణ అనే అంశం పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ కళాశాలల్లో ప్రస్తుతం ర్యాగింగ్ ఒక సమస్యగా మారిందని, విద్యార్థులు తోటి విద్యార్థులతో స్నేహంతో మెలగాలని, వారికి సీనియర్ విద్యార్థులు వారి యొక్క అనుభవాలను సూచిస్తూ వారి విద్యా అభివృద్ధి తోడ్పడాలని సూచించారు. అంతేకానీ తోటి విద్యార్థులతో దురుసుగా ప్రవర్తించడం, హేళన చేయటం వంటి చర్యలకు పాల్పడవద్దని అటువంటివి చర్యల పాల్పడిన తీవ్రంగా శిక్షించే విధంగా చట్టాలు ఉన్నాయని, అవి విద్యార్థి భవిష్యత్తు మీద తీవ్ర ప్రభావం చూపిస్తుందని సూచించారు. చింతలపూడి మండల న్యాయ సేవ అధికారం సంస్థ చైర్మన్ మాట్లాడుతూ కళాశాలలో గంజాయిని కొందరు విద్యార్థులు ఉపయోగించడం జరుగుతుందని, పరిస్థిత వ్యక్తులతో జాగ్రత్తగా మెలగాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు సేవించడం వల్ల అనారోగ్యం ఏర్పడటమే కాక భవిష్యత్తుపై ప్రభావం చూపిస్తుందని కావున విద్యార్థులు క్రమశిక్షణతో విద్య అభ్యసించాలని సూచించారు మరియు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ క్రాంతి, చింతలపూడి భార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి. నాగేశ్వరరావు ప్యానల్ లాయర్ శ్రీనివాస్ పట్నాల మరియు ప్యారా లీగల్ వాలంటీర్ అక్బర్ ఆలీ పాల్గొన్నారు.

## యువత భవితకు గంజాయి ప్రమాదం
### - అవగాహన సదస్సులో డాక్టర్ మనోజ్



కైకలూరు ఆగస్ట్ 3 (ప్రభాతవార్త) : గంజాయి లాంటి మత్తు పదార్థాలు యువత భవితకు ప్రమాదమని వైద్యులు డాక్టర్ మనోజ్ తెలిపారు. శనివారం మండలంలోని కానుకొల్లు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ప్రధానోపాధ్యాయులు యన్ వై మాధవ కుమార్ అధ్యక్షతన అమరావతి అంబాసిడర్, వైద్య విద్యార్థిని అంబుల వైష్ణవి ఆదేశాల మేరకు గంజాయి వాడకం నుండి యువతను కాపాడేందుకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ముందుగా ఉపాధ్యాయురాలు యు ధనలక్ష్మి గంజాయి యువతను ఏ విధంగా చిత్తుచిత్తుగా చేస్తుందో అనే పాటను పాడి విద్యార్థులను అలరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోజ్ మాట్లాడుతూ గతంలో కాలేజీలకు పరిమితమైన గంజాయి పాఠశాలల వరకు విస్తరించాయని యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు శిక్షణతో పాటు క్రమశిక్షణ కూడా అలవర్చుకోవాలన్నారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. విద్యార్థులు ప్రతిరోజు ఏ పరిస్థితుల్లోనూ చెడు అలవాట్లకు లోను కానని ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాల నుండి గ్రామ పురవీధుల నందు మత్తు పదార్థాలను తరిమికొడదాం, గంజాయి వాడకాన్ని నిర్మూలిద్దాం అనే నినాదాలతో ర్యాలీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే శ్యాం ప్రసాద్, సత్యనారాయణ, భాగ్య కుమారి తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ ప్రభుత్వం లో యువతకు విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించటమే ప్రధానం.
### – రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల ...




ప్రభాతవార్త పాలకొల్లు :శనివారం స్థానిక శ్రీ దాసరి నారాయణ రావు ప్రభుత్వ మహిళా కళాశాల 42 వ వార్షికోత్సవ వేడుకల్లో మంత్రి ముఖ్య అతిధిగా మంత్రి రామా నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆనాడు చదువుకు ఎన్నో ఇబ్బందులు పడినా ప్రపంచవ్యాప్తంగా చరిత్రలో గొప్ప వ్యక్తులుగా నిలిచిన డాక్టరు బి.ఆర్. అంబేద్కర్, అబ్దుల్ కలాం వంటి ఎందరినో ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కళాశాలకు నాక్ గుర్తింపు పొందడం పట్ల కళాశాల అధ్యాపకులను, అధ్యాపకేతర సిబ్బందిని మంత్రి రామానాయుడు అభినందించారు. పాలకొల్లు పట్టణంలో మహిళా కళాశాల వార్షికోత్సవ వేడుకలలో పాల్గొనుట చాల ఆనందంగా ఉందన్నారు. కళాశాలకు సంబంధించిన ఒక కోటి రూపాయలు నిధులు పెండింగులో ఉన్నాయని తన దృష్టికి తీసుకువచ్చారని, ఆ నిధులు తీసుకువచ్చుటకు నా వంతు ప్రయత్నం చేస్తానని మంత్రి తెలిపారు. ఆ నిధులతో కళాశాల మిగిలి ఉన్న పెండింగు పనులను పూర్తి చేసి, సుందరవదనంగా తీర్చిదిద్దుటకు చర్యలు తీసుకుందామన్నారు. కళాశాలకు విద్యుత్తు సౌకర్యం సరిగ్గా లేదని చెప్పారని, ఒక ట్రాన్స్ ఫరమ్ ను ఏర్పాటు చేసి, విద్యుత్తును అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్తు శాఖ అధికారులకు ఇప్పుడే ఆదేశాలు జారీ చేశామని మంత్రి తెలిపారు. రానున్న కాలంలో మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేస్తామని, ఇంటి దగ్గర నుంచి కాలేజీ వరకు ఉచితంగా ప్రయాణం చేసి బాగా చదువు కోవాలని మంత్రి సూచించారు. పాలకొల్లులో ధర్మారావు ఫౌండేషన్ ద్వారా, వ్యక్తిగతంగా ఎన్నో కార్యక్రమాలు చేశానని మంత్రి తెలిపారు. ఒక మహిళ చదువుకుంటే కుటుంబం అంతా చదువుకున్నట్టేనని, మహిళా సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి తెలిపారు. ఒకరితో సెల్ఫీ తీసుకునే స్థాయి నుండి మనతో సెల్ఫీ దిగేలా యువత ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం యువతకు విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించటమే మా ప్రధాన ఏజెండా అని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు అన్నారు. ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి కళాశాల వార్షికోత్సవ ఉత్సవాలను మంత్రి ప్రారంభించారు. విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. మంత్రి తిలకించారు. విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు నగదు బహుమతులను మంత్రి అందజేశారు. మంత్రి నిమ్మల రామానాయుడు కి కళాశాల తరఫున ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ఏడ్యుకేషన్ రీజనల్ జాయింటు డైరెక్టరు డా. యస్ శోభారాణి, కాలేజి ప్రిన్సిపాల్ పి. శోభారాణి, నాయకులు పెచ్చెట్టి బాబు, కర్నేని గౌరు నాయుడు, ఉన్నమట్ల కబర్థి, బోణం వెంకట నర్సయ్య, చోడిశెట్టి రవి శంకర్, ఆడబాల వెంకట రమణ, చోడిశెట్టి రవిశంకర్, గాది జనార్ధన్ గుప్త,టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, అధ్యాపకులు, విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు, కాలేజి నాన్ టీచింగు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థినికి మానవతా సహాయం




ఆగస్టు 2, తణుకు రూరల్ (ప్రభాతవార్త) :రాజమండ్రి ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని బొలిశెట్టి కీర్తికి పుస్తకములు ఖర్చులు నిమిత్తం రూ 10,000 ఆర్థిక సహాయం అందజేసినట్లు తణుకు మానవతా శాంతి ర్యాలీ చైర్మన్ గమిని రాంబాబు తెలిపారు. ఈ ఆర్థిక సాయాన్ని తణుకు మానవత సంస్థ సభ్యులు కోర్లేపర సత్యనారాయణ విద్యార్థినికి అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు వి.వి రామకృష్ణ ,రమణమూర్తి, శివాన్నారాయణ సుబ్రహ్మణ్యం, ఎస్.వి.సతీష్ బాబు, ఆకుల జ్యోతి, అక్కిన కాశీవిశ్వేశ్వర రావు, ,కృష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ వారికి ఆషాడ మాసం చీర - సారె సమర్పణ



నిడమర్రు ప్రభాతవార్త 1 ఉంగుటూరు మండలం ముత్యాలంబపురంలో శ్రీ అజ్జరాల ముత్యాలమ్మకు ఆషాడ మాసం ఆఖరి రోజున అమ్మవారికి చీర సారే సమర్పించిన ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యే పచ్చమట్ల ధర్మరాజు అమ్మవారికి సిరా సారె సమర్పించారు గ్రామస్తుల ఆహ్వానం మేరకు అమ్మవారికి అందజేయడం జరిగింది ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కి పూర్ణకుంభముతో ఆలయం మర్యాదలతో ఆహ్వానించారు అనంతరం ప్రత్యేక పూజలు జరిపారు అమ్మవారి తీర్థ ప్రసాదములు అందజేశ రు నిర్వహిస్తున్న ప్రత్యేక పూజ రు ఆయన వెంటజనసేన, టీడీపీ, బీజేపీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంఘం అధ్యక్షులుగా ప్రసాద్ గణేష్ లు ఎన్నిక.



నిడమర్రు ప్రభాతవార్త 4 : నిడమర్రు మండలం వెంకటాపురం పంట కాలువ నీటి సంఘం నీటి సంఘం అధ్యక్షులుగా పోలిశెట్టి ప్రసాద్. గణేశులను ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యే పచ్చమట్ల ధర్మరాజు ఏకగ్రీవంగా నియమించారు వెంకటాపురం పంట కాలువకు రెండు సంవత్సరాలు ఆరు నెలలు ప్రసాద్ కి. రెండు సంవత్సరాల ఆరు నెలలు గణేష్ కి నియమించారు అయితే వీరిద్దరూ ఐదు సంవత్సరాలు కలిపి చేస్తామని ఎమ్మెల్యే కి చెప్పగా మీరు ఏ సమస్య లేకుండా చేసుకోవాలని అన్నారు నీటి సంఘం అధ్యక్షులుగా నియమించిన సందర్భముగా జనసేన నాయకులుచెలం శెట్టి రమేష్ జనసేన గ్రామ అధ్యక్షులు కన్నాజి చిన్ని వీరిద్దరికీ అభినందనలు తెలియజేశారు నీటి సంఘం అధ్యక్షులుగా నియమించిన సందర్భముగా పచ్చమట్ల ధర్మరాజుకు ప్రసాద్ గణేష్ ఇద్దరూ ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు

## పితానిని కలిసిన పెనుగొండ తాసిల్దార్



పెనుమంట్ర–ప్రభాతవార్త : పెనుగొండ తాసిల్దార్ కొత్తగా నియామకమైన జి అనిత కుమారి మాజీ మంత్రి, ఆచంట నియోజవర్గ శాసనసభ్యులు పితాని సత్యనారాయణను ఆయన స్వగృహం కొమ్ముచిక్కాలలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అదేవిధంగా పెనుమంట్ర నూతన తాసిల్దార్ గా వై రవికుమార్ నియామకం అయ్యారు. ఈయన విధులలో చేరాల్సి ఉంది.

## న్యాయ శాఖ సిబ్బంది నూతన కార్యవర్గం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం తాలూకా న్యాయ శాఖ సిబ్బంది నూతన కార్యవర్గం శనివారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఎన్నికల అధికారిగా కోర్టు సూపరింటెండెంట్ వైఎల్ఎన్.మూర్తి వ్యవహరించారు. అధ్యక్షుడిగా ఎ.సతీష్‌బాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కే. ఏసుపాదం, కోశాధికారిగి జి.మధుసూదనరావు, ఉపాధ్యక్షుడిగా టి.రవిరత్నకుమారి, సంయుక్త కార్యదర్శులుగా ఎం.విజయకుమారి, సీహెచ్.రత్నకుమారి, లేడీస్ రిప్రజెంటేటివ్‌లుగా సీహెచ్.గౌతమి అపూర్వ, కేవీవీ.లక్ష్మి, ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్లుగా పి.రాజారావు, కే.శ్రీదేవి, హానరరీ, ప్రెసిడెంట్‌గా కే.లలిత కుమారిలు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని సివిల్ జడ్జి సీహెచ్. కిషోర్‌కుమార్, జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కేఎస్ఆర్. తేజస్వి అభినందించారు. నూతన కార్యవర్గ పదవీ కాలం ఏడాది పాటు ఉంటుందని ఎన్నికల అధికారి వైఎల్ఎన్. మూర్తి ప్రకటించారు.

## నియోజకవర్గ ఎంఈఓ లతో సమీక్షించిన ఎమ్మెల్యే



నిడమర్రు ప్రభాతవార్త 2 : ఉంగుటూరు మండలం( నిడమర్రు ) ఉంగుటూరు నియోజకవర్గం ఏం మ్మెల్యే క్యాంపు కార్యాలయం. నందు ఉంగుటూరు నియోజకవర్గం ఎం మ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మరియు ఉంగుటూరు నియోజకవర్గంలో ఉన్న ఉంగుటూరు. భీమడోలు గణపవరం నిడమర్రు నాలుగు మండలాల ఏం ఇ ఓల్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు నియోజకవర్గం పరిధిలో ఉన్న పాఠశాలలకి సంబంధించిన పలు సమస్యలనుఎం మ్మెల్యే కి దృష్టికి తీసుకురాగ, ఎమ్మెల్యే స్పందిస్తూ శాఖ యొక్క సంబంధిత సమస్యలను విద్య శాఖ మంత్రి వర్యులు దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఎం మ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టను భర్తీ చేసి విద్యార్థిని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారికి నాణ్యమైన విద్యను అందించటంతో పాటు,తగిన వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అదేశించారు. అందుకు అన్ని విధాలుగా తమ సహకారం ఉంటుందని అన్నారు. ఈ మేరకు ఎం మ్మెల్యే విద్యార్థులకు అందించే ఆహారం యొక్క నాణ్యతపై, భోజన పథకం అమలు అయ్యే విధానం పై అధికారులను ఆరా తీశారు.విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం పెట్టాలని అదేశించారు.

### నేడు దత్తాశ్రమంలో ఉచిత వైద్య శిబిరం

కైకలూరు ఆగస్ట్ 3 (ప్రభాతవార్త) :మండలంలోని లోకుమూడి గరువు దత్తాశ్రమంలో నేడు అనగా ఆదివారం వాకర్స్ అసోసియేషన్, దత్తాశ్రమం వారి సంయుక్త ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆశ్రమ నిర్వహణ కమిటీ గురజాడ ఉదయ శంకర్ తెలిపారు. విజయవాడ టాప్ స్టార్స్ హాస్పిటల్స్ వారిచే "మెగా హెల్త్ క్యాంప్" 'ఉచిత వైద్య శిబిరం' ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. శిబిరంలో అధునాతన పరికరాలతో షుగర్, బీపీ, రక్తపరీక్షలే కాకుండా ఈసిజి, ఏకో పరికరాలతో గుండె పరీక్షలు మరి ఇతర పరీక్షలు రూ.2000/- విలువగల వైద్య పరీక్షలు పూర్తిగా ఉచితంగా చేస్తారన్నారు.కావున ఈ వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి, సకాలంలో మందులు వాడటం వలన మన ఆరోగ్యాన్ని కాపాడుకునే అవకాశం ఉందన్నారు.

## కైకలూరులో ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆకస్మిక తనిఖీలు





కైకలూరు ఆగస్ట్ 3 (ప్రభాతవార్త) :ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ కైకలూరు టౌన్,రూరల్ పోలీస్ స్టేషన్ లను శనివారం ఆకస్మిక తనిఖీలు చేశారు.ముందుగా కైకలూరు టౌన్, రూరల్, మండవల్లి,కలిదిండి పోలీస్ స్టేషన్ ల వారిగా రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కైకలూరు సర్కిల్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కేసులు మరియు ఎటువంటి సమస్యలు ఉన్నాయో తెలుసుకునేందుకే తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు. గంజాయి అక్రమ రవాణా పై 100 డేస్ యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నామని, ఇప్పటికే కైకలూరులో నలుగురిని అరెస్ట్ చేయడం జరిగిందని, జైలుకు పంపించినట్లు తెలిపారు. గంజాయి అనేది ఆట కాదని దానికి యువత దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. గంజాయి వలన జరిగే నష్టాలపై పాఠశాలల్లో, కాలేజీలో మా సిబ్బందితో అవగాహన సదస్సు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. గంజాయి ఎవరైనా అమ్మిన కొనుగోలు చేసిన సమాచారం ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఎస్పి చెప్పారు. అదేవిధంగా ఎవరైనా యువత గంజాయికి అలవాటు పడితే తల్లిదండ్రులు చెప్పినా మాట వినకపోతే మా దృష్టికి తీసుకొస్తే స్టేషన్లో కౌన్సిలింగ్ ఇస్తామని వివరించారు. గంజాయిని అరికట్టాలంటే సమిష్టి కృషి అవసరమన్నారు. అనంతరం పలుకేసుల వివరాలను రూరల్ సిఐ కృష్ణ కుమార్, కైకలూరు రూరల్ ఎసై టి రామకృష్ణ, మండవల్లి ఎస్ఐలను అడిగి తెలుసుకున్నారు.

## పేకాట రాయుళ్లు ముగ్గురు అరెస్ట్.

అత్తిలి – ఆగష్టు 3( ప్రభాత వార్త ): అత్తిలి మండలం పాలూరు ముసలమ్మ గుడివద్ద పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఏ ఎస్ ఐ పి. సత్యనారాయణ తెలిపారు. నిందితులనుండి తొమ్మిది వేలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిని తణుకు కోర్ట్ లో హాజరుపరచ నున్నట్లు ఏ ఎస్ ఐ తెలిపారు.

## కాపు సంఘం ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

జీలుగుమిల్లి–ప్రభాతవార్త : పెదవాగు ప్రాజెక్టు వల్ల ముంపునకు గురై సర్వం కోల్పోయిన వేలేరుపాడు మండలం కమ్మరిగూడెం, అల్లూరి నగర్ గిరిజనులకు అఖిలభారత కాపు సంఘం పోలవరం నియోజకవర్గ కన్వీనర్ సూరే శ్రీనివాసరావు, మండల కన్వీనర్ వీరభత్తుల ధనుంజయ, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ ఆధ్వర్యంలో 250 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ కాపు సంఘం ఆధ్వర్యంలో కమ్మరిగూడెం, అల్లూరి నగర్ గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేయడం హర్షణీయం అని కొనియాడారు. ఈ రెండు గ్రామాలు ప్రజలు పెదవాగు ప్రాజెక్టు వరద వల్ల ఎంతో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కాపు సంఘాన్ని ఆదర్శంగా తీసుకొని మానవతవాదులు ముందుకు వచ్చి ప్రాజెక్ట్ వరద బాధితులకు బాసటగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో



వేలేరుపాడు మండల జనసేన అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ, టిడిపి, జనసేన నాయకులు సంజయ్, అశోక్, పారేపల్లి స్వామి, తులసీరామ్, లక్ష్మణరావు, మంగిశెట్టి గూడెం టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ బ్రోచర్ ను ఆవిష్కరించిన కలెక్టర్ నాగరాణి

భీమవరం ఆగష్టు 3 ప్రభతవార్త :మన భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర ప్రపంచంలోనే గుర్తింపు పొందిందని, సమర యోధుల చరిత్ర అజరామమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో నిర్వహించబోతున్న స్వాతంత్ర్య దినోత్సవ పక్షోత్సవాల బ్రోచర్ ను జిల్లా కలెక్టర్ నాగరాణి ఆవిష్కరించి మాట్లాడారు. అటువంటి అమర వీరుల చరిత్రను భావితరాలకు తెలియజేయడానికి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పక్షోత్సవాలుగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పక్షోత్సవ కమిటీ కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఈనెల 4 నుంచి 17వ తేదీ క్విట్ ఇండియా దినోత్సవం వరకు ఆయా కళాశాల, పాఠశాలలో గ్రామాల్లో పట్టణాల్లో నిర్వహిస్తామని, విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. కంతేటీ వెంకటరాజు మాట్లాడుతూ 17వ తేదీన ముగింపు వేడుకలను నిర్వహిస్తామని, గెలుపొందిన వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలను అందిస్తామని తెలిపారు. 4న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం క్విట్ ఇండియా స్థూపం గార్డెనింగ్ చేయడానికి అనుమతి కోరగా జిల్లా కలెక్టర్ నాగరాణి స్పందించి అధికారులకు ఆదేశించారు. భారతమాత సుబ్బారావు రూపొందిన జ్ఞాపిక, ఆయన రచించిన తాపీ చెక్కిన శిల్పం గ్రంథాన్ని జిల్లా కలెక్టర్ కు అందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ, వడ్డీ సుబ్బారావు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలి, ఎమ్మెల్యే చిర్రి

జీలుగుమిల్లి–ప్రభాతవార్త : విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకం ద్వారా పాఠ్య పుస్తకాలు, వ్రాత పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నాణ్యమైన విద్యకు కట్టుబడి ఉందన్నారు. విద్యార్థులు పాఠ్య పుస్తకాలు సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అదే విధంగా అధ్యాపకులు చెప్పిన కళాశాల సమస్యలను పరిష్కరిస్తానన్నారు. అనంతరం ఆయన నిర్మాణం ఆగిపోయిన మినీ స్టేడియం భవనాన్ని పరిశీలించి, తిరిగి నిర్మాణం జరిగేలా చర్యలు చేపడతానన్నార్ను. కళాశాల విద్యార్థుల రాకపోకల కోసం ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో



జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సాయి, మండల భాజపా అధ్యక్షులు కొండపల్లి ప్రసాద్, ఆ పార్టీ జిల్లా కార్యదర్శి చాత్రాతి ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ బొరగం సతీష్ కుమార్, అధ్యాపకులు డి ఈ ప్రసన్నకుమార్, ఆంజనేయులు, బంగారు బాబు రాజేష్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కలిసిపూడి లో మానవత ఆధ్వర్యంలో ప్రపంచ అవయవ దానం అవగాహన దినోత్సవం

ఉండి ఆగస్టు 3 . ప్రభాతవార్త .ప్రపంచ అవయవ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కలిసిపూడి ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు అవయవ దానంపై అవగాహన కలిపించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయుని ముదునూరి సుధారాణి అధ్యక్షత వాహించారు. సంస్థ అధ్యక్ష కార్యదర్శులు పెన్మెత్స రామకృష్ణంరాజు, గాదిరాజు రంగరాజు మాట్లాడుతూ అవయవ దానం పై చాలా మందికి అవగాహన లేదు అన్నారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు దీనిపై విస్తృతం గా అవగాహన కలిపించాలన్నారు.విద్యార్థి దశ నుంచే ఈ కార్యక్రమం చేస్తే మంచిదని తెలిపారు. ఈ కార్యక్రమం లో



కో చైర్మెన్ దంగేటి రామలింగేశ్వర రావు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మానవత ఆత్మీయ సహకారం

పెనుమంట్ర, ఆగస్టు–03, ప్రభాతవార్త: మానవత మండల శాఖ ఆత్మీయ సహకార కమిటీ సభ్యులు, మార్టేరు వార్డ్ సభ్యులు కీ. శే. కర్రి జోగి జోగి రెడ్డి (51) ఆకస్మిక మృతికి, మరియు స్థానిక దుర్గా ఫ్లెక్సీ అధినేత మాతృమూర్తి కీశే బర్రె మల్లీశ్వరి (75) ఆకస్మిక మృతికి వారి కుటుంబ సభ్యులకు ఆత్మీయ సహకారం అందించారు. ఈ సందర్భంగా శనివారం జరిగిన వేర్వేరు సంతాప సభల్లో ఆత్మీయ సహకార కమిటీ మండల చైర్మన్ చిర్ల శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మృతుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కడలి సుబ్రహ్మణ్యం, కో–చైర్మన్ పడాల జగన్నాథ రెడ్డి, రీజినల్ చైర్మన్ బాణాల శ్రీనివాసరావు, ఈసీ హెల్త్ పడాల రామచంద్ర రెడ్డి, జిల్లా సమన్వయ కమిటీ కన్వీనర్ కొత్త



సత్యనారాయణ మూర్తి, కమిటీ సభ్యులు చిర్ల సూర్యనారాయణ రెడ్డి, మానవత సభ్యులు ఆకెటి వెంకట్రావు, మానవత డ్రైవర్ గుబ్బల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వర్గీకరణ చారిత్రాత్మక విజయం

కొయ్యలగూడెం ప్రభాతవార్త ఆగస్టు 3:30 సంవత్సరాలు సుదీర్ఘంగా చేసిన పోరాట ఫలితమే ఎస్సీ,ఎస్టీ, ఏబిసిడి వర్గీకరణ అమలు కావడమే అని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. మండలంలో పొంగుటూరు గ్రామంలో ఎస్సీ కాలనీలో ఉన్న, జగజీవన్ రామ్ విగ్రహానికి దళితులంతా కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్రపటంతో ఊరంతా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఎంతోమంది ఎమ్మార్పీఎస్ నాయకుల ప్రాణ త్యాగాలు, పాదయాత్రలు, వారి పోరాటాల ఫలితంగా ఎస్సీ ఎస్టీ ఏబిసిడి వర్గీకరణ సుప్రీంకోర్టు ద్వారా అమలు చేసుకోవడానికి సాధ్యమైందని, వర్గీకరణ అమలుతో ఎస్సీ ఎస్టీ కులాల్లో ఉన్న ఉప కులాల వారి అందరికీ



కూడా లబ్ధి చేకూరుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తంకట. రమేష్, నైనవరపు. గోపి, శ్యామల రావు,యువకులు,ఎస్సీ కాలనీ దళితులంతా పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు బహుకరణ

కొయ్యలగూడెం ప్రభాతవార్త ఆగస్టు 3: పేదరికని పోగొట్టి ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే ఒక విద్య తోనే చేయగలం. కుటుంబంలో ఒకరు ఉన్నత స్థాయిలో ఉంటే మిగతావారు భవిష్యత్తు ఆనందదాయకంగా ఉంటుంది. అని శ్రీ వాసవి ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో కన్నాపురం ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల లో చదువుకుంటున్నటువంటి 40 మంది విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పెన్సిల్లు బహుకరించారు. ఈ సందర్భంగా సేవా సంఘం సభ్యులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల మధ్య తరగతి అయినటువంటి పేద విద్యార్థులకు శనివారం పుస్తకాలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు. చదువుకోవాలని ఆశ ఉన్నప్పటికీ ఆర్థిక స్తోమత సహకరించని పేద విద్యార్థులకు




సేవా సంఘం ఎప్పుడూ తోడుగా ఉంటుందని చెప్పారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు శ్రీ వాసవి ఆర్యవైశ్య సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఉండి తాసిల్దారుగా కె. నాగార్జున.

ఉండి. ఆగస్టు3. ప్రభాతవార్త :ఉండి తాసిల్దారుగా కే. నాగార్జున పదవి బాధ్యతలు శనివారం చేపట్టారు. కార్యాలయ సిబ్బంది నాగార్జునకు సాదర స్వాగతం పలికారు. బాధ్యతలు చేపట్టిన నాగార్జున మాట్లాడుతూ బాధ్యతాయుతంగా విధి నిర్వహణ చేయటమే కాకుండా రైతాంగానికి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ రెవెన్యూ కు సంబంధించిన సమస్యలు పరిష్కారం చేయటానికి నిరంతరం అందుబాటులో ఉంటానన్నారు. సిబ్బంది సహాయ సహకారంతో రికార్డులను, సక్రమంగా నిర్వహించడమే కాకుండా పన్నులు వసూళ్ల కూడా తనదైన ముద్ర వేస్తానని తెలిపారు.



## విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు అందచేత.

అత్తిలి – ఆగష్టు 3 ( ప్రభాత వార్త ):అత్తిలి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లోని 273 మంది విద్యార్థిని లకు జనసేన మండల అధ్యక్షులు దాసం ప్రసాద్ ఆర్థిక సహాయం తో తణుకు డిపో వారు ఉచిత బస్సు పాస్ లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయిని గుడిమెట్ల విజయలక్ష్మి, డిపో ఉద్యోగులు ములగాల వెంకటరత్నం, కిలిమి శ్రీనివాసరావు, జనసేన నాయకులు దిరిశాల వెంకట్, సత్తి బోసు, గంటా సత్యనారాయణ, తిరుపతి గణేష్ పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్ తో లైన్ మెన్ మృతి



పెనుమంట్ర, ఆగస్టు–03, ప్రభాతవార్త: విద్యుత్తు షాక్ తగిలి లైన్ మెన్ మృతి చెందిన సంఘటన ఆచంట మండలం భీమలాపురంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామ పరిధిలో లైన్ మెన్ యాళ్ళ రాజు పవర్ సప్లైలో లోపం వల్ల మరమ్మత్తుల చేయడానికి కరెంటు స్తంభం ఎక్కి రిపేర్ చేస్తున్నాడు. దీంతో కరెంట్ షాక్ తగిలి పైనుండి సిమెంట్ రోడ్డు మీద పడిపోవడంతో లైన్మెన్ రాజు దుర్మరణం పాలయ్యారు.

## కేరళకు పెనుగొండ ప్రజల విరాళం




పెనుమంట్ర, ఆగస్టు–03, ప్రభాతవార్త : జల ప్రళయం సృష్టించిన కేరళ రాష్ట్రంలో వందలాది మంది చనిపోవడంతో ఆ రాష్ట్రానికి పెనుగొండ మండల కేంద్రంలో ప్రజలు తమకు తోచిన విధంగా విరాళాలు అందించారు. మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేత కే గోపాలన్ మెయిన్ రోడ్ లో జోలి పట్టి సహాయం కోసం అభ్యర్థించారు. పలువురు స్వచ్ఛందంగా విరాళాలు రూ.5510/- అందించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ మండల కార్యదర్శి ఎస్ వెంకటేశ్వరరావు, షేక్ పాదుషా, కడిమి పెళ్ళికొడుకు, నాగిశెట్టి గంగారావు, మాదాసు నాగేశ్వరరావు, శీలం యేసు, తోట నాగేశ్వరరావు నీలాపు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ తీర్పుపై టీడీపీ నాయకుల హర్షం



**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పును తెలుగుదేశం పార్టీ చింతలపూడి నియోజకవర్గ సీనియర్ నాయకుడు మండల లక్ష్మణరావు,ఏపీ ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గొల్లమందల శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక మండల లక్ష్మణరావు ఇంటి వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండవ లక్ష్మణరావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎస్సీ వర్గీకరణకు ఊపిరి పోసింది అప్పటి ముఖ్యమంత్రి ఇప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని అన్నారు. ఆయన తీసుకున్న చొరవ వల్లే నేడు వర్గీకరణ సాధ్యమైందన్నారు. అన్ని సామాజిక వర్గాల అభివృద్ధే చంద్రబాబు నాయుడు ధ్యేయమన్నారు. గొల్లమందల శ్రీనివాసరావు మాట్లాడుతూ 30 సంవత్సరాల పోరాట ఫలితంగా నేడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నెరవేరడం సంతోషంగా ఉందన్నారు. చంద్రబాబు నాయుడు హయంలోనే మాదిగలకు డప్పు కళాకారుల పింఛన్లు మంజూరు చేశారన్నారు.మాదిగలంతా ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఎల్లప్పుడూ గుర్తు చేసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎడ్లపల్లి కొండ, ఏపీ ఎమ్మార్పీఎస్,తెలుగుదేశం నాయకుడు లాగు ప్రకాష్ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి సాయం అందజేత



**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం మండలం పట్టెన్న పాలెం గ్రామంలో చిలంతరావు కృష్ణ కామెర్లతో చనిపోవటం జరిగింది.వారిది నిరు పేద కుటుంబం.వారి కుటుంబం నకు జంగారెడ్డి గూడెం మానవతా సంస్థ తరపున 25 కేజీల బియ్యం,రూ.2,000/– ల కిరాణా సరుకులు, మానవతా సంస్థ ఉపాధ్యక్షులు అల్లూరి రామకృష్ణ గారు రూ.500/– లు ఆత్మీయ సహకారం అందించారు. మానవతా మండల చైర్మన్ ఆకుల ధర్మరాజు, ఉపాధ్యక్షులు అల్లూరి రామకృష్ణ, ఎలికే ప్రసాద్,ఆర్.రమేష్, ఆకుల సురేష్,రాకేష్,మరియు ఏం.కృష్ణ పాల్గొన్నారు.

## సామాజికవేత్త నాటకశాల వెంకట్రాజు విద్యార్థికి ఆర్థిక సాయం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ప్రముఖ సామాజికవేత్త నాటకశాల వెంకట్రాజు ఇంజనీరింగ్ విద్యార్థి చల్లగొల్ల ఓంకార్కు విద్య నిమిత్తం రూ.5లక్షలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. స్థానిక ఎంబీ సోషల్ క్లబ్లో శనివారం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా సోషల్ క్లబ్ మాజీ అధ్యక్షుడు మల్లాది సీతారామారావు (ఎంఎస్ఆర్) పాల్గొన్నారు. సమావేశానికి క్లబ్ అధ్యక్షుడు ఇళ్ల సోమేశ్వరరావు (చంటి) అధ్యక్షత వహించారు. దాత నాటకశాల వెంకట్రాజు మాట్లాడుతూ గుంటూరులోని ఒక ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థి ఓంకార్కు ఫ్రీ సీటు వచ్చినా, హాస్టల్ ఫీజు కట్టలేకపోవడంతో అతను పడుతున్న ఇబ్బందులకు



జర్నలిస్ట్ బాలు ద్వారా తెలుసుకొని అతని చదువు పూర్తయ్యే వరకు రూ.5లక్షలు ఆర్థిక సహాయం అందిస్తున్నానని తెలిపారు.

## విద్యాశాఖపై సమీక్షా సమావేశం

ఏలూరు సిటీ, ప్రభాతవార్త : ఏలూరు జిల్లా పరిషత్ క్యాంపు కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి పద్మశ్రీ ప్రసాద్ అధ్యక్షతన విద్య శాఖ పై జరిగిన సమీక్షా సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి అబ్రహం, జడ్పీ సీఈవో సుబ్బారావు, డిప్యూటీ సీఈఓ ఎస్ నిర్మల జ్యోతి పాల్గొన్న ఈ సమావేశంలో ఈ విద్య సంవత్సరంలో విద్యార్థులు అందరూ క్రమం తప్పకుండ పాఠశాలలకు నూటికి నూరు సెతం హాజరయ్యేలా చర్యలు తీసుకునే విధంగా ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఒక ప్రణాళిక ప్రకారం వెళ్లాలని, గడచిన విద్యా సంవత్సరంలో జిల్లా పరిషత్ ద్వారా పదవ తరగతి విద్యార్థులకి సులువుగా అర్థవంతంగా తయారుజెయబడిన విజయకేతనం పుస్తక పఠనంతో వెనుకబడిన విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారని జడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ పేర్కొన్నారు. అలాగే ఈ విద్యార్థులు సంవత్సరంలో బడి మానివేసిన వారిని తిరిగి పాఠశాలలో పునఃప్రవేశం చేసేవిధంగా ఉపాధ్యాయులు, ఉద్యోగులు అందరూ వారి తల్లిదండ్రులకు నచ్చచెప్పి చదువు యొక్క గొప్పతనాన్ని తెలిపి విద్యార్థులను పాఠశాలకు వచ్చేలా



ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో మధ్యాహ్నం భోజన పథకంలో రోజు వారి మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనాన్ని సక్రమంగా అందించాలన్నారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రతి విద్యార్థికి వారి వారి పాఠశాలల ద్వారా పాఠ్యపుస్తకలు అందినవా లేదా అనేది సరిచూచి పాఠ్యపుస్తకాలు కొరత లేకుండా చూడాలని తెలిపారు.

## బిడ్డకు తల్లిపాలు ఔషధంలా పనిచేస్తాయి.

అత్తిలి – ఆగష్టు 3 ( ప్రభాత వార్త ): బిడ్డ కు తల్లి పాలు ఔషధం లా పనిచేస్తాయని ఐసిడిఎస్ ఉరదళ్లపాలెం అంగన్వాడీ కార్యకర్త సి హెచ్ ఆర్ కే కుమారి అన్నారు . తల్లి పాల వారోత్సవాలు సందర్భంగా గ్రామం లోతల్లులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లి పాల వల్ల తల్లులు ఆరోగ్యం గా ఉండటం తో పాటు పిల్లలలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కార్యకర్తలు ఎం. వెంకట లక్ష్మి , జి. నాగ జ్యోతి ,మహిళా సంరక్షణ అధికారి కె . జానకి దేవి , ఏఎన్ ఎం. కె. ఆర్. స్వరూప , శాంతా రాజు , డి. సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.



## మిషన్ శక్తి–100 రోజులు కార్యక్రమం

పోదూరు, ఆగస్టు–03, ప్రభాతవార్త: మండలంలోని కవిటం పెంకుళ్లపాలెంలో మిషన్ శక్తి–100 రోజుల కార్యక్రమం, వేడంగి పంచాయతీ కుమ్మరిపాలెం అంగన్వాడి కేంద్రం–41 నందు, తల్లిపాలు వారోత్సవాల గురించి కిశోర బాలికలకు, బాలింతలకు, గర్భిణీలకు అవగాహన కల్పించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ హేమ తులసి శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మహిళా చట్టాలు, మహిళలపై జరిగే లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, అత్యాచారాలు, తల్లిపాలు ప్రాముఖ్యత, తల్లిపాలు ఇవ్వకపోతే జరిగే అనర్థాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ మేరీ గ్రేస్, ఎం.ఎల్. హెచ్. పి ఝాన్సీ, కె.వి దీప్తి, ఎం పి హెచ్ ఏ అమ్మిరాజు, అంగన్వాడీ టీచర్స్ సి.హెచ్ సునీత, కె. ఝాన్సీ,



అంగన్వాడీ కార్యకర్త సీతామహాలక్ష్మి, ఎం.ఎస్ కె. శైలజ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు

కొయ్యలగూడెం ప్రభాతవార్త ఆగస్టు 3: విద్యార్థినీ విద్యార్థులలో దృష్టి లోపాన్ని గుర్తించి వారికి ఉచితముగా జిల్లా అందత్వ సంస్థ ద్వారా కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం జరుగుతుందని కుంతలగూడెం ఎంపీ యూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రాయపూడి.వెంకటరమణ పేర్కొన్నారు. శనివారం పాఠశాలలోని58 మంది విద్యార్థిని,విద్యార్థులకు కొయ్యలగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కంటి వైద్యులు సిహెచ్. చక్రవర్తి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు నెల నుండి నవంబర్ నెల వరకు, మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 10 నుండి 15 సంవత్సరాల లోపు ఉన్న విద్యార్థిని విద్యార్థులకు,కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ



కార్యక్రమంలో సూపర్వైజర్ మంగారావు, ఆరోగ్య సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిబంధనలకు అనుగుణంగా యాజమాన్య కమిటీ ఎన్నికలు నిర్వహించాలి: ఎంఈఓ రవీంద్ర

కాళ్ల ఆగష్టు 3(ప్రభాతవార్త) : పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ప్రతి పాఠశాల యందు నిబంధనలు అనుగుణంగా నిర్వహించాలని ఎం.ఈ.ఓ. ఏ. రవీంద్ర తెలిపారు. స్థానిక మండల వనరులకేంద్రంలో నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల సమావేశానికి అధ్యక్షత వహించిన మండల విద్యాశాఖ అధికారి రవీంద్ర మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీన యాజమాన్య కమిటీ ఎన్నిక నిర్వహించాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలు విధిగా పాటించాలన్నారు. ఎంఈఓ 2 వేంద్ర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు పాఠ్య ప్రణాళిక, డైరీ తప్పనిసరిగా వ్రాయాలన్నారు. వర్క్ బుక్కులు దిద్దేటప్పుడు తప్పులను సరిచేసి ఏ రోజున చూసినది ఆ తేదీని సంతకం చేసి తేదీ నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఈవేళ పదవి ఇటీవల పదవి విరమణ చేసిన ఎంఈఓ 2 పి కనకరాజును ఘనంగా సన్మానించారు. పదవి బాధ్యతలు చేపట్టిన ఎంఈఓ 2 వెంకటేశ్వరరావు ఘనంగా సత్కరించారు.



కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# మేకప్ రిమూవర్‌గా..

పెళ్లిళ్లు, పార్టీలు అంటూ మేకప్‌ను వేసుకుంటాం. మరి దాన్ని తొలగించ డానికి టిష్యూని వాడి పైపైన తొలగిస్తాం. లేదంటే అలానే నిద్రపోతుంటాం. ఇలా చేయడంవల్ల మొటిమలు చర్మాన్ని పాడుచేస్తాయి. వీటిని దూరం చేయాలంటే..



- తేనె సహజమైన మేకప్ రిమూవర్‌గా పని చేస్తుంది. చర్మాన్ని కాంతిమంతంగా చేస్తుంది. రెండు స్పూన్ల తేనె తీసుకుని దానిలో కాటన్ బాల్‌ను ముంచి ముఖంపై ఐదు నిమిషాలు మృదువుగా మసాజ్ చేసి ఆపై గోరువెచ్చని నీటితో శుభ్రం చేస్తే మరి.
- పచ్చిపాలల్లో విటమిన్లు, ప్రొటీన్లు చర్మాన్ని ఆరోగనయంగా ఉంచడమే కాదు, మేకప్‌నూ తొలగిస్తాయి. పాలల్లో కాటన్ బాల్ ముంచి పది నిమిషాలు పాటు మర్దన చేసి ఆపై నీటితో శుభ్రం చేయాలి. పాలు సహజ మాయిశ్చరైజర్‌లా పనిచేసి మెరుపును అందిస్తాయి.
- ముఖానికి ఆవిరి పట్టి కూడా మేకప్‌ను సులభంగా తొలగించవచ్చు. పదినిమిషాలు ఆవిరిపట్టి.. తరవాత కాటన్ క్లాత్‌తో ముఖం తుడుచుకుంటే చాలు. చెమటతో పాటు మురికి పోతుంది. మొటిమలు రాకుండా ఉంటాయి.
- . దోసకాయ రసం.. ఉబ్బిన కళ్లకు ఉపశమనాన్ని అందించడమే కాదు, సహజ మేకప్ రిమూవర్‌గానూ ఉపయోగపడుతుంది. దీనిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు మొటిమల నుంచి కాపాడటంతో పాటు సహజ క్లెన్సర్‌గా పని చేస్తాయి. దోసకాయ రసంలో కాటన్ బాల్ ముంచి చర్మంపై రాసుకోవాలి. తరవాత నీటితో శుభ్రం చేసుకుంటే సరి. □

# పిల్లల్లో చెవి ఇన్ఫెక్షనా?

పసి తనంలో పిల్లలకు అప్పు డప్పుడూ చెవి ఇన్ఫెక్షన్లు వస్తుంటాయి. అవి సాధారణమే అని తేలిగ్గా తీసుకుంటున్నారా.. కానీ అవి పిల్లల్లో భాషా నైపుణ్యాలు కొరవడేలా చేస్తాయని మీకు తెలుసా! పసి పిల్లలు ముఖ్యంగా మూడేళ్లలోపు వారిలో తరచూ చెవి ఇన్ఫెక్షన్లు వస్తుంటే.. వాటిని తేలిగానతీసుకోవద్దని పరిశోధకులు చెబుతున్నారు. ఎందుకంటే అవి వారిలో తాత్కాలికంగా వినికిడి లోపించేలా చేసి, భాషా నైపుణ్యాలు మెరుగుపడకుండా చేస్తాయట.



5-10ఏళ్ల పిల్లలను పరిశీలించినప్పుడు వాళ్లలో మూడేళ్లలోపు ఎవరికైతే ఎక్కువ చెవి ఇన్ఫెక్షన్లు వచ్చాయో, వాళ్లలో పద ఉచ్చారణ సరిగా లేనట్లు గుర్తించారు. ఈ ఇన్ఫెక్షన్లు వారి కర్ణభేరిలో ఒక రకమైన ఫ్లూయిడ్ ఏర్పడేలా చేస్తాయట. ఇది శబ్దాలు వినపడకుండా అడ్డుకుంటుందట. అందుకే చెవి ఇన్ఫెక్షన్లు ప్రమాదకరమైనవనీ, గుర్తించిన వెంటనే చికిత్స చేయించాలనీ చెబుతున్నారు. □

# 'స్నేహానికన్న మిన్న లోకాన లేదురా'






స్నేహ బంధము ఎంత మధురము/ అది తరిగిపోదు చెరిగిపోదు జీవితాంతము అన్నారు ఓ సినీ మహాకవి. మరి నిజమే కదండీ స్నేహబంధం ఎంతో మధురాతి మధురంగా ఉంటుంది. జీవితకాలం అది మన వెన్నంటే ఉంటుంది. ఆ ఒక్క పదమే స్నేహం, ఆ పదం ఆనందాన్ని ఇస్తుంది. మండుటెండలో చల్లని ఐస్ క్రీమ్‌ని తింటున్నాను అనుభూతినిస్తుంది స్నేహం. నిర్వచనానికి అందని గొప్ప పదం. ఇంకా చంద్రుడి వెన్నెలలా చల్లదనాన్ని ఇస్తుంది. స్నేహమంటే ఓ నమ్మకం, ఓ ఆహ్లాదం. రెండు మనసులను కలిపే తీయని బంధం.

స్నేహం జీవితానికి ఓ గమ్యం చూపేది. స్నేహం స్నేహితునితో ఉంటే ప్రతి రోజు పండగే. కానీ దీనికి ప్రత్యేకంగా ఓ రోజు ఉంది. అదే అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం. ఈ స్నేహితుల రోజు వెనక ఓ పెద్ద కథే ఉంది. 1935 ఆగస్టు మొదటి శనివారం అమెరికా ప్రభుత్వం ఓ వ్యక్తిపై కాల్పులు జరిపింది. ఈ విషయం తెలిసి తట్టుకోలేక ఆ మరుసటి రోజు కాల్పుల్లో చనిపోయిన వ్యక్తి స్నేహితుడు ఆత్మహత్య చేసుకుంటాడు. దీనికి చలించిపోయిన అమెరికా ప్రభుత్వం ఆగస్టు నెలలో వచ్చే తొలి ఆదివారం స్నేహితుల దినోత్సవంగా ప్రకటించింది. ఈ విధంగా ఇది ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. హాల్‌మార్క్ కాల్స్ ఫౌండర్ జాయస్ హాల్ ఈ కార్డ్స్ కాన్సెప్ట్‌ని మొదటిసారిగా పరాగ్వేలో ప్రతిపాదించారు. 1958 నుంచి అధికంగా అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. 'దోస్త్ మేరా దోస్త్ తుమ్హే మేరీ జాన్/ వాస్తవంగా దోస్త్ నువ్వేరా నా ప్రాణం/ అన్నారు ఓ సినీ కవి అన్నారు. అవును కదండీ చిన్న-పెద్ద, ఆడ-మగ తేడా లేకుండా అందరినీ ఒకటిని చేస్తుంది. ఎక్కడ పుట్టారో, ఎక్కడ పెరిగారో తెలియదు. స్నేహమనే చిన్న బంధం వారిని 'నువ్వే నా ప్రాణం' అంటూ ఒకటిగా ఉంచుతుంది. ఇలా ఉన్న స్నేహితులంతా ఈ రోజున తమ స్నేహితులపై ఉన్న ప్రేమను వ్యక్తపరచడానికి తమ స్నేహితులతో ఆనందంగా డోలికల్లో తేలి ఆడతారు. ఈ సందర్భంగా పూలు, కార్డులు, మణికట్టు బ్యాండ్లు వంటివి ఇచ్చి పుచ్చుకుంటారు. అలాగే ఈ రోజు పార్టీలు చేసుకోవడం, విహారయాత్రలకు వెళ్లడం, బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడం వంటివి చేస్తారు. ఇలా విభిన్న సంస్కృతుల మధ్య ఐక్యత అవగాహన శాంతిని పెంపొందించేందుకు అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం ఎంతగానో ఉపయోగపడుతుంది. ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్న ఈ ప్రపంచంలో బంధాలను బలోపేతం చేసుకోవడానికి సంఘీభావం పెంపొందించు కోవడానికి ఈ రోజును ఘనంగా జరుపు కుంటారు. అమ్మ ఒడి వీడాక, నాన్న చెయ్యి వదిలాక దొరికే తోడు స్నేహితుడు. కష్టమైనా కన్నీళ్ళయినా పంచుకునేది ప్రియనేస్తమే అడుగున అండగా నిలిచే ఆత్మబంధు స్నేహితుడు. నిజమే కదండి స్నేహితుడు సంతోషాన్ని పంచుకుంటాడు. భావాలను పంచుకుంటాడు. గతాన్ని గుర్తు చేస్తాడు. వర్తమానాన్ని కళ్లకు కట్టినట్లు చూపిస్తాడు. అందుకే స్నేహానికి వున్న గొప్పతనం వర్ణించడం ఎవరితరం కాదు. స్నేహాన్ని స్వయంగా అనుభవిస్తే దానిలోని మాధుర్యం అర్థమవుతుంది. ఎవరి



మాటలు వింటే ఆనందం కలుగుతుందో, ఎవరు దూరమైతే కళ్ళల్లో నీళ్ల తిరుగుతాయో, ఎవరు పక్కన లేకుంటే తీరని వెల్తిగా ఉంటుందో, ఆ వ్యక్తే అసలు సిసలైన ఫ్రెండ్ అని చెప్పవచ్చు. ఒక్క మాటలో చెప్పాలంటే ఎలా బతకాలో, ఎంత అందంగా జీవించాలో స్నేహం నేర్పుతుంది. అందుకే ఓ మంచి మిత్రుడు మనతో ఉంటే లెక్కలేనంత సంపద మనతో ఉన్నంత ఆనందం కలుగుతుంది.



ప్రతి మనిషికి తన భావం స్వేచ్ఛగా వ్యక్తపరచుకోవడానికి ఓ మంచి స్నేహితుడు/ స్నేహితురాలు అవసరం. అలాంటి స్నేహాల్లో ఎలాంటి స్వార్థం ఉండకూడదు. ఒకరినొకరు మోసం చేసుకోకూడదు. ఒక స్నేహంలో పరస్పరం ఎన్నో నేర్చుకోవాలి. విభిన్న అభిప్రాయాలు కలిగి ఉన్నా ఒకరినొకరు గౌరవించుకుంటూ ముందుకు సాగాలి. ఇవే అసలైన స్నేహానికి నిర్వచనం. ఒక వ్యక్తి గుణగణాలను అతని ఎంచుకున్న స్నేహితుణ్ణి బట్టి నిర్ణయించగలం. నిజమైన స్నేహితుల మధ్య రహస్యాలు ఉండకూడదు. సమయానికి తగినట్లుగా తమ కష్టాలను ఒకరితో ఒకరు పంచుకోవాలి. స్నేహంలో సుఖాలు పంచాలి. దుఃఖాలు దూరమవ్వాలి. కష్ట సమయంలో కలత చెందిన మనసుకి శాంతికి కలిగించే దివ్య ఔషధం స్నేహం. అందుకే కవి గారు అంటారు స్నేహమేరా జీవితం/స్నేహమేరా నా శాశ్వతం అని. అవసరమైనప్పుడు సహకరించడానికి ఆప్త మిత్రులు ఉన్నారని భావన కష్టాలను దూరం చేస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఇద్దరు వ్యక్తుల మధ్య స్నేహం తెరిచిన పుస్తకం లాంటిది. ఈ సృష్టిలో నా అనే వారు బంధువులు లేని వారు ఉంటారేమో కానీ స్నేహితులు లేని వారు ఉండరు. అలాంటి స్నేహం ప్రకృతి వంటిది. అది ఆహ్లాదంతోపాటు హాయిని ఇస్తుంది. జీవనయాలలో స్నేహం శ్వాస వంటిది. అమ్మ ప్రేమ, స్నేహం ఈ రెండు ఎంతో పవిత్రమైనవి. ఈ పాట చూడండి. ఎంత మధురంగా అద్భుతంగా ఉందో ' ఫ్రెండ్షిప్పే తీయని పుష్పం/ఫ్రెండ్షిప్ దే గుండెల శ్వాసం/ ఫ్రెండ్షిప్పే ఎప్పుడు ఆనందం/ఏటికి ఒకటో రెండో పండగలేమో ఊరికి వస్తాయి/ కానీ చెలిమిలో మాత్రం రోజురోజుకీ సందడులు ఉంటాయి. ఇలా రెండు శరీరాలు ఒకటే ఆత్మ అనే కవుల కలాలతో 'స్నేహానికన్న మిన్న ఈ లోకాన లేదురా' అన్న మధుర గానాలతో స్నేహం నిత్య నూతనంగా ధ్రువతారలా, నిండు చందమామలా ఈ భూమ్యాకాశాలు ఉన్నంతవరకు వెలిగిపోవాలని కోరుకుంటూ.. ప్రియనేస్తాలందరికీ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు జేజేలు వందనాలు.

- పింగళి భాగ్యలక్ష్మి

# ఇంటర్వ్యూకు వెళ్తున్నారా!

**అమ్మాయలు ఎన్నో ఇంటర్వ్యూ వెళుతుంటారు. ఈ సారైనా ఉద్యోగాన్ని సంపాదించగలనో లేదో అని భయపడు తుంటారు. ఇటువంటప్పుడు జాబ్‌కు సంబంధించిన విషయాలతోపాటు బాడీ లాంగ్వేజ్‌లో పొరపాట్లుంటే సరిదిద్దుకొని వెళ్లడం మంచిది.**

- ఇంటర్వ్యూ చేస్తున్నవారికి ఎదురుగా ఒంటి కూర్చోవడం, కాలుపై కాలువేసుకొనో.. లేదా టేబుల్‌కు దూరంగా కుర్చీకి జారగిలపడటం వంటివి చేయకూడదు. ఇవన్నీ మీలో ఆత్మవిశ్వాసం తక్కువగా ఉన్నట్లు, ఉద్యోగం పట్ల ఉత్సాహం లేదన్నట్లుగా చూపిస్తాయి. ఈ కదలికలు అవతలివారి ఏకాగ్రతను దూరం చేస్తాయి. స్ట్రెయింగ్.. మీ గంభీరతను చాటుతూ ప్రొఫెషనలిజాన్ని చూపెడుతుంది.
- చేతులు కట్టుకొని కూర్చోవడం కూడా సరైనది కాదు. ఈ భంగిమ స్వీయరక్షణగా అనిపిస్తుంది. అలాగే మీరు చెప్పగలిగేది ఇకపై ఏదీ లేదనే సంకేతాన్ని అవతలివారికి ఇస్తుంది. అలాకాకుండా చేతులు రెండూ ఫ్రీగా ఉంచికూర్చోవడం మేలు. అప్పుడే ఎదుటివారు చెప్పేదానిపై మీ శ్రద్ధతోపాటు వారిపట్ల మీరు పాటిస్తున్న మర్యాద కనిపిస్తుంది.
- ముఖంపై పడిన జుట్టు సర్దుకోవడం, గోళ్లరంగు చూస్తూ.. కాళ్లూపడం, నిమిషానికొకసారి ముఖంపై చేతితో రుద్దు కోవడం వంటివి చేయకూడదు. దాన్ని మీ నిరాసక్తత లేదా భయంగా ఎదుటివారు భావిస్తారు. ఇంటర్వ్యూలో ఎటువంటి కదలికలను ప్రదర్శించకుండా అవసరమైనంత మనరకు జవాబు చెబుతూ, వారు చెప్పేది పూర్తిగా వినడంపై ఏకాగ్రత ఉంచితే మేలు. య్యఅడుగడుక్కీ చేతి వాచీ, గోడ గడియారం లేదా ఫోన్‌లో సమయం చూడటం మీ అసహనాన్ని ప్రదర్శిస్తుంది. ఆ ఇంటర్వ్యూపై మీకు ఆసక్తిలేదనే తప్పుడు సంకేతాన్నిస్తుంది. సమయం పూర్తవుతుందనే కంగారు మీకు ఉండి ఉండొచ్చు. అలాకాకుండా ఎదుటకూర్చుననవారు మీ కోసం కేటాయించిన సమయానికి మర్యాదనివ్వగలిగితే చాలు.
- బలపై ఉన్న పేపర్‌వెయిట్, పెన్ లేదా కీచెయిన్ వంటి వస్తువులను కదపడంవల్ల మీరు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నట్లు లేదా బోర్ ఫీలవుతున్నట్లు ఎదుటివారికి అనిపిస్తుంది. కాబట్టి సౌకర్యంగా కూర్చొని పూర్తిగా అవతలివారు అడిగే ప్రశ్నలమీదే దృష్టిని కేంద్రీకరించి ఆత్మ విశ్వాసంతో సమా ధానం చెప్పగలిగిన ప్పుడే మంచి ఫలితా లొస్తాయి. □

# పోషకాల చాట్

సాయంత్రం పూట అలా బయట కెళ్లినప్పుడు.. చాట్‌బండార్‌ని చూస్తే అప్రయత్నంగానే మన కాళ్లు బ్రేకులు వేసినట్టుగా ఆగిపోతాయి. భయ్యా ఏక్ ఆలూ చాట్ అనకుండా నోరుకట్టుకోవడం కష్టమే. చాట్ చేసే కిటుకు తెలిస్తే ఒక్క ఆలూచాట్ ఏంటి.. మటర్‌చాట్, కార్న్‌చాట్ ఇలా బోలెడు రకాల్ని అక్కడికంటే రుచిగా, శుచిగా ఇంట్లోనే చేసుకోవచ్చు. అందుకే వీటిపై ఓ లుక్కేసేయండి.

## చిలగడ దుంపతో..



**కావాల్సినవి :** చిలగడ దుంపలు- పావు కిలో, మిరియాల పొడి-పావు చెంచా, ఆమ్‌చూర్ పొడి- అర చెంచా, నిమ్మరసం-చెంచా, నల్ల ఉప్పు- తగినంత, జీలకర్ర పొడి- పావుచెంచా.

**తయారీ :** దుంపల్ని శుభ్రంగా కడిగి, కుక్కర్‌లో మూడు విజిల్స్ వచ్చేంతవరూ ఉడికించుకోవాలి. మూతవచ్చాక దుంపల పొట్టుతీసిసి, కావాల్సిన సైజుల్లో ముక్కలుగా తరిగి పెట్టుకోవాలి. వీటిపై నిమ్మరసం, మిరియాలపొడి, జీలకర్రపొడి, ఆమ్‌చూర్, ఉప్పు చల్లుకోవాలి. ఈ కాలంలో పోషకాలని అందించే చాట్ ఇది.

## ఫ్రూట్ చాట్ ..



**కావాల్సినవి :** అరటిపండు1, యాపిల్-1, పియర్-1, కమలా-1, స్ట్రాబెర్రీలు-నాలుగు, మిరియాలపొడి- పావుచెంచా, చాట్ మసాలా- అరచెంచా, ఉప్పు తగినంత, జీలకర్రపొడి- పావుచెంచా, పుదీనా ఆకులు-ఐదు, నిమ్మరసం-చెంచా,

**తయారీ :** ముందుగా పండ్లని కావాల్సిన సైజులో ముక్కలుగా చేసుకోవాలి. వీటికి మిరియాలపొడి, చాట్‌మసాలా, ఉప్పు, జీలకర్రపొడి, చిన్నగా తురుమిన పుదీనా ఆకులని చేర్చుకోవాలి. కలిపేటప్పుడు పండ్ల ముక్కలని మెత్తగా చేసేయొద్దు. ఆ తర్వాత నిమ్మరసం కలిపితే పండ్ల ముక్కలు రంగు మారకుండా ఉంటాయి.

## బఠానీలతో..



**కావాల్సినవి :** బఠానీలు- కప్పు, నీళ్ల-కప్పున్నర, దాల్చినచెక్క-చిన్నముక్క, బిర్యానీ ఆకు-1, అల్లంతురుము-చెంచా, ఇంగువ-చిటికెడు, ఉప్పు-తగినంత, పసుపు-పావుచెంచా, కారం-చెంచా, గరంమసాలా-చెంచా, జీలకర్ర పొడి-అరచెంచా, ఆమ్‌చూర్-అరచెంచా, ఉల్లిపాయ ముక్కలు-మూడు చెంచాలు, టొమాటో ముక్కలు-రెండు చెంచాలు, పచ్చి మర్చి-2 (సన్నగా తరిగి పెట్టుకోవాలి), కత్తిమీర తురుము-రెండు చెంచాలు, సన్నకారప్పూస- రెండు చెంచాలు, నిమ్మరసం- రెండు చెంచాలు, చాట్‌మసాలా-చెంచా.

తయారీ : బఠానీలు రాత్రే నానబెట్టుకోవాలి. కుక్కర్‌లో తగినన్ని నీళ్ల పోసుకుని బఠానీలు, బిర్యానీ ఆకు, ఇంగువ, అల్లం తురుము వేసి సన్నమంటపైన నాలుగు విజిల్స్ వచ్చేంతవరకూ ఉడికించుకవోఆలి. కుక్కర్ మూత తెరుచుకున్నాక పసుపు, కారం, గరంమసాలా, జీలకర్రపొడి, ఆమ్‌చూర్ వేసి బాగా కలిపి నీళ్ల ఇగిరేంతవరకూ ఉడికించుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఒక పాత్రలోకి తీసుకుని పైన నిమ్మరసం, ఉల్లిపాయ ముక్కలు టొమాటో ముక్కలు, కొత్తిమీర తురుము కారప్పూస, చాట్‌మసాలా, పచ్చిమర్చి ముక్కలు వేసుకుంటే చాట్ సిద్ధం.

## మొక్కజొన్న గింజలతో..



**కావాల్సినవి :** స్వీట్‌కార్న్-ఒకటిన్నర కప్పు, ఉల్లిపాయ ముక్కలు-రెండు చెంచాలు, సన్నగా తరిగిన టొమాటో ముక్కలు-నాలుగు చెంచాలు, పచ్చిమర్చి-1, కొత్తిమీర తురుము-రెండు చెంచాలు, చాట్‌మసాలా-అరచెంచా, జీలకర్రపొడి-పావు చెంచా, కారం-పావుచెంచా, నిమ్మరసం-చెంచా, ఉప్పు-పావు చెంచా, నూనె-చెంచా, సన్నకాప్పూస-నాలుగు చెంచాలు, దానిమ్మ గింజలు-రెండు చెంచాలు.

**తయారీ :** స్వీట్‌కార్న్ గింజల్ని కుక్కర్‌లో ఉడికించుకోవాఇ. లేదా కడాయిలో కాసింత బటర్ వేసి మెత్తగా అయ్యేంతవరకూ వేయించుకోవాలి. ఒక గిన్నెలోకి తీసుకుని వేడిగా ఉండగానే కారం, చాట్‌మసాలా, జీరాపొడి వేసికలపాలి. చల్లారాక ఉల్లిపాయ, టొమాటో ముక్కలు పచ్చిమర్చి, కొత్తిమీర తురుము, నిమ్మరసం వేసి కలపాలి. చివరిగా కారప్పూస, వేయించిన పల్లీలు, దానిమ్మ గింజలు చల్లుకొంటే చాట్ రెడీ.

## కాశీ చాట్..



**కావాల్సినవి :** నూనె- చెంచా, ఉల్లిపాయ-1, ఆలుగడ్డలు-రెండు, టొమాటోలు-నాలుగు, అల్లం-చిన్నముక్క, పచ్చిమర్చి-ఒకటి, పావ్‌బాజీ మసాలా-రెండు చెంచాలు, గరంమసాలా-చెంచా, జీలకర్రపొడి-చెంచా, కారం- చెంచా, చాట్‌మసాలా - చెంచా, నల్ల ఉప్పు-అరచెంచా, ఉప్పు-తగినంత, నిమ్మరసం-చెంచా, నమక్‌పారా-అరకప్పు, సన్నకారప్పూస-అరకప్పు, కొత్తిమీర తురుము-పావుకప్పు.

**తయారీ :** బంగాళాదుంపల్ని కుక్కర్‌లో ఉడికించుకుని నీళ్ల వార్చుకుని మెత్తగా చేసుకుని పక్కన పెట్టుకోవాలి. పొయ్యిమీద కడాయి పెట్టి.. నూనెపోసి వేడెక్కాక పచ్చిమిర్చి, ఉల్లిపాయముక్కల్ని దోరగా వేయించుకోవాలి. దీనిలో టొమాటో ముక్కలు కూడా వేసి బాగా మగ్గనివ్వాలి. ఆ తర్వాత

# యేసు మన స్నేహితుడు..



'తన స్నేహితుల కొరకు తన ప్రాణము పెట్టువాని కంటె ఎక్కువైన ప్రేమగల వాడెవడును లేదు. నేను మీ కాజ్ఞాపించువాటిని చేసిన యెడల, మీరు నా స్నేహితులై యుందురు' (యోహాను 15:13,14). నేడు 'స్నేహితుల దినోత్సవం'. యేసుప్రభువు మనల్ని తనస్నేహితులుగా చేసుకున్నాడు. ఆయన కూడా మనకు స్నేహితుడే. దేవాదిదేవుడు పాపంలో, చీకటిలో జీవిస్తున్న మానవుడిని తనకు స్నేహితులుగా చేసుకున్నాడు. స్నేహితుడి కోసం ప్రాణాలను అర్పించే గొప్ప స్నేహితుడు కంటే ఈలోకంలో ఎవరూ ఉండరు. పాపమనే బంధకాలతో అల్లాడుతూ, ఆరని అగ్నిరాజ్యమైన నరకం నుంచి తప్పించేందుకు ఆ ప్రభువు మనకోసం మరణించాడు. మనల్ని ఎంతగా ప్రేమిస్తున్నాడు అంటే తన ప్రాణం ఇచ్చేందుకు కూడా వెనుతీయనంతగా ఆప్యాయత, అనురాగంతో కూడిన ప్రేమతో ఆదరిస్తున్నాడు. స్నేహితులు కొంతకాలం కలిసిమెలిసి ఉంటారు. కష్టసుఖాల్లో తమకున్న పరిధిలో సాయం చేసు కుంటారు. మరణం వరకు తోడుగా ఉండేది కొద్దిమందే. వారు కూడా అరుదుగా ఉంటారు. యేసు ప్రభువు మనకు మరణం వరకూ తోడుగా ఉంటాడు. అంతే కాదు, మన ప్రతి అవసరంలోనూ, బాధల్లోనూ, అనారోగ్యంలోనూ, కష్టంలోనూ ఆదుకునే సహాయకుడిగా ఉంటాడు. ప్రభువు ప్రేమను వర్ణించేందుకు మాటలు చాలవు. సముద్రపు నీటి అంతటినీ సిరాచుక్కగా మార్చి, రాసినా ఇంకా రాయాల్సింది అనంతంగా ఉంటుంది. భాషకందని ప్రేమ, మనసును కదిలించే అనురాగం, హృదయమంతా నింపుకున్న దేవుడి ప్రేమ కోసం మనం జీవించాలి. ఆయన ప్రేమను తలపోసుకుంటూ, ప్రభువును నిత్యం ఆరాధించాలి. దేవుడి ప్రేమను సముద్రంలో నీటిచుక్క అంత అర్థం చేసుకున్నవారు, ప్రభువును ఆరాధించకుండా వుండలేరు. ఆదివారం చర్చికి వెళ్లి, పరిశుద్ధులతో కలిసి, దేవుడిని ఆరాధించి, మహిమపర్చకుండా వుండలేరు. ఇటువంటి అనుభవం ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని ప్రభువు కోరిక. అలాంటి వారి కోసం దేవుడు అన్వేషిస్తున్నాడు.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# ఎండబెట్టడం ఎంత తేలికో !



చారులో నంజుకోవడానికి వడియాలుంటే ఎంత బాటుంటుంది కదూ! కానీ వాటిని ఎండబెట్టడం పెద్ద ప్రహసనమే. దుమ్మూధూళీ పడుతుంది. కాకులు, పిల్లలు వంటి జీవాలు వస్తాయనే బెంగ ఉంటుంది. ఇక అలాంటి భయాలేమీ అవసరం లేదు. నైలాన్ నెట్టింగ్ ఫోల్డర్ కొనుక్కుని.. ఎండ తగిలే చోట కొక్కేనికి తగిలించేయొచ్చు. వీటిలో 3 నుంచి 5 వరకూ అరలుంటాయి. వడియాలు, చల్ల మిరప కాయలు, ఎండు మిరపకాయలు, మాగాయ పచ్చడికి ముక్కలు, పొడి చేసుకునేందుకు కూరగాయలు.. ఇలా వేటినైనా భేషుగ్గా ఎండబెట్టుకోవచ్చు. ముఖనయంగా అపార్ట్‌మెంట్‌లో ఎండబెట్టేంత చోటు లేనివారికి ఇది మరింత ఉపయోగపడుతుంది. □



### విదేశీ ఆటగాళ్లు హ్యాండిస్తే
# రెండేళ్లు నిషేధం
### ఐపిఎల్ వేలంలో కీలక మార్పులు

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు సంబంధించి త్వరలో జరగబోయే మెగా వేలంలో కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయి. ఈ మెగా వేలానికి సంబంధించి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ), ఇండియన్ ప్రీమియర్‌లీగ్ గవర్నింగ్ కౌన్సిల్ (ఐపీఎల్‌జిసి) కఠినమైన నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధమైనట్లు తెలియవచ్చింది. ఇందులో భాగంగా చట్టబద్ధమైన కారణం లేకుండా ఓ విదేశీ ప్లేయర్ సీజన్‌కు దూరమైతే అతనిపై రెండేళ్ల పాటు నిషేధం విధించే అవకాశాన్ని పరిశీలిస్తోంది.చట్టబద్ధమైన కారణాలలో అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు, గాయం, ఫ్యామిలీ కమిట్‌మెంట్స్ ఉన్నాయి. ఇక మెగా వేలంలో పాల్గొనే ప్లేయర్ల పేర్లను తప్పనిసరిగా నమోదు చేసుకో వాల్సి ఉంటుంది. అలాగే ఈ మెగా ఆక్షన్‌లో ఆటగాళ్లు అన్‌సోల్డ్‌గా మిగిలిపోతే తదుపరి ఏడాది జరిగే మినీ వేలంలో పాల్గొనడానికి అర్హులుగా ఉంటారనే నిబంధనలను అమలు చేసే దిశగా క్రికెట్ కంట్రోల్ బోర్డు ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. కాగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ మెగా వేలంలో కొనుగోలు చేసిన తర్వాత అందుబాటులో ఉండని విదేశీ ప్లేయర్లను నిషేధించాలని సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ సిఇఒ కావ్య మారన్ ఇటీవల బిసిసిఐ-ఐపీఎల్‌జిసి ఇండియాలోని ఫ్రాంచైజీల యాజమాన్యాలతో నిర్వహించిన సమావేశంలో పలు డిమాండ్లు ముందుంచారు. గాయంతో దూరమైతే ఫర్వాలేదు కానీ, ఇతరత్రా కారణాలతో సీజన్‌కు అందుబాటులో లేకపోతే సీరియస్ యాక్షన్ తీసుకునేలా నిబంధనలు చేయాలని సూచించింది. శ్రీలంక ఆల్ రౌండర్ హసరంగ కారణంగానే కావ్య ఈ వ్యాఖ్యలు చేసిందని తెలుస్తోంది. గత ఐపీఎల్ మెగా వేలంలో హసరంగను సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ 1.5 కోట్ల రూపాయలకు దక్కించుకుంది. కానీ గాయం కారణంతో హసరంగ ఐపీఎల్-2024 నుండి తప్పుకున్నాడు. అయితే 2023 వరకూ రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుతో హసరంగకు 10 కోట్ల రూపాయల కాంట్రాక్ట్ ఉండేది. కానీ రాయల్ ఛాలెంజర్స్ వదులుకోవడంతో వేలంలోకి వచ్చిన హసరంగ తక్కువ ధర పలికాడు. దీంతోనే అతను గాయం కారణం చెప్పి ఐపీఎల్-2024 సీజనుకు దూరమయ్యాడనే అభిప్రాయం ఫ్రాంచైజీ యాజమాన్యంలో ఉంది. వాస్తవంగా హసరంగా ఒక్కడు మాత్రమే కాకుండా కొందరు విదేశీ ప్లేయర్లు ఐపీఎల్‌లో తెలివిగా వ్యవహరిస్తున్నారు. మెగా వేలానికి కాకుండా, మినీ వేలానికి మాత్రమే అందుబాటులోకి వస్తున్నారు. మినీ ఆక్షన్‌లో భారీ ధర సొంతం చేసుకుంటున్నారు 2018-24 మధ్యలో రెండు సార్లు మెగా వేలం జరిగింది. ఈ మెగా వేలంలో అత్యధికంగా 15.25 కోట్ల రూపాయలు. 2022లో ఈ భారీ మొత్తాన్ని ముంబై ఇండియన్స్ ఇషాన్ కిషన్‌పై వెచ్చించింది. కానీ 2024 సీజన్ కోసం నిర్వహించిన మినీ వేలంలో మిచెల్ స్టార్క్ 24.75 కోట్ల రూపాయలు, ప్యాట్ కమిన్స్ 20.50 కోట్ల రూపాయల మేర భారీ ధర పలికారు. ఈ ఆస్ట్రేలియా స్టార్ ఆటగాళ్లు వ్యూహాత్మకంగా మినీ వేలంలోనే పేర్లను నమోదు చేసుకుంటారనే విమర్శలు కూడా ఉన్నాయి. ఇక కనీస ధరకే అమ్ముడు పోయిన కొందరు విదేశీ ప్లేయర్లు లీగ్ నుండి తప్పుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి సదరు ప్లేయర్ వ్యక్తిగత మేనేజర్ ఎక్కువ ధర ఇస్తే ఫ్రాంచైజీలకు అందుబాటులో వస్తామని తెలిపిన ఉదంతాలు ఉన్నాయని ఈ సమావేశంలో కొన్ని ఫ్రాంచైజీలు ఫిర్యాదులు చేశాయి. వేలంలో పాడుకొన్న తదుపరి ఎవరైనా విదేశీ ప్లేయర్ ఐపీఎల్ సీజను నుండి వైదొలగితే దాని ప్రభావం జట్టుపై తీవ్రంగా చూపుతోంది.

# మరో పతకం వేటలో భారత్
### బ్యాడ్మింటన్‌లో సెమీస్‌కు లక్ష్యసేన్
### ఆర్చరీలో దీపిక పతక ఆశలు ఆవిరి
### చేజారిన మనూ హ్యాట్రిక్ పతకం
### మిక్స్‌డ్ ఆర్చరీలో ధీరజ్-అంకిత ఓటమి

**ఢిల్లీ:** విశ్వ క్రీడల్లో భారత్ తరపున మరో సంచలనం. బ్యాడ్మింటన్‌లో దేశానికి పతకం పట్టుకొస్తారని భావించిన స్టార్ షట్లర్లంతా తీవ్ర నిరాశ పరిచి క్వార్టర్స్ పోరుకంటే ముందే ఇంటిబాటపట్టినా అసలు అంచనాలే లేని యువ షట్లర్ లక్ష్యసేన్‌మాత్రం సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధించాడు. పురుషుల సింగిల్స్ మ్యాచ్‌లో లక్ష్యసేన్ 19-21, 21-15, 21-12తో చైనీస్ తైపీకి చెందిన చో టీన్ చెన్‌పై గెలిచి సెమీస్‌కు దూసుకెళ్లడమే కాకుండా ఒలింపిక్స్‌లో ఈ క్రీడ నుండి సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధించిన తొలి పురుష షట్లర్‌గా నిలిచాడు. మొదటి సెట్‌ను త్రుటిలో కోల్పోయినప్పటికీ తర్వాత పుంజుకున్న అతడు రెండు సెట్లలోనూ పూర్తి ఆధిపత్యం చెలాయించి ప్రత్యర్థికి చుక్కలు చూపించాడు. సేన్ గెలుపుతో ఈ మెగా ఈవెంట్‌లో భారత్ మరో పతకం వేటలో ఉన్నట్లే అయింది. సెమీస్‌లో సేన్‌సింగపూర్‌కు చెందిన లోకీన్‌యి, డెన్మార్క్‌కు చెందిన విక్టర్ అక్సెల్సెన్ మధ్య జరిగే మ్యాచ్ విజేతతో తలపడతాడు. ఈపోరులో నెగ్గితే భారత్‌కుకనీసం రజతం ఖాయమవ్వనుండగా, అందులోఓడితే కాంస్యమైనాపట్టుకొచ్చే ఛాన్స్ ఉంది.




**క్వార్టర్స్‌లో దీపికా ఓటమి**

పారిస్ ఒలింపిక్స్‌లో క్వార్టర్స్‌కు చేరుకుని భారత్ సీనియర్ ఆర్చర్ దీపికా కుమారి పతకంపై ఆశలు అడియాశలయ్యాయి. విశ్వక్రీడల్లో రెండోసారి క్వార్టర్ ఫైనల చేరిన దీపిక సెమీ ఫైనల్‌కు మాత్రం హర్హత సాధించలేకపోయింది. శనివారం దక్షిణ కొరియా ఆర్చర్‌ను హైయస్ చేతిలో 4-6తో ఓటమి పాలైంది దాంతో ఆమెపై కోట్లాది మంది పెట్టుకున్న ఒలింపిక్ మెడల్ నమ్మకం వమ్ము అయింది. కాగా ఇప్పటికే మహిళల వ్యక్తిగత ఆర్చరీలో ఆమె రెండు సార్లు ఒలింపిక్ మెడల్స్ గెలిచిన జర్మనీ క్రీడాకారిణి మిచ్చెల్లి క్రొప్పన్‌ను 6-4 తేడాతో ఓడించింది. దీపికా తొలి రౌండ్‌లో మంచి స్టార్ట్ ఇచ్చింది. అన్ని 9 పాయింట్లు స్కోర్ చేసింది. కీలకమైన దశలో ప్రత్యర్థి మిచ్చెల్లిపై ఆధిపత్యాన్ని సాధించింది. సెకండ్ సెట్‌లో ఇద్దరు అర్చర్లు 27స్కోర్ చేశారు.మూడవ సెట్‌లో దీపికాలీడింగ్ తీసుకున్నది. నాలుగో సెట్‌ను క్రొప్పన్ గెలుచుకుంది. దీంతో ఫైనల్ సెట్ ఆసక్తికరంగా మారింది. కానీ దీపికా కుమారి అద్భుత ప్రదర్శనతో క్వార్టర్స్‌కు ఎంట్రీ ఇచ్చింది. కాగా మరో షూటర్ భజన్ కౌర్ ప్రీక్వార్టర్స్‌లోనే ఓటమి చవిచూసింది.

**నిరాశ మిగిల్చిన షూటర్ మనూ**

భారత్ యువ షూటర మనూ భాకర్ ఓటమి పాలై హ్యాట్రిక్‌కు బ్రేక్ పడి చరిత్రకు అడుగు దూరంలో నిలిచిపోయింది. ఒలింపిక్స్ చరిత్రలో అత్యధికంగా మూడు వ్యక్తిగత పతకాలు గెలిచిన మొట్టమొదటి భారత ప్లేయర్‌గా నిలుస్తుందని భావించిన భారత్‌కు నిరాశే మిగిలింది. ప్యారిస్ ఒలింపిక్స్-2024లో తొలుత 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకం గెలిచిన 22 ఏళ్ల మనూ, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ విభాగంలో సరబ్‌జోత్ సింగ్‌తో కలిసి మరో కాంస్యం కైవసం చేసుకుంది. తాజాగా శనివారం జరిగిన 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ విభాగంలోనూ పతక రేసులో మనూ నిలిచింది. ఆదిలో కాస్త వెనుకబడ్డా, తర్వాత పుంజుకుననఆమె కాంస్య పతకానికి చేరువగా వచ్చింది. అయితే మూడు, నాలుగు స్థానాల కోసం జరిగిన ఎలిమనేషన్ ప్లే ఆఫ్‌లో దురదృష్టవశాత్తూ మనూ ఓడిపోయింది.

**ఆర్చరీలో చే జారిన కాంస్యం**

విశ్వక్రీడల్లో భారత్ ఆర్చర్లకు మరోసారి నిరాశ తప్పలేదు. 36 ఏళ్ల ఒలింపిక్స్ ఆర్చర్ చరిత్రలో తొలిసారి సెమీఫైనల్‌కు చేరి పతక ఆశలు రేపిన మన మిక్స్‌డ్ ఆర్చర్ జట్టు చివరకు నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది. సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ ఒలింపిక్స్ ఆర్చరీలో సెమీ ఫైనల్స్‌కు చేరిన భారత్ మిక్సడ్ జట్టు పతకం పట్టే అవకాశాన్ని చేజార్చుకుంది. బొమ్మదేవర ధీరజ్-అంకిత భకత్ జోడీ ప్యారిస్ క్రీడల్లో నాలుగో స్థానంలో నిలిచింది. రికర్వ్ మిక్స్ టీమ్ విభాగంలో కాంస్య పతకం కోసం జరిగిన పోరులో ధీరజ్-అంకిత ద్వయం 2-6తో (37-38, 35-37,38-34, 35-37) అమెరికాకు చెందిన బ్రాడీ ఎలీసన్-క్యాసికౌఫ్‌హోల్డ్ జంట చేతిలో ఓడింది. ధీరజ్ గురి అంచనాలకు తగ్గట్లుగా సాగినా, ఒత్తిడికి గురైన అంకిత పలుమార్లు గురితప్పడం ఫలితంపై ప్రభావం చూపించింది. నాలుగు సెటల్‌లలో కలిపి అంకిత రెండు సార్లు 7 పాయింట్లు సాధించడంతో జట్టు విజయవకాశాలను ప్రభావితం చేసింది. తొలి సెట్‌లో అంకిత 7, 10 పాయింట్లు సాధించగా, ధీరజ్ రెండు 10లు నమోదు చేశాడు. ప్రత్యర్థి ఆర్చర్లు 10, 9, 9, 10 పాయింట్లు సాధించి ముందంజ వేయగా, రెండో సెట్‌ను కూడా అంకిత 7 పాయింట్లతో ప్రారంభించింది. ఈసారి కూడా ప్రత్యర్థిదే పై చేయి కాగా, మూడో సెట్‌లో అంకిత 10, 9, ధీరజ్ 9, 10 పాయింట్లు గురిపెట్టారు. ప్రత్యర్థి జంట 10, 7, 9, 8 పాయింటున చేసి వెనుకబడింది. ఇక నాలుగో సెట్‌లో అంకిత రెండు బాణాలకు ఎనిమిదేసి పాయింట్లు రాగా, ధీరజ్ 9, 10 పాయింట్లు గురిపెట్టాడు. అయితే వరుసగా 10, 9, 9, 9 పాయింట్లు సాధించిన అమెరికా జట్టు కాంస్య పతకం కైవసం చేసుకుంది. దీంతో సెమీ ఫైనల్లో దక్షిణ కొరియా జోడీ చేతిలో ఓడిన ఈ జోడీ కాంస్య పతక పోరులో అమెరికా ద్వయం చేతిలో ఓడి రిక్తహస్తాలతో వెనుదిరిగింది.



### శ్రీలంక మ్యాచ్ పరిణామాలతో..
## టీమిండియాలో దూబేపై వేటు
### రెండో వన్డే జట్టులో మార్పులు

**ఢిల్లీ:** వన్డేలో భాగంగా శ్రీలంకతోఆడుతున్న మ్యాచ్‌ల పర్యవసానం టీమిండియాలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ భారత్-శ్రీలంక తలపడిన గత రెండు మ్యాచ్‌లు టైగా మారడం గమనార్హం. ఓడిపోయే మ్యాచ్‌లో గొప్పగా పోరాడి మూడో టీ 20ను టీమిండియా టైగా ముగించింది. ఇక సులువుగా గెలిచే తొలి వన్డేలో మాత్రం తడబడి ప్రత్యర్థితో విజయాన్ని పంచుకుంది. అయితే తొలి వన్డేలో చేజారిన గెలుపును రెండో వన్డేలో దక్కించుకోవాలని టీమిండియా పట్టుదలతో సన్నద్ధమవుతోంది. మరోవైపు ఈ పర్యటనలో తొలిసారి భారత్ విజయాన్ని అడ్డుకున్న ఆతిధ్య జట్టు శ్రీలంక అదే ఉత్సాహంతో రెండో మ్యాచ్‌లో గెలవాలని భావిస్తోంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా కొలంబో వేదికగా ఆదివారం రెండో మ్యాచ్ ప్రారంభం కానుంది. అయితే స్లో పిచ్‌కు తగ్గట్లుగా తుది జట్టు కూర్పును సిద్ధం చేయాలని భారత్ భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే పేస్ ఆల్ రౌండర్ శివమ్ దూబే స్థానంలో స్పిన్ ఆల్‌రౌండర్ రియాన్ పరాగ్‌ను జట్టులోకి తీసుకోవాలని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు భావిస్తోంది. జింబాబ్వే పర్యటనలో అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన 22 ఏళ్ల పరాగ్ 6 టీ 20లు ఆడాడు. అయితే ఫాస్ట్ బౌలర్లు మహ్మద్ సిరాజ్, అర్షదీప్ సింగ్ మాత్రమే తుది జట్టులో కొనసాగుతుండడంతో బ్యాకప్ పేసర్‌గా దూబెకు తొలి వన్డేలో అవకాశం ఇచ్చారు. కానీ కొలంబో పిచ్ స్పిన్‌కు బాబా అనుకూలిస్తోంది. తొలి వన్డేలో ఆడిన తుది జట్టుతోనే రెండో వన్డేలో బరిలోకి దిగే ప్లాన్-బి కూడా ఉంది. ఈ క్రమంలో రిషభ్ పంత్, హర్షిత్ రాణా, ఖలీల్ అహ్మద్ బెంచ్‌కే పరిమితం కానున్నారు. శ్రీలంకతో రెండో వన్డేకు భారత్ తుది జట్టు ఈ విధంగా ఉండే అవకాశాలు ఉన్నాయి. రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, వాషింగ్టన్ సుందర్, కేఎల్ రాహుల్; అక్షర్ పటేల్; రియాన్ పరాగ్/ శివమ్ దూబె, కుల్‌దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, అర్షదీపన సింగ్ ఉంటారని అంచనా.

### డిపిఎల్ బ్రాండ్ అంబాసిడర్‌గా సెహ్వాగ్

**ఢిల్లీ:** ఢిల్లీ ప్రీమియర్ లీగ్ ప్రారంభ సీజన్ బ్రాండ్ అంబాసిడర్‌గా భారత్ మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ నియమితులయ్యాడు. ఈ మేరకు ఢిల్లీ ప్రీమియర్ లీగ్ (డీపీఎల్) శనివారం ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఇక ఢిల్లీలోని అత్యుత్తమ ప్రతిభావంతులైన యువ క్రికెటర్లను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని ఢిల్లీ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (డీడీసిఎ) లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌ను ప్రారంభించింది. ప్రీమియర్ లీగ్ ప్రారంభ ఎడిషన్‌లో 6 ఫ్రాంచైజీలు భాగం కానున్నాయి.


## రూ.1.25 లక్షల కోట్లు బెజోస్ సంపద ఆవిరి

**వాషింగ్టన్, ఆగస్టు 3:** మాంద్యం భయాలు అమెరికా మార్కెట్లను ముంచేశాయి. అంతర్జాతీయ భౌగోళిక అనిశ్చితులతో అగ్రరాజ్య సూచీలు భారీగా పతనమయ్యాయి. ఫలితంగా దిగ్గజ కంపెనీ షేర్లు కుంగాయి. దీంతో ఒక్క రోజులోనే ప్రపంచ కుబేరుల సంపద భారీగా ఆవిరైంది. ముఖ్యంగా ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ షేర్ల పతనంతో ఆ సంస్థ అధినేత జెఫ్ బెజోస్ సంపదలో ఏకంగా రూ.1.25 లక్షల కోట్లు ఆవిరయ్యాయి. అమెరికా కాలమానం ప్రకారం శుక్రవారం నాటి ట్రేడింగ్‌లో అమెజాన్ షేర్లు 8.8శాతం మేర నష్టాలను చవిచూశాయి. దీంతో బెజోస్ నికర సంపద 15.2 బిలియన్ డాలర్ల మేర తగ్గి 191.5 బిలియన్ డాలర్లకు పడిపోయిందని బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ సూచి వెల్లడించింది. అమెజాన్ అధిపతి ఒక్కరోజులో ఈ స్థాయి నష్టాన్ని చూడడం ఇది మూడోసారి కావడం విశేషం. అంతకుముందు 2019 ఏప్రిల్ 4న తన విడాకుల ప్రకటన చేసిన నేపథ్యంలో ఆయన సంపద 36 బిలియన్ డాలర్ల మేర కుంగింది. ఆ తర్వాత 2022 ఏప్రిల్‌లోనూ అమెజాన్ షేర్లు 14శాతం మేర పతనమైప్పుడు, బెజోస్‌కు భారీ నష్టం వాటిల్లింది. ఇక శుక్రవారం ఒక్కరోజే ప్రపంచంలోనే 500మంది అత్యంత సంపన్నుల మొత్తం నికర సంపదనలో ఏకంగా 134 బిలియన్ డాలర్ల మేర ఆవిరైంది. బిలియనీర్ ఎలాన్ మస్క్ 6.6 బిలియన్ డాలర్లు, ఒరాకిల్ కార్పొరేషన్ సహ వ్యవస్థాపకుడు లారీ ఎల్లిస్ 4.4బిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూశారు. మెటా అధిపతి మార్క్ జుకర్‌బర్గ్, గూగుల్ సహ వ్యవస్థాపకులు సెర్గీ బ్రిన్, ల్యారీ పేజ్ 3 బిలియన్‌డాలర్ల చొప్పున కోల్పోయారు. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ సూచి ప్రకారం, ప్రస్తుతం 235బిలియన్ డాలర్ల నికర సంపదతో టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ప్రపంచ కుబేరుల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నారు. బెజోస్ రెండో స్థానంలో ఉండగా, 182 బిలియన్ డాలర్లతో బెర్నార్డ్ ఆర్నాల్ట్ మూడో స్థానంలో కొనసాగుతున్నారు. మార్క్‌జుకర్‌బర్గ్, బిల్‌గేట్స్ తర్వాత స్థానాల్లో ఉన్నారు.





## ఎలక్ట్రిక్ వాహనాలపై సబ్సిడీ పథకం గడువు పెంపు

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ అమాంతం పెరిగింది. ముఖ్యంగా భారతదేశంలో ప్రజలు పెరుగుతున్న పెట్రోల్ ధరల దెబ్బకు ఎలక్ట్రిక్ వాహనాలను ఆదరిస్తున్నారు. ప్రభుత్వాలు కూడా పెరుగుతున్న కాలుష్యం నుంచి రక్షణ ఎలక్ట్రిక్ వాహనాలపై ప్రత్యేక సబ్సిడీలను అందిస్తున్నాయి. దీంతో ఎలక్ట్రిక్ వాహనాలు ప్రజలకు తక్కువ ధరకే అందుబాటులో ఉంటున్నాయి. అయితే భారత ప్రభుత్వం ఇటీవల ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రమోషన్ స్కీమ్ (ఈఎంపిఎస్) 2024 పొడిగింపును ప్రకటించింది. గ్రీన్ మొబిలిటీని ప్రోత్సహించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం ఈ స్కీమ్‌ను పెంచుతున్నట్లు స్పష్టం చేసింది. వాస్తవానికి జులై 31న ముగియనున్న ఈ పథకం ఇప్పుడు సెప్టెంబర్30 వరకు అమల్లో ఉంటుంది. ఈ నేపథ్యంలో ఇఎంపిఎస్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. ఏప్రిల్ 1న ప్రారంభమైన ఈఎంపిఎస్ 2024కి మొదట రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయింపులు జరిగాయి. ఈ బడ్జెట్ ఇప్పుడు రూ.778 కోట్లకు పెరిగింది. ఈ పథకం 5,60,789 ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుకు మద్దతు ఇచ్చేలా అందుబాటులో ఉంచారు. అయితే ఈ-రిక్షాలు, ఈ-కార్ట్‌లు వంటి ఎలక్ట్రిక్ త్రీ-వీలర్‌లను కూడా ప్రస్తుతం ఈ పథకం పరిధిలోకి తీసుకొచ్చారు. అందువల్ల బడ్జెట్ పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. అధునాతన సాంకేతికతలను ప్రోత్సహించడానికి అధునాత బ్యాటరీలతోకూడిన ఎలక్ట్రిక్ వాహనాలకు మాత్రమే ప్రస్తుతం ప్రోత్సాహకాలను అందిస్తున్నారు. ఈ పథకం పరిమిత ఫండ్‌తో ఉంటుంది. ఇఎంపిఎస్ 2024లో కేటాయించిన సబ్సిడీ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనంలో ప్రతి కెడబ్ల్యూహెచ్ బ్యాటరీ సామర్థ్యంపై రూ.5000 గా ఉంటే, 2 కెడబ్ల్యూహెచ్ బ్యాటరీతో కూడిన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనంపై రూ.10వేలు సబ్సిడీని అందిస్తున్నారు. అయితే ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలకు గరిష్ట సబ్సిడీ కూడా రూ.10వేలకే పరిమితంచేశారు. 2024బడ్జెట్‌లో భారతీయ మార్కెట్లోని ఎలక్ట్రిక్ వాహనాల రంగాన్ని మరింత బలోపేతం చేసేలా కీలక చర్యలు తీసుకున్నారని మార్కెట్ నిపుణులు వివరిస్తున్నారు.




## యుపిఐ పేమెంట్స్ రూ.20.64 లక్షల కోట్లు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** దేశంలో డిజిటల్ పేమెంట్స్ భారీగా పెరుగుతోన్నాయి. ముఖ్యంగా యూపీఐతో భారీగా లావాదేవీలు కొనసాగుతున్నాయి. డిజిటల్ ఆర్థికవ్యవస్థ అభివృద్ధిలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) చాలా ముఖ్యమైన పాత్రపోషిస్తుంది. యుపిఐ ద్వారా చెల్లింపు చేయడం చాలా సులభంకావడంతో చాలా మంది యుపిఐని వాడుతున్నారు. నెల నెలకు యుపిఐ పేమెంట్స్ పెరుగుతోన్నాయి. జులైలో యుపిఐ చెల్లింపులు భారీగా పెరిగాయి. జులైలో యుపిఐ లావాదేవీలు కొత్త రికార్డును సృష్టించాయి. ఈ నెలలో యుపిఐ ద్వారా 1,444 కోట్ల లావాదేవీలు జరిగాయి. రూ.20.64 లక్షల కోట్లు ఒక ఖాతానుంచి మరో ఖాతాకు బదిలీ అయ్యాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) గణాంకాల ప్రకారం జూన్‌లో రూ.20.07 లక్షల కోట్ల లావాదేవీలు జరిగాయి. మేలో యుపిఐ ద్వారా రూ.20.44 లక్షల కోట్లు బదిలీ అయ్యాయి. యుపిఐ ద్వారా లావాదేవీలు రూ.20లక్షల కోట్లు దాటడం ఇది వరుసగా మూడోసారి. వార్షిక ప్రాతిపదికన జులై 2023లో యుపిఐ ద్వారా మొత్తం 9,964 కోట్ల లావాదేవీల ద్వారా రూ.15.33 లక్షల కోట్లు బదిలీ అయ్యాయి. గత సంవత్సరతో పోలిస్తే యుపిఐ లావాదేవీల సంఖ్యలో 45 శాతం, మొత్తంలో 35శాతం పెరుగుదల నమోదు అయింది. జూన్ 2024లో యుపిఐ ద్వారా 1,389 కోట్ల లావాదేవీల ద్వారా రూ.20.07 లక్షల కోట్ల బదిలీ అయ్యాయి. జూన్ నెలతో పోలిస్తే జులై నెలలో లావాదేవీల సంఖ్య 3.96 శాతం పెరుగుదల నమోదు అయింది. మొత్తం 2.84 శాతం పెరుగుదల ఉంది. యుపిఐని నియంత్రించే నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రతి నెలా ప్రారంభంలో దేశవ్యాప్తంగా యుపిఐ లావాదేవీల గణాంకాలను విడుదల చేయడం విశేషం. ఎన్పీసిఐ భారతదేశంలో యుపిఐని నియంత్రిస్తుంది. యుపిఐ అనేది వర్చువల్ చెల్లింపు సేవ, దీనిద్వారా మీరు క్యూఆర్ కోడ్ ద్వారా ఎలాంటి బ్యాంకు ఖాతా, నంబర్ లేకుండానే ఒక ఖాతా నుంచి మరొక ఖాతాకు డబ్బును బదిలీ చేయవచ్చు.



## కాగ్నిజెంట్ ఫలితాల జోష్

**ముంబై, ఆగస్టు 3:** భారత ఐటి కంపెనీల్లో సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లను అధిక వేతనాలతో నియమించుకోవడం పై తీవ్ర వివాదాన్ని సృష్టించిన కాగ్నిజెంట్ సంస్థ తన త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. ప్రస్తుతం చాలా మంది మార్కెట్లో వీటిని దేశీయ టెక్ కంపెనీలైన టిసిఎస్, హెచ్‌సిఎల్, విప్రో, ఇన్ఫోసిస్ సంస్థల ఫలితాలతో పోల్చి చూస్తున్నారు. అమెరికా ప్రధాన కార్యాలయంగా పనిచేస్తు న్న కాగ్నిజెంట్ జూన్ త్రైమాసిక లాభం 22.2 శాతం పెరిగి 566 మిలియన్ డాలర్లకు చేరుకుంది. అంతకు ముందు త్రైమాసికంలో 546 మిలియన్ డాలర్లుగా ఉంది. ఇవి భారతీయ ఐటిసేవల కంపెనీల కంటే ఎక్కువగా ఉండడం విశేషం. జూన్ త్రైమాసికంలో కాగ్నిజెంట్ ఆదాయం 4.85 బిలియన్ డాలర్లకు పెరిగింది. యేడాది కిందట ఇదే త్రైమాసికంలో కంపెనీ ఆదాయం 4.89 బిలియన్ డాలర్లుగా ఉంది. అయితే ఇక్కడ గమనించాల్సి న విషయం ఏమిటంటే కాగ్నిజెంట్ సిఇఒగా రవికుమార్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి కంపెనీ పనితీరు యాక్టివ్‌గా కొనసాగుతోంది. అయితే తర్వాతి కాలంలో కంపెనీ తన వ్యాపార ప్రయోజనం కోసం కార్యకలాపాలను అమెరికా కేంద్రంగా మార్చేసింది. ప్రస్తుతం అమెరికన్ కంపెనీగా కొనసాగుతున్నప్పటికీ కాగ్నిజెంట్ భారతదేశంలోనే ఎక్కువ మంది ఉద్యోగులను కలిగి ఉంది. కంపెనీ భవిష్యత్ అంచనాలను గమనిస్తే, 2024లో 19.3నుంచి 19.5 బిలియన్ డాలర్ల మధ్య ఆదాయాన్ని ఆశిస్తోంది. ఈ క్రమంలో జూన్ త్రైమాసికంలో మొత్తం ఉద్యోగుల సంఖ్య 8100 తగ్గ 3,36,300కి పడిపోయిందని పేర్కొంది. అలాగే అట్రిషన్ రేటు గతయేడాది ఇదేకాలంలో 19.9శాతం నుంచి ప్రస్తుతం పరిశీలనలో ఉన్న త్రైమాసికంలో 13.6శాతానికి చేరుకుంది. కాగ్నిజెంట్ జూన్ త్రైమాసిక లాభం 22.2శాతం పెరగడంతో దాని దేశీయ పోటీదారుల పరిస్థితి ఎలా ఉందనే కంప్యారిజెన్ పెరిగింది. ఈక్రమంలో టిసిఎస్ జూన్ త్రైమాసిక లాభం రూ.12,040 కోట్లుగా నమోదైంది. ఇదియేడాది ప్రాతిపదికన 9శాతం వృద్ధిని నమోదు చేసింది.




అలాగే హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ నికర లాభం 20శాతం పెరిగి రూ.4,257 కోట్లకు చేరుకోగా, ఇన్ఫోసిస్ కేవలం 7.1శాతం వృద్ధితో రూ.6,368 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. ఇదే సమయంలో విప్రో ఏకీకృత నికర లాభం 4.6శాతం వృద్ధితో రూ.3,003 కోట్లుగా నమోదైంది.

# వాణిజ్యం


## టెలికం సంస్థలకు ట్రాయ్ కొత్త రూల్స్..

**ముంబై, ఆగస్టు 3:** టెలికం కంపెనీలు తప్పనిసరిగా పాటించాల్సిన కొత్త నిబంధనలను టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) తాజాగా విడుదల చేసింది. ఈ నిబంధనలు పాటించని కంపెనీలకు జరిమానా విధించనున్నట్లు స్పష్టం చేసింది. ఇక ట్రాయ్ తీసుకొచ్చిన కొత్త సేవా నిబంధనల ప్రకారం, జిల్లా స్థాయిలో నెట్‌వర్క్ అంతరాయం కలిగితే పోస్ట్ పెయిడ్ కస్టమర్లకు అద్దెపై రిబేటు ఇవ్వాల్సి ఉంటుంది. అదే ప్రీపెయిడ్ వినియోగదారులకు అయితే కనెక్షన్ చెల్లుబాటు గడువు పెంచాలి. నెట్‌వర్క్ అంతరాయం 24 గంటలకు మించితే సర్వీసు ప్రొవైడర్లు అద్దెలో కొంత భాగాన్ని రిబేటుగా ఇవ్వాల్సి ఉంటుంది. పోస్ట్ పెయిడ్ వినియోగదార్లకు వచ్చే బిల్ సైకిల్లో వాటిని చూపించాలి. 12గంటలకుపైగా అంతరాయం ఉన్నా అద్దెలో రిబేటు లేదా వ్యాలిడిటీ కొనసాగింపునకు దానికి ఒక రోజుగానే పరిగణించాల్సి ఉంటుంది. వారం రోజుల్లోగా నెట్‌వర్క్ సమస్య లేకుండా చేయాలి. ప్రకృతి వైఫరీత్యాల సందర్భంలో మాత్రమే ఈ ప్రయోజనాలను అందించాల్సిన అవసరం ఉండదు. నాణ్యతా ప్రమాణాలను పాటించడంలో విఫలమైతే కంపెనీలకు కనీస అపరాధ రుసుమును రూ.50వేల నుంచి రూ.లక్షకు పెంచింది ట్రాయ్. నిబంధనల ఉల్లంఘనల గ్రేడ్లను బట్టి రూ.లక్ష, రూ.2లక్షలు, రూ.5లక్షలు, రూ.10లక్షల మేర జరిమానాను విధిస్తుంది. ప్రైమరీ, సెల్యులార్ మొబైల్ సర్వీసెస్, బ్రాడ్ బ్యాండ్ సేవలు, బ్రాడ్ బ్యాండ్ వైర్లెస్ సేవలకు ట్రాయ్ కొత్త నిబంధనలు అమల్లోకి వస్తాయి.




## సావరిన్ గోల్డ్ బాండ్స్ ధర ఫిక్స్ చేసిన ఆర్‌బిఐ

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** దేశంలో చాలామంది ఇన్వెస్టర్లు డిజిటల్ రూపంలో గోల్డ్ కొనుగోలు చేసిన విషయం విదితమే. ఈ క్రమంలో రిజర్వ్‌బ్యాంకు ఆగస్టు5, 2016న జారీ చేసిన సావరిన్ గోల్డ్ బాండ్స్ రిడెమ్షన్ ధరను ప్రకటించింది. ఈ క్రమంలో సెంట్రల్ బ్యాంకు ఆగస్టు 5, 2024న మెచ్యూర్ అయ్యే సావరిన్ గోల్డ్ బాండ్స్ రిడెంప్షన్ ధరను గ్రాముకు రూ.6,938గా నిర్ణయించింది. ఇది వాస్త వంగా జారీ చేసిన ధర కంటే 122 శాతం అధికం.వాస్తవానికి ఆర్‌బిఐ ఆగస్టు 2016లో గోల్డ్‌బాండ్లను గ్రాము ధర రూ.3,119తో జారీచేసింది. ఈ క్రమంలో ఇన్వెస్టర్లు తమ పెట్టుబడిపై వార్షికంగా 2.75శాతం వడ్డీ రాబడిని కూడా అందుకున్నారు. దీనిని కూడా పరిగణనలోకి తీసుకుంటే 2016 ఆగస్టు సిరీస్ గోల్డ్ బాండ్స్ కొన్ని వ్యక్తుల రాబడి మొత్తం 144శాతం కంటే కొంచెం ఎక్కువకు చేరుకుంది. ఈ క్రమంలో వడ్డీ మొత్తం నేరుగా బాండ్ హోల్డర్ల ఖాతాలకు పంపబడుతుంది. రిజర్వ్ బ్యాంకు ప్రస్తుత రేటును జులై 29-ఆగస్టు 2, 2024రోజున మార్కెట్ విక్రయ ధర సగటును ప్రస్తుత రిడెంప్షన్ ధరగా నిర్ణయించింది. ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం సబ్‌స్క్రిప్షన్ వ్యవధికి ముందు వారంలో ఇండియా బులియన్ అండ్ జ్యుయెల్లర్స్ అసోసియేషన్ లిమిటెడ్ ప్రచురించిన 999 స్వచ్ఛత బంగారం ముగింపు ధర సాధారణ సగటు ఆధారంగా ఎస్‌జిబిల ధర నిర్ణయించబడుతుంది. వాస్తవానికి బంగారంపై పెట్టుబడులు పెట్టాలనుకునే వ్యక్తులు భౌతిక బంగారాన్ని హోల్డ్ చేయడానికి ప్రత్యామ్నాయంగా ఈ బాండ్లు ప్రవేశపెట్టబడ్డాయి. ప్రభుత్వం తరపున ఈ బాండ్ల జారీ అధికారంగా ఆర్‌బిఐ కలిగి ఉంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.